ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 229 పేజీలు: 12 వెల: 6.50



రివర్స్ టెండరింగ్ విధానం రద్దు 2లో

6 వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని 5లో


### ఎన్‌హెచ్‌లకు అనుసంధానంగా

# రాష్ట్రంలోని కీలక రోడ్లు

### రహదార్ల పనులపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన జాతీయరహదారులు,వాటికి కీలక అనుసంధానం చేస్తూ రాష్ట్రీయ రహదారులు నిర్మాణ పనులను ప్రణాళికయుతంగా నిర్వహిస్తున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు."ఎక్స్" వేదికగా సిఎం చంద్రబాబు ఈ విషయాన్ని స్పష్టం చేసారు.రవాణా, వాణిజ్యరంగాల్లో ఎపిని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు,హర్బరుల నుంచి 30కుపైగా కీలక రహదారులను జాతీయరహదారులను అనుసంధానం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణం విస్తరణ ప్రాజెక్టులు గతంలోనే మంజూరు చేసింది.

గత అయిదేళ్లలో నిర్దిష్ట వ్యవధిలో వీటని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయడంలో గత ప్రభుత్వం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శించిందనే అప్పట్లో కేంద్ర మంత్రులు సైతం అభియోగాలు చేసారు. భూసేకరణలో జాప్యం, అటవీ భూముల అంశాలు ఏవీ పట్టించుకోలేదు.పరిష్కరించడానికి సులువైన అవకాశాలున్న సమస్యలను సైతం నిర్లక్ష్యం చేసిందని సిఎం చంద్రబాబు అభియోగిం >>2



కాంతి రాణా



పిఎస్ఆర్ ఆంజనేయులు



విశాల్ గున్ని

### నటి జత్వానీ కేసు

### ముగ్గురు ఐపిఎస్‌ల

# సస్పెన్షన్

### రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం, మరికొందరిపై కూడా వేటుపడే అవకాశం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** ముంబాయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో జత్వానీని వేధింపులకు గురి చేయడమే కాక,అన్యాయంగా ఇరికించారనే ఆరోపణలపై ముగ్గురు ఐపిఎస్ అధికారులు విశాల్‌గున్ని,విజయవాడ మాజీ సిపి క్రాంతి రాణా టాటా,ఇంటలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులును సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ 'పెద్ద'ల ఒత్తిడితో తనపై తప్పుడు కేసు నమోదుచేసి తనను,తన తల్లిదండ్రులను అరెస్ట్ చేసి మానసికంగా వేధించారని,వారిపై చర్యలు తీసుకోమని ముంబయి నటి జత్వానీ ప్రస్తుత విజయవాడ సిపికి ఫిర్యాదు చేసింది. దీనిపై ముగ్గురు ఐపిఎస్ అధికారుల ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో పై ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే గతంలో విజయవాడలో ఎసిపిగా పనిచేసిన హనుమంతరావు,సిఐ ఎం.సత్యన్నారాయణలుకూడ శనివారం సస్పెండ్‌కుగురైన విషయం విదితమే. వైఎస్సార్సీ హయాంలో ముంబయికి చెందిన ఒక పారిశ్రామికవేత్తతో కాదంబరి జత్వానికి మధ్య జరిగిన వివాదం పంచాయితీ ఎపిలోని వైఎస్సార్సీ కీలక నేత వద్దకు వచ్చింది. ఆ కీలకనేతకు సదరు పారిశ్రామికవేత్తతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అతనిని కాపాడేందుకు గాను పోలీస్ బాస్‌లను ఉపయోగించారు. పోలీసు అధికారులు జత్వానిపై అక్ర >>2

### 'ప్రకాశం'వద్ద సాగుతున్న

## బోట్ల తొలగింపు చర్యలు

### ఆరు రోజులుగా శ్రమిస్తున్నా కనిపించని పురోగతి



ఆదివారం ప్రకాశం బ్యారేజీ దగ్గర జరుగుతున్న బోట్ల తొలగింపు పనులు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద ఆరో రోజు భారీ పడవల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అబ్బులు బృందం ఇనుప రోప్‌లు కట్టి పొక్లెయిన్‌తో బోట్లను లాగుతోంది. ఆరు రోజులుగా ప్రయత్నిస్తున్నా బోటు 20 మీటర్లు మాత్రమే కదిలింది. అవి ఇసుకలో ఇరుక్కుపోవడంతో తొలగింపు ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. నూతన ఇంజినీరింగ్ పద్ధతుల్లో బోట్లు తొలిగించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ఈ బోట్లు తొలిగించే క్రమంలో వెల్డర్లు అత్యంత సాహసోపేతంగా పనులు నిర్వహిస్తున్నారు.బోట్లు బరువు టన్నులుగా ఉండటం, నిర్మాణానికి వినియోగించిన స్టిల్ గట్టి సామర్ధ్యం కలిగిందని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయడు తెలిపారు.ఈ నేపథ్యంలో బోట్లు తొలిగింపు పనులు కొనసాగుతున్నాయి.ఇంజినీరింగ్ టెక్నిక్‌ల్లో పడవలను తొలిగించే పని సాగిస్తునే, పడవలు తొలిగింపులో నిష్ణాతులైన అబ్బులు టీమ్‌ను ఇక్కడకు పిలిపించే అవకాశం ఉంది.ఇక ఇటీవల ప్రకాశం బ్యారేజీ వద్ద వరదకు ఎగువ నుంచి పడవలు కొట్టుకు వచ్చాయి. అవి 67,68, 69 గేట్లను ఢీకొట్టాయి. దీంతో రెండు గేట్లు దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసేందుకు ఉద్దేశపూర్వకంగా వైకాంగ్రెస్ నాయకులు చేశారనే అనుమానాలను పలువురు మంత్రులు వ్యక్తం చేశారు. పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

### 30 రైల్వే స్టేషన్లకు

# ఎన్ఎస్‌జి హోదాలు

### ప్రథమ స్థానంలో విశాఖ, విజయవాడ




### గూంటూరు, తిరుపతి, రేణిగుంట, రాజమండ్రి రెండో స్థానం

### మూడవ మెట్టుపై 24 స్టేషన్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలంటే ఆయా స్టేషన్లు ఆర్జించిన ఆదాయం మేరకే రైల్వే స్టేషన్ల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే స్టేషన్ల అభివృద్ధి నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల ద్వారా ఆర్జించిన వార్షిక ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని నాన్ సబర్బన్ గ్రూప్ (ఎన్ఎస్‌జి) హోదాలను రైల్వే బోర్డు ప్రకటించింది. జాతీయ స్థాయిలో రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు రైల్వే శాఖ 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆదాయాన్ని సమీక్షించి, ఆర్జించిన ఆదాయ ప్రాతిపదికన నాన్-సబర్బన్ గ్రూప్ (ఎన్ఎస్‌జి), సబర్బన్ గ్రూప్ (ఎస్‌జి), హోల్డింగ్ గ్రూప్ (హెచ్‌జి) వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఈ నూతన సంస్కరణల ప్రధాన ఉద్దేశం రెవెన్యూ ఆదాయం ఆధారంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేయడం, రిజర్వేషన్, జనరల్ కేటగిరి తరగతుల్లో ప్రయాణించే, ప్రయాణికుల ద్వారా ఆర్జించిన ఆదాయంతో, నిర్ధారించిన హోదాల ప్రాతిపదికన ప్రయాణికుల అవసరాల మేరకు సౌకర్యాలను, మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యం. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం రిజర్వేషన్, అన్-రిజర్వ్ (పిఆర్ఎస్, యుటిఎస్) ద్వారా ఆర్జించిన వార్షిక రెవెన్యూ ఆదాయం మేరకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జి గ్రూప్‌లో ప్రథమ శ్రేణిని కైవసం చేసుకోగా, శ్రీకాళహస్తి చివరి స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఎన్ఎస్‌జి ప్రథమ శ్రేణి హోదాలను పొందిన రైల్వే స్టేషన్‌లుగా విశాఖపట్నం, విజయవాడలు కాగా, ద్వితీయ శ్రేణిలో తిరుపతి, రాజమండ్రి, రేణిగుంట, గుంటూరు రైల్వే స్టేషన్‌లు, తృతీయ శ్రేణిలో నెల్లూరు, సామర్లకోట, ఒంగోలు, విజయనగరం, కాకినాడ, గుంతకల్లు, గూడూరు, భీమవరం టౌన్, అనంతపురం, కడప, తెనాలి, శ్రీకాకుళం, ఏలూరు, పలాస, కర్నూలుసిటీ, మంత్రాలయం, గుడివాడ, అనకాపల్లి, తాడేపల్లి గూడెం, ధర్మవరం, చీరాల, నర్సాపూర్, తుని, శ్రీకాళహస్తి మొత్తం 24 రైల్వే స్టేషన్‌లు ఎన్ఎస్‌జి తృతీయ శ్రేణిలో నిలిచాయి.

### ఇచ్ఛాపురం నుండి ముంబాయికి తరలిస్తున్న

## గంజాయి పట్టివేత

### ముగ్గురు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ఇచ్ఛాపురం నుంచి ముంబయికి గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు శ్రీకాకుళం జిల్లా క్రైం ఎఎస్‌పి పాత్రుని శ్రీనివాస రావు చెప్పారు. ఆయన ఆదివారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గంజాం జిల్లా మోహన బ్లాక్ నుంచి గంజాయిని తరలిస్తున్న రేష్మనాయక్, సుమతి నాయక్, గజేంద్రనాయక్ అనే ముగ్గురిని రైల్వేస్టేషన్ వద్ద అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద రెండు బ్యాగులు, రెండు సూట్‌కేసులలో 32 కిలోల గంజాయిని సీజ్ చేశామని చెప్పారు. బరంపురం, కాశీబుగ్గ ఆర్‌పిఎఫ్, జిఆర్‌పిఎఫ్ స్టేషన్లు ఉండడంతో ఇచ్ఛాపురం, సోంపేటలను అనువుగా ఎంచుకుని రైళ్లలో గంజాయిని తరలిస్తున్నారని, కిలోకు వెయ్యి రూపాయలు తీసుకుని ముంబాయిలో చేరుస్తారని చెప్పారు. పురుషోత్తపురం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి గంజాయిపై పూర్తి నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. సమావేశంలో సిఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై చిన్నంనాయుడు పాల్గొన్నారు.

## వారికి కొత్త ఇళ్లు

### వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వ సాయం: మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల్లో నష్టపోయిన వారికి సాయం చేసేందుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తోందని మంత్రి పి.నారాయణ తెలిపారు. వరదల కారణంగా నష్టపోయిన వారికి ఈ నెల 17 తరువాత సాయం అందించనుంది. ఇప్పటికే వరద నష్టంపై సిఎం చంద్రబాబు మంత్రులు అధికారులతో పలు దఫాలుగా సమీక్షించారు.ఆయన ఆదేశాల మేరకు ఈ నెల17నాటికి నివేదికలు సిద్ధమవుతాయి.తరువాత బాధితులకు సాయం అందిస్తారు., సిఎం చంద్రబాబు. ఇప్పటివరకు లక్ష ఇళ్లలో నష్టం జరిగినట్లు అంచనా వేసింది ప్రభుత్వం. ఇళ్లు దెబ్బతిన్న వారికి కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వరదల వల్ల 2 లక్షల 15 వేల హెక్టార్లలో వ్యవసాయ,ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అంచనా >>2




పాకాల రైల్వే స్టేషన్‌లో ఇటీవల పర్యటించిన రైల్వే ఉన్నతాధికారుల బృందం

## పాకాల కు రైల్వే కోచింగ్ డిపో మంజూరు

### వీల్స్ తయారీ కేంద్రంగా కూడా అవకాశం

### అభివృద్ధి పనులకు నివేదికలు మంజూరు చేయాలని రైల్వే బోర్డ్ ఆదేశం

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని చిత్తూరు జిల్లా పాకాల రైల్వే జంక్షన్ కేంద్రానికి మహర్దశ పట్టనుంది. రైల్వే బోర్డు పాకాలలో రైల్వే కోచింగ్ డిపోతో పాటు రైలు వీల్స్ కేంద్రం కూడ ఏర్పాటుచేయనుంది. పాకాలలో కొత్తగా మంజూరైన కేంద్రంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నివేదికలు పంపాలని కేంద్ర రైల్వే బోర్డు ఆదేశించింది. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు గుంతకల్ సీనియర్ డిఎంఇ ముఖేష్ కుమార్ నగర్ ఆదివారం వివిధ అభివృద్ధి పనలకు సంబంధించి అంచనాలు రూపొందించి ప్రణాళిక రచించారు. పాకాలలో అభివృద్ధి పనులకు సంబంధించి రైల్వే బోర్డు మార్గదర్శక సూత్రాల మేరకు రైల్వే కోచింగ్ డిపో ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నివేదికలు రూపొందించే పనిలో రైల్వే అధికారులు నిమగ్నం అయ్యారు. తాజాగా గుంతకల్ సీనియర్ డిఎంఇ ఆదేశాలను పరిశీలిస్తే పాకాలలో 8 >>2

### తెలంగాణలో ట్రాఫిక్

## వలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు!

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ట్రాఫిక్ విభాగంలో వాలింటర్లుగా పనిచేసేందుకు ట్రాన్స్ జెండర్లను ఎంపిక చేయాలని సిఎం రే వంత్ రెడ్డి ఆదేశించడంతో దీనికి సంబంధించిన కసరత్తులను పోలీసు అధికారులు చేబట్టారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వాలింటర్లుగా ప నిచేసేందుకు ఆసక్తి వున్న ట్రాన్స్‌జెండర్ల వివరాలను సేకరించే పనిలో పోలీసు అధికారులు నిమగ్నమయ్యారు. వాస్తవానికి సర్కారు గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మూడు వేల మంది వరకు ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఇందులో వెయ్యి మంది వరకు జంట నగరాలు, శివార్లలో వున్నారని అంచనా. ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై గత ంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు ఓ సమావేశం నిర్వహించారు. సజ్జన్నార్ కమిషనర్‌గా వున్న సమయంలో సైబరాబాద్ కమిషనరేట్ కారా ్యలయంలో ఈ సమావేశం జరిగింది. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను అడిగి తెలుసుకుని, అందులో చట్టపరంగా పరిష్కరించే వాటిపై అప్పట్లో పోలీసులు దృష్టి సారించా రు. రాష్ట్ర పోలీసు విభాగాల్లో ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై జరిగిన మొదటి చివరి అధికారిక సమావేశం కూడా ఇదే కావడం గమనార్హం. కొనిచోట్ల పోలీసు స్టేషన్ల పరి ధుల్లో కొందరు ఇన్‌స్పెక్టర్లు ట్రాన్స్‌జెండర్ల మధ్య తలెత్తిన గొడవలను పరిష్కరించిన ఘటనలు గతంలో జరిగాయి. ట్రాన్స్‌జెండర్లు పరస్పరం గొడవలకు దిగిన సందరా ్భలలో ఒకరిపై మరొకరు పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టుకున్నపుడు వీటిని ఆయా స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పరిష్కరించిన ఉదంతాలూ వున్నాయి. అయితే ట్రాన్స్‌జెండర్ల స మస్యలపై పోలీసు శాఖ రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించిన దాఖలాలు మాత్రం లేవు. అయితే ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటర్లుగా నియమించాలని సాక్షాత్ సిఎం ఆదేశించడంతో పోలీసు అధికారులు తొలిసారిగా ఆయా ప్రాంతాల పోలీసుల సహకారంతో వీరి వివరాలను సేకరించసాగారు.

కొన్నిచోట్ల ట్రాన్స్‌జెండర్ల యూనియన్లు వున్నట్లు చెబుతుండడంతో వాటి గురించి కూడా పోలీసులు ఆరా తీయసాగారు. వీరి వివరాలు సేకరించిన తరువాత అందులో ట్రాఫిక్ వాలింటర్లుగా పనిచేసేం దుకు ఆసక్తి కలిగిన వారిని ఎంపిక చేయాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు. అనంతరం వీరికి పది లేదా 15 రోజుల పాటు గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా కళాశాలలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి శిక్షణ ఇచ్చి ఆ తరువాత ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్ పోలీసులు, హోంగార్డులతో పాటు విధులు నిర్వహించేలా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో పాటు వీరికి ఇచ్చే యూనీఫాం గురించి కూడా నిపుణులతో అధికారులు చర్చిస్తున్నారు. ఇదంతా జరిగేందుకు వారం పది రోజుల సమయం తీసుకునే అవకాశాలున్నాయి. ఆ తరువాత ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటర్లుగా నియమించే అంశం ఓ కొలిక్కి వచ్చే వీలుంది.

### సికింద్రాబాద్-నాగపూర్

## వందేభారత్ నేటి నుంచి

### వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** భారతీయ రైల్వేకే ప్రతిష్టాత్మకమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు ఏరోజుకారోజు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. తాజాగా నాగ్‌పూర్-సికింద్రాబాద్ - నాగ్‌పూర్‌ల మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు అహ్మదాబాద్ నుంచి జరిగే కార్యక్ర మంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే కార్య క్రమం ద్వారా ప్రారంభించనున్నారు. రెగ్యులర్ సర్వీసులను ఈ నెల 19 నుంచి ప్రారంభం అవుతాయని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

ఈ రైలు నాగ్‌పూర్, సికింద్రాబాద్ మధ్య 585 కిలోమీటర్ల దూరాన్ని 7 గంటల 15 నిమిషాల్లో చేరుకుంటుంది. ఈ రైలులో 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలు, 18 చైర్ క ఆర్ బోగీలు ఉండగా మొత్తం 1440 సీట్లు ఉంటాయి.

ఈ రైలులో ప్రయాణికులు నాగ్‌పూర్, బల్హార్షా, ఇతర పట్టణాల నుంచి సికింద్రాబాద్ చేరుకోవడానికి పగటిపూట ప్రయాణించేందుకు అనుకూలంగా ఉంటుందని రైల్వే వర్గాలు అంటున్నాయి. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20101 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నాగ్‌పూర్ నుంచి ఉదయం 5:00 గంటలకు బయల్దేరి, సేవాగ్రామ్ 5:43/45, చంద్రాపూర్ 7:03/05, బల్హార్షా 7:20/25, రామగుండం 9:08/10, ఖాజీపేట్ 10:04/06, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 12:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్లే నెంబర్ 20102 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 1:00 గంటలకు బయల్దేరి, ఖాజీపేట 2:28/30, రామగుండం 3:23/25, బల్హార్షా సాయంత్రం 5:25/30, చంద్రాపూర్ 5:40/42, సేవగ్రామ్ 7:13/15, నాగ్‌పూర్‌కు రాత్రి 8:20 గంటలకు చేరు కుంటుంది.

### భూమిని ఢీకొట్టనున్న భారీ గ్రహశకలం

**బెంగళూరు, సెప్టెంబరు 15:** భూమిదిశగా భారీ గ్రహశకలం దూసుకువస్తోందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రకటించింది. అపోఫిస్ అనే ఆస్టరాయిడ్ 2029 ఏప్రిల్ 13న భూమికి అతి సమీపంగా రావచ్చని ఇస్రో వెల్లడించింది. అపోఫిస్ అనేది ఈజిప్టు దేవుడిపేరు. భూమికి అతిసమీపంగా వచ్చే గ్రహశకలాల్లో ఇదికూడా ఒకటి ఈఆస్టరాయిడ్ గమనాన్ని ప్లానెటరీ డిఫెన్స్ అనే కొత్త వ్యవస్థ ద్వారా ఇస్రో పర్యవేక్షణ చేస్తోంది. అంతరిక్ష వస్తువులనుంచి భూమినిరక్షించడమే దీనిలక్ష్యం. గ్రహశకలాలు వంటి పలు అంతరిక్ష వస్తువుల నుంచి భూమికి ముప్పు పొంచిఉందని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. పెద్దగ్రహశకలం దాడి మానవాళి అస్తిత్వానికి ముప్పు. ఇస్రో ఆముప్పు పరంగా అప్రమత్తంగా ఉంది. మా నెట్‌వర్క్‌ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్‌ట్రాకింగ్ అండ్ అనాలిసిస్ (నేత్ర) అపోఫిస్‌ను అతిసమీపంనుంచి పర్యవేక్షిస్తోందని మానవ నివాసానికి భూమి ఒకటే ఉందని, భవిష్యత్తులో వచ్చే ఇతర ముప్పులనివారణకు అన్ని దేశాలతో కలిసి భారత్ సహకరిస్తుందని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ అన్నారు. అపోఫిస్ గ్రహశకలాన్ని మొదటిసారి 2004లో గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తలు భూమికి సమీపంగా వస్తుందని అంచనావేసారు. అప్పటి నుంచే ఈ శకలం గమనం పరిశీలిస్తున్నారు. 2029 ఏప్రిల్ 13న భూమికి దగ్గరగా ప్రయాణిస్తుందని, తిరిగి 2036లో రానున్నదని అంచనా.

### చేతబడి అనుమానంతో

# ఐదుగురి దారుణ హత్య

**చింతూరు సెప్టెంబరు15 ప్రభాతవార్త:** సభ్యసమాజం తలదించుకునే అత్యంత పాశావిక ఘటన ఎపి సరిహద్దుల్లోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో సుకుమా జిల్లా కుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇట్కాల్ గ్రామములో చోటుచేసుకుంది.ఆ గ్రామానికి చెందిన మోసం లచ్చ ఆ గ్రామములో చిన్నచిన్న భూత వైద్యాలు చేస్తూ జీవిస్తున్నాడు.

గ్రామంలో ఇటివల చిన్నారులు అనారోగ్యంతో మృతి చెందటం,కొందరు ఆర్థికంగా నష్టపోవటం వంటి ఘటనలు చోటుచేసుకున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలో ఈఘటనలు జరగటానికి లచ్చ కుటుంబం మంత్రాలే కారణమన్న నేపంతో గుమిగూడిన గ్రామస్తులు ఆ కుటుంబంపై కర్రలు ,రాడ్‌లతో ఏకపక్షంగా దాడిచేసి చితకొట్టి హతమార్చారు.గ్రామస్తుల దాడిలో మోసం కన్న (60),బుచ్చ34,మోసం బిరి 43, అర్జో32, కరక లచ్చి43లు ప్రాణాలు కోల్పోయానరు. అనంతరం గ్రామస్తులంతాకలిసి మంత్రాలు చేస్తున్నారన్న అనుమానంతోనే ఆ కుటుంబం మొత్తాన్ని హతమార్చినట్టు పోలీసుల ఎదుట లొంగిపోయారు.

విషయం తెల్సుకున్న వెంటనే ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఈ ఘటనలో మంత్రాల నేపథ్యమేనా,మావోయిస్టుల ప్రమేయం ఏమైనా ఉందా, గతంలో బాధిత కుటుంబానికి మంత్రాలకు ఏమైనా సంబంధం ఉందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటలో ఇప్పటికే సవలం రాజేష్,సవలం హిడ్మా,కరక సత్యం,కుంజా ముఖేష్, పొడియం ఇంకాలను పోలీసులు అరెస్టు చేశారు.

> వారిలో ముగ్గురు మహిళలు
>
> చత్తీస్‌గఢ్‌లో అమానుష చర్య
>
> పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితులు




ఆదివారం న్యూఢిల్లీలో పార్టీ కార్యకర్తల సమావేశంలో కేజ్రీవాల్

# రెండ్రోజుల్లో రాజీనామా

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఢిల్లీ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఆప్ అధినేత ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్మరో రెండురోజుల్లో సిఎం పదవికి రాజీనామాచేస్తానని ప్రకటించారు. ఎన్నికలు జరిగేంతవరకూ వేరొకరు సిఎంగా బాధ్యతలు చేపడతారని ప్రజాకోర్టులో గెలిచిన తర్వాతనే మళ్లీ సిఎం పీఠంపైకి వస్తానని ఆయన ప్రతిజ్ఞ చేసారు. కేజ్రివాల్ ఈనిర్ణయం తీసుకోవడం వెనక కారణమేంటి. ఢిల్లీరాజకీయాలపై దీని ప్రభావం ఉంటుందా కేజ్రివాల్ ఏవ్యూహంతో ఈ నిర్ణయాన్ని ప్రకటించారనేది ఆప్‌కేడర్‌కే అంతు బట్టడంలేదు. ఆప్ కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతోనే శతృవులతో పోరాడతామన్నారు. ఆప్ నాయకులు సత్యేందర్‌జైన్ అమానతుల్లా ఖాన్‌లు ఇంకా జైలులోనే ఉన్నారని త్వరలోనే వారు బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆప్‌లో చీలికలుతెచ్చి ఢిల్లీలో అధికారంలోకి రావాలని బిజెపి కుట్రలుచేసిందని, మా పార్టీని ముక్కలుచేయాలని నన్ను జైలుకు పంపించారని, ఎన్నిఎత్తులు వేసినా పార్టీని విచ్ఛిన్నం చేయలేకపోయిందని అన్నారు. నన్ను జైలులో పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇనాళ్లు రాజీనామా చేయలేదని జైలునుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీంకోర్టేప్రశ్నించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపవచ్చని వెల్లడించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపవచ్చని తెలిపిందని కేజ్రివాల్ గుర్తుచేసారు. ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ ఎన్నికలను నవంబరులో మహారాష్ట్రతోపాటే నిర్వహించాలని కేజ్రివాల్ డిమాండ్‌చేసారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడుగుతానన్నారు. తాను నిర్దోషినని నమ్మితే ప్రజలు ఓటువేయాలనికోరారు. వారే అంతిమ న్యాయనిర్ణేతలని అన్నారు. బిజెపియేతర సిఎంలను గద్దెదించేందుకు కొత్త గేమ్స్ ఆడుతున్నారని, కర్ణాటకలో సిద్ధరామయ్య, కేరళలో పినరయి విజయన్, బెంగాల్‌లో మమతా బెనర్జీలపై కేసులునమోదుచేసారని, ఈ సిఎంలందరికీ నేను ఒక్కటే చెపుతున్నా. రాజీనామాచేయవద్దని కేసులతోపోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**ముందస్తు వ్యూహంలో భాగమే...**

పార్టీని ఢిల్లీ ప్రభుత్వాన్ని చీల్చాలనే ఉద్దేశంతోనే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆప్ నేతలను వివిధకేసుల్లో ఇరికించి అక్రమంగా జైలులో పెట్టిందన్న వాదనను ఆపార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా ఓటుబ్యాంకు పెంచుకోవడంతోపాటుమళ్లీ అధికారంలోకి రావచ్చని అంచనావేస్తోంది దీనివల్ల బిజెపి వ్యతిరేక ఓట్లు కూడా తమకు రాబట్టుకోవచ్చని ఆప్ వ్యూహంగా ఉంది. ఫిబ్రవరిలో ఎన్నికలు వస్తే జైల్లో పెడుతున్న వ్యవహారం పెద్ద ప్రభావంచూపించదని గ్రహించే కేజ్రీవాల్ రాజీనామాచేసి ముందస్తు ఎన్నికలను తెరపైకి తెస్తున్నట్లు వివిధ పార్టీల నాయకులే చెపుతున్నారు. ఇదే ఫలిస్తే ఆప్ మరోసారి అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉంది. కేజ్రీవాల్ నిర్ణయంపై ఆప్‌లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అలాగే డిప్యూటిసిఎం మనీష్ సిసోడియా కూడా ప్రజాకోర్టులో విజయం సాధించేంతవరకూ సెక్రటేరియట్‌మెట్లు ఎక్కబోనని అన్నారు. తాత్కాలిక ప్రభుత్వ సారథులుగా కేజ్రీవాల్ సిసోడియాలు వైదొలిగినట్లే. అలాగే మరొకరికి పదవి అప్పగించే క్రమంలో పార్టీలో అంతర్గత విభేదాల ముప్పుకూడా ఉంది. ఏమాత్రం అంచనాలు తప్పినా మొదటికే మోసం జరుగుతుంది.



కొత్త వందేభారత్ ప్రారంభం సందర్భంగా ఆదివారం బ్రహ్మపూర్ స్టేషన్ ప్లాట్‌ఫాంపై ఓ నర్తకి డ్యాన్స్ దృశ్యం

# వారికి కొత్త ఇళ్లు

>> వేసింది ప్రభుత్వం. వీరికి కూడ సాయం అందించనుంది. వరదల కారణంత దెబ్బతిన్న ద్విచక్ర వాహనాలకు సైతం పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. వరద భాధితులకు ఈ నెల 17వ తేదీ లోపు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అలాగే వరదలతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. భవిష్యత్తులో ఉప్పుటేరు. ఎర్రకాలువ వరదలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరదలు విజయవాడను విలయవాడగా మార్చింది. ఎన్నడు చూడని విపత్తుతో నగర వాసులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు కాలనీలను ముంచెత్తింది. దీంతో చాలా మంది కట్టుబట్టలతో మిగిలారు. వరదల్లో సర్వస్వం కోల్పోయారు. ముఖ్యంగా సింగ్‌నగర్, వాంబే కాలని, సుందరయ్యనగర్, రాధానగర్, కండ్రిక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో వైపు వరద బాధితుల వాహనాలు, ఆస్తులకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ ఆఫీసులో 29 కంపెనీలు మునిగిన వాహనాల భీమా క్లెయిమ్స్ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశాయి. భారీ వరదలతో విజయవాడలోని పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రజల వస్తువులు, సామాన్లు, వాహనాలన్నీ నీటిలో మునిగిపోయాయి. చాలా మంది సామాన్యులు తీవ్రగా నష్టపోయారు. ఇక చిన్న, చిన్న, షాపుల్లో వస్తువులు పూర్తిగా పాడైపోయాయి. ఎంతో మంది ఉపాధి కోల్పోయి రోడ్డునపడే పరిస్థితి వచ్చింది. విజయవాడలో వరదలకు అత్యంత ప్రభావితమైన ప్రాంతం అజిత్‌సింగ్‌నగర్ సెపె ్టంబర్ 1న పొందిన బుడమేరు వాగు పలు కాలనీలను ముంచెత్తింది.

# సస్పెన్షన్

>>మంగా తప్పుడు కేసు పెట్టి, ఆమెను తల్లిదండ్రులతో పాటు జైలులో పెట్టారు. అనంతరం ఆమెను బెదిరించి సదరు పారిశ్రామికవేత్తపై ముంబయిలో పెట్టిన లైంగికదాడి కేసు ఉపసంహరణ కోసం కాగితాలపై సంతకాలు పెట్టించుకొని సెటిల్ చేశారు. తదనంతర పరిణామంలో వైఎస్సార్సీ ఎపిలో అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జత్వానీ కూటమి ప్రభుత్వానికి గతంలో జరిగిన సంఘటనలపై ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇక ఆట మొదలైంది. ఫిర్యాదు మేరకు వైఎస్సార్సీ కీలక నేత విద్యాసాగర్ తదితరులపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కుట్ర, మోసం తదితర సెక్షన్ల క్రింద ఇప్పటికే కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం ఎసిపి స్రవంతిరాయ్‌ని నియమించారు. ఆమె జత్వానీ, ఆమె తల్లిదండ్రుల నుండి ఇప్పటికే స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ఎసిపి హనుమంతరావుతో పాటు సిఐ ముత్యాల సత్యన్నారాయణను సస్పెండ్ చేస్తూ డిజిపి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇంకా ఈ కేసు దర్యాప్తులో తెర వెనుక ఉన్న రాజకీయ నాయకుల పాత్రపై ఇప్పటికే దర్యాప్తు అధికారులు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలియవచ్చింది. మరో రెండు మూడు రోజుల్లో జత్వానీ కేసులో మరి కొన్ని సంచలనాలు వెలుగుచూసే అవకాశం ఉందని సమాచారం.

**సస్పెండ్ చేసిన అధికారులపై చర్యలు?**

ఇప్పటి వరకు ఈ కేసులో 5గురు పోలీసు అధికారులు సస్పెండయ్యారు. వీరిని అరెస్ట్ చేసి ఈ కేసు దర్యాప్తులో వారి నుండి ఇంకా విలువైన సమాచారం రాబట్టాలనే విషయమై ఈ కేసును దర్యాప్తు చేస్తున్న దర్యాప్తు అధికారులు న్యాయశాస్త్ర కోవిదుల సలహాలను తీసుకుంటున్నట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో ఈ కేసులో మరిన్ని చిక్కుముడులు వీడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కీలక రోడ్లు

>> చారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నిధులిచ్చి, పనులు చేయించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇందుకు సంబంధించి ఇటీవల ఢిల్లీ నుంచి వచ్చిన మోర్త్ ఉన్నతాధికారులు ఎన్‌హెచ్ ప్రాజెక్టుల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో తాము పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేసామని సిఎం చంద్రబాబు తెలిపారు. అంతేకాకుండా ఈ విషయమై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుకు ఆదేశించారు. భూసేకరణ సమస్యలకు సిసిఎల్ఎ, అటవీ, భూముల అంశాలపై అదనపు పిపిసిఎఫ్‌తోపాటు, ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి సిఎంఒ కార్యదర్శితో కమిటీ వేసి వేగంగా సమస్య కాంట్రాక్టర్లుకు పనులే అప్పగించలేదు. ముదిరెడ్డిపల్లె నుంచి నెల్లూరు సరిహద్దు వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్‌లో 7.5 కి.మీ. మేర కడప జిల్లాలో భూ సమస్యఉంది. కత్తిపూడి ఒంగోలు ఎన్‌హెచ్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు వద్ద అర కి.మీ బైపాస్ పాసర్లపూడి వద్ద 2.5 కి.మీ మేర బైపాస్ పనులు మూడేళ్లుగా నిలిచిపోయాయి. అక్కడి భూములకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

గత పాలకులు వారితోనూ చర్చించలేదు. పల్నాడు జిల్లాలోని చిలకలూరి పేట నుంచి నకిరేకల్ సెక్షన్‌లో 38 కి.మీ. మేర 4 వరుసల రహదారి నిర్మాణానికి భూసేకరణలో చిక్కులు ఉన్నాయి. మోర్త్‌కు చెందిన 9 ప్రాజెక్టులు అటవీ భూముల సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఆ శాఖతో చర్చించే యత్నమూ గత ప్రభుత్వం చేయలేదు. భద్రాచలం కుంట ఎన్‌హెచ్‌లో 2 కి.మీ విషయంలో ఎపి తెలంగాణ అటవీశాఖ మధ్య వివాదముంది.

కడప జిల్లాల్లో కమలాపురం సమీపంలో పాపాఘ్ని నదిపై వంతెన నిర్మాణం 74% జరిగాక, అటవీ అదికారులు అభ్యంతరాలు చెప్పడంతో నిర్మాణం ఆగిపోయింది. పల్నాడు ప్రకాశం జిల్లాలో ఎన్‌హెచ్ పనులకూ అటవీ శాఖ క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఇక ఎపి ప్రభుత్వం వరదలు, ఇతర విపత్తుల నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ప్రకాశం బ్యారేజీకి ఎగువన మరో రెండు ఆనకట్టలు నిర్మించే దిశలో ఆలోచన చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎపి ప్రభుత్వం కీలకంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తి చేసిన ప్రభుత్వం అర్ధాంతరంగా ఆగిన భవనాల నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తుంది. అక్టోబరు నుంచి ఈ పనులును ముమ్మరం చేసింది. జనవరి నాటికి ఆగిన నిర్మాణాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే పనుల్లో పడుతుంది. ఇక రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయడు తెలిపారు. గత కొన్నేళ్ళుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు.

కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు ఇవ్వని పరిస్థితి. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. దారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వాహనదారులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది. సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్న నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. అందుకే ఏటా కనీసం 100 కోట్ల రూపాయలు రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించేందుకు స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్లు, డ్యాష్ బోర్డు కెమెరాలు, ట్యాబ్స్ కొనుగోలు కోసం 10.69 కోట్లు ఇవ్వాలని ప్రతిపానలు పంపగా గత ప్రభుత్వం మూలన పడేసింది.

వీటికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. రహదారులపై వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించడం సహా తగిన చర్యలు తీసుకునేందుకు నిధులు అవసరం. వాటిని ఇవ్వాలని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సిఎం చంద్రబాబు వీటన్నింటికీ తక్షణం నిధులు కేటాయింపులు జరిపి కొనుగోలు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 706741
2nd Prize Rs.7000/- 76800
3rd Prize Rs.3500/-
13756 16656 17884 18873 33102
52168 64297 85184 85965 99365
4th Prize Rs.200/-
0757 3069 4403 5160 5178
5696 7545 8069 8985 9788
5th Prize Rs.100/-
0399 0423 1118 1490 2596
2721 2749 2969 4108 7951
6th Prize Rs.50/-
0011 1256 3490 5355 7137 8644
0024 1314 3618 5652 7140 8921
0042 1329 3666 5938 7148 9167
0048 1351 3766 5959 7293 9190
0113 1395 3794 5966 7460 9215
0227 1531 3814 6092 7483 9230
0240 1566 4121 6191 7520 9428
0272 1593 4154 6242 7595 9460
0406 1638 4303 6523 7609 9526
0488 1825 4459 6524 7655 9686
0527 1976 4488 6681 7937 9735
0538 2254 4605 6798 8074 9763
0573 2546 4646 6862 8172 9793
0617 2752 4821 6904 8192 9869
0839 2929 4853 7086 8243 9933
1237 3407 4968 7100 8263
1254 3456 5188 7108 8443

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 313285
2nd Prize Rs.7000/- 09664
3rd Prize Rs.3500/-
00409 23966 35513 54805 58559
67269 68872 80845 84182 94246
4th Prize Rs.200/-
0170 0671 1317 1590 4141
6100 6153 8385 8855 9140
5th Prize Rs.100/-
0825 2926 3947 4970 5317
5399 6817 7353 7843 9278
6th Prize Rs.50/-
0027 1727 2855 4654 6705 8350
0032 1735 3234 4867 6794 8359
0222 1835 3236 4899 7088 8403
0581 1892 3242 4912 7126 8804
0617 2076 3434 4918 7161 8831
0720 2130 3494 4980 7167 8977
0767 2198 3566 5004 7212 9045
1060 2228 3665 5184 7247 9063
1072 2235 3828 5206 7372 9122
1092 2375 4007 5222 7706 9357
1096 2380 4139 5369 7766 9428
1156 2411 4153 5588 7822 9544
1333 2470 4265 5965 7957 9719
1341 2473 4303 6303 7978 9870
1436 2606 4400 6323 8176 9948
1470 2689 4435 6370 8193
1644 2852 4618 6670 8236

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 957609
2nd Prize Rs.7000/- 85160
3rd Prize Rs.3500/-
02359 03142 08194 50092 55794
74960 93738 95068 95473 99560
4th Prize Rs.200/-
0269 1725 2191 3161 3918
4468 4927 6435 7236 8739
5th Prize Rs.100/-
2259 3929 4043 4803 5309
5779 6158 6739 6860 7700
6th Prize Rs.50/-
0012 2687 3832 5810 7403 8639
0095 2715 3954 5868 7410 8686
0193 2764 4189 6055 7450 8718
0244 2993 4196 6238 7454 8789
0301 3006 4359 6283 7493 8883
0770 3031 4442 6333 7528 9017
1117 3038 4498 6391 7531 9027
1155 3088 4561 6406 7715 9294
1412 3151 4757 6607 7718 9505
1672 3215 4852 6653 7742 9510
1734 3275 5181 6802 7914 9534
1874 3290 5233 6809 7930 9595
1881 3302 5255 6832 8286 9654
1891 3365 5613 6908 8294 9881
2214 3403 5739 7124 8421 9969
2339 3722 5756 7232 8498
2548 3795 5780 7296 8505

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 375104
2nd Prize Rs.7000/- 20702
3rd Prize Rs.3500/-
01954 06781 08676 22103 34664
45173 77595 80972 86352 99128
4th Prize Rs.200/-
0654 2062 2768 2854 3263
3699 3811 7270 9674 9736
5th Prize Rs.100/-
0847 0942 1737 2313 5984
6214 7668 8799 9432 9742
6th Prize Rs.50/-
0015 1727 3481 4962 6814 8630
0137 1966 3738 5001 6833 8764
0153 2021 3840 5026 7174 8866
0266 2070 3905 5063 7417 8998
0323 2082 3973 5475 7461 9086
0353 2180 4125 5519 7516 9132
0556 2314 4178 5537 7547 9218
0601 2317 4210 5899 7593 9263
0686 2530 4363 5910 7602 9328
0726 2655 4474 6185 7640 9388
0880 2685 4569 6295 7737 9519
0958 2741 4589 6330 7833 9568
1003 2767 4604 6393 7862 9656
1041 2801 4625 6394 7919 9845
1152 2813 4668 6405 8007 9936
1202 3209 4793 6443 8241
1263 3434 4879 6800 8554

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 050045
2nd Prize Rs.7000/- 05839
3rd Prize Rs.3500/-
09154 17769 19350 19990 27421
29587 45113 66060 78399 89432
4th Prize Rs.200/-
1214 3408 3633 3648 4437
6344 6730 8325 9330 9430
5th Prize Rs.100/-
1739 4211 5860 6401 6656
6773 7156 7999 8586 9337
6th Prize Rs.50/-
0064 1449 3010 5437 7070 8659
0140 1665 3135 5443 7148 8690
0208 1669 3198 5865 7255 8732
0313 1732 3310 5946 7290 8922
0336 1880 3371 5959 7473 8945
0437 2112 3448 6000 7610 8954
0641 2151 3754 6040 7700 9112
0717 2179 3909 6240 7768 9113
0726 2293 4048 6342 7845 9198
0783 2404 4323 6349 8178 9264
0922 2410 4449 6694 8293 9655
0931 2411 4514 6780 8335 9745
1090 2455 4562 6847 8348 9900
1151 2665 4637 6888 8439 9970
1238 2838 4924 6913 8489 9994
1278 2848 4978 6987 8494
1331 2855 5432 6999 8654

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 194704
2nd Prize Rs.7000/- 56162
3rd Prize Rs.3500/-
10816 13942 18202 19948 47890
61568 66367 74050 81409 88390
4th Prize Rs.200/-
2594 2607 2813 4293 4885
5086 5133 5550 5574 9476
5th Prize Rs.100/-
0067 1060 2119 2177 2430
3882 5269 6565 7998 9643
6th Prize Rs.50/-
0265 1818 3279 5879 7920 8977
0276 1819 3312 6010 7960 9076
0346 2261 3472 6328 8122 9166
0498 2326 3610 6446 8221 9211
0722 2353 3779 6450 8295 9218
0744 2365 3941 6494 8385 9330
0780 2447 4054 6524 8430 9434
1043 2486 4406 6584 8451 9435
1136 2502 4543 6798 8501 9465
1187 2503 4750 6913 8613 9496
1314 2619 4859 7112 8631 9635
1399 2806 4870 7397 8641 9707
1431 2870 5076 7457 8654 9724
1569 3009 5666 7531 8663 9758
1593 3171 5767 7716 8774 9781
1692 3212 5783 7771 8847
1709 3277 5867 7776 8886

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 373832
2nd Prize Rs.7000/- 24386
3rd Prize Rs.3500/-
02434 13903 39989 40139 43234
65682 71149 73962 85718 97318
4th Prize Rs.200/-
0924 1206 1691 2454 4713
5941 6086 6676 7045 9625
5th Prize Rs.100/-
0134 0237 1188 2599 3352
3374 3916 7128 7963 9345
6th Prize Rs.50/-
0014 1681 2883 5116 6773 8553
0070 1768 3141 5239 6976 8594
0122 2041 3174 5479 6996 8832
0172 2068 3280 5485 7039 8836
0525 2169 3365 5505 7077 8995
0530 2190 3457 5541 7175 9001
0561 2363 3520 5756 7421 9054
0618 2438 3652 5836 7514 9230
0820 2473 3742 5992 7791 9369
1094 2506 4058 6019 7856 9423
1127 2562 4163 6070 7952 9715
1241 2621 4284 6165 8125 9834
1324 2651 4563 6264 8153 9976
1331 2661 4680 6265 8274 9981
1332 2711 4957 6319 8413 9999
1466 2732 5039 6505 8450
1665 2775 5091 6733 8467

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 985591
2nd Prize Rs.7000/- 64194
3rd Prize Rs.3500/-
01976 02452 09363 21907 27638
38020 47060 51967 68375 83296
4th Prize Rs.200/-
0413 0828 1949 2214 2967
3976 4036 4571 7046 9262
5th Prize Rs.100/-
0248 0504 0803 2437 2764
3402 4182 7525 7862 9557
6th Prize Rs.50/-
0221 2158 4187 6074 7383 8591
0363 2238 4335 6205 7456 8818
0547 2273 4488 6294 7492 8867
0625 2466 4654 6298 7534 8872
0682 2526 4958 6365 7738 8995
0771 2550 5035 6387 7752 9354
0812 2741 5087 6583 7871 9470
1116 2991 5172 6647 7964 9521
1127 3018 5252 6667 7996 9718
1171 3061 5299 6727 8032 9745
1259 3175 5583 6812 8089 9769
1298 3406 5596 6884 8267 9780
1410 3497 5672 7016 8330 9798
1679 3644 5859 7042 8450 9823
1806 3668 6000 7256 8457 9885
1977 3697 6059 7329 8524
2007 3698 6061 7359 8573

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 665418
2nd Prize Rs.7000/- 52217
3rd Prize Rs.3500/-
05879 41559 42468 50436 55740
61211 69624 78874 81375 97486
4th Prize Rs.200/-
0196 0731 2098 2935 4520
7020 7901 9472 9690 9726
5th Prize Rs.100/-
0110 3151 4478 4948 5805
5945 8304 8561 8670 9606
6th Prize Rs.50/-
0027 2139 4197 5896 8074 9067
0052 2271 4207 6218 8187 9088
0155 2295 4353 6224 8433 9319
0334 2399 4372 6260 8463 9451
0494 2478 4452 6425 8466 9536
0665 2681 4455 6427 8484 9662
0698 2879 4532 6438 8493 9673
1007 2915 4786 6718 8508 9692
1045 3013 4808 6850 8576 9735
1185 3245 5055 7204 8638 9835
1367 3355 5065 7261 8747 9862
1478 3356 5148 7333 8750 9884
1753 3361 5221 7359 8782 9939
1793 3671 5315 7443 8846 9958
1840 3760 5338 7492 8920 9973
2111 3801 5411 7653 8941
2131 3899 5717 7762 9028

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 432223
2nd Prize Rs.7000/- 11802
3rd Prize Rs.3500/-
20629 20968 22479 47276 51498
68252 79281 84712 97067 98911
4th Prize Rs.200/-
1404 1598 2333 2619 3223
3284 3323 3647 7411 9994
5th Prize Rs.100/-
1731 2078 2689 4219 4733
6399 6646 8814 8901 9434
6th Prize Rs.50/-
0103 1726 3486 5577 7040 8634
0254 1764 3501 5629 7237 8655
0286 2000 3842 5664 7261 8735
0294 2022 3858 5699 7532 8839
0361 2028 3870 5713 7576 8877
0408 2118 3972 6065 7613 8970
0475 2319 4035 6077 7625 9110
0580 2320 4130 6084 7755 9138
0788 2510 4234 6098 7763 9512
0829 2624 4284 6164 7781 9617
0880 2824 4550 6473 7810 9648
0933 2830 4590 6548 7974 9793
1009 2878 4657 6597 8022 9798
1045 3187 4911 6617 8152 9937
1210 3257 5077 6733 8339 9942
1465 3261 5127 6969 8423
1589 3395 5330 7016 8628

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 527998
2nd Prize Rs.7000/- 49313
3rd Prize Rs.3500/-
16816 27522 38859 49745 51312
51655 62608 73776 84969 95857
4th Prize Rs.200/-
0876 1194 1441 1835 2719
3685 5558 6813 7100 7218
5th Prize Rs.100/-
0196 0407 3566 4096 4114
7932 8432 8973 9295 9536
6th Prize Rs.50/-
0151 1220 4001 5233 6900 8579
0424 1246 4136 5495 7069 8670
0429 1284 4192 5569 7217 8819
0475 1319 4239 5712 7241 8832
0591 1326 4287 5989 7333 8835
0635 1338 4392 6020 7599 8840
0762 1745 4406 6083 7679 9010
0808 2006 4431 6094 7824 9061
0871 2376 4514 6204 7880 9104
0874 2541 4742 6355 8035 9134
0991 2699 4846 6419 8123 9139
0997 2749 4910 6520 8208 9363
1046 2901 4992 6656 8274 9634
1057 3371 5001 6729 8391 9674
1089 3413 5029 6854 8502 9913
1117 3545 5091 6868 8506
1178 3709 5194 6876 8567

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 237355
2nd Prize Rs.7000/- 83166
3rd Prize Rs.3500/-
15603 26362 26797 37824 48487
48884 59151 59801 61252 72208
4th Prize Rs.200/-
2125 3426 3502 4366 4714
7021 7223 9089 9330 9520
5th Prize Rs.100/-
0183 0584 2084 2209 3005
3300 5837 6782 7550 8544
6th Prize Rs.50/-
0096 1263 3432 4677 6764 8644
0245 1398 3531 4741 6821 8736
0287 1571 3548 4756 7112 8826
0299 1586 3552 4826 7504 9032
0439 1853 3587 4857 7659 9107
0562 2149 3621 4933 7679 9341
0618 2196 3696 5000 7877 9499
0741 2571 3698 5056 7934 9511
0764 2598 3874 5223 8037 9528
0883 2647 4044 5384 8080 9685
0954 2699 4177 5387 8092 9688
0993 2727 4199 5471 8120 9757
1012 2735 4277 5506 8171 9758
1042 2959 4394 6181 8212 9783
1069 2962 4545 6355 8516 9840
1087 3250 4568 6388 8599
1254 3301 4620 6415 8620

# రివర్స్ టెండరింగ్ విధానం రద్దు

**విజయవాడ, సెప్టెంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. గత వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రివర్స్ టెండరింగ్ విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసింది. ఆ మేరకు ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఉత్తర్వులను అనుసరించి సంప్రదాయ టెండరింగ్ విధానం వెంటనే అమలుల్లో వచ్చింది. రివర్స్ టెండరింగ్ విధానంతో గత ప్రభుత్వం పోలవరంతో సహా అనేక సాగునీటి పథకాల నిర్మాణంలో జాప్యానికి కారణమైందని అధికార ఎన్‌డిఎ కూటమి పార్టీలు ఆరోపణలు చేసారు. ఈక్రమంలో రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. ఆయన ఆదేశాలను అనుసరించి రివర్స్ టెండరింగ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది.

# తెలంగాణలో రేపే గణేశ నిమజ్జనం

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా సామూహిక గణేష్ నిమజ్జనం అనంత చతుర్థశి రోజునే నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు భాగ్యనగర్ గణేశఉత్సవ సమితి నిర్వహించారు. ఈమేరకు ఆదివారం రాత్రి ఎగ్జిబిషన్ సొసైటి ఆవరణలో ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌తోరాచకొండ కమీషన్ సుధీర్‌బాబు, సైబర్‌బాద్ జాయింట్ కమీషనర్ జోయల్‌డేవిడ్, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్లు రఘుప్రసాద్, రవికిరణ్, వెంకన్నలతో పాటు వివిధ విభాగాల అధికారుల సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షులు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి రవి నూతల శశిధర్, కరోడిమల్, మాజీకార్పొరేటర్ మెట్టు వైకుంఠం, శ్రీరామ్ వ్యాస్, గోవింద్‌రాఠి, మహేందర్‌లు కలిసి మాట్లాడుతూ 17 వ తేదిన ట్యాంక్‌బండ్‌లోనే వినాయక నిమజ్జనం కొనసాగుతుందన్నారు.

ప్రభుత్వ అన్ని విభాగాల అధికారులు, ఉత్సవ సమితి సమన్వయంతో ముందుకు వెళ్తుతుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం కొనసాగుతుందన్నారు. 25వేల మంది పోలీసు బందో బస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవం పోలీసులకు మహాయజ్ఞం లాంటిదని అందుకు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలన్నారు.

# కోచింగ్ డిపో మంజూరు

>> లైన్లు, ఐఓహెచ్ షెడ్, హెవీ రిపేర్‌లకు వీలి, షంటింగ్ కోసం 750మీటర్ల పొడవున యార్డ్, సిక్ లైన్, కోచింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ పనులన్ని చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇంజనీరింగ్ విభాగ అధిపతులు పాకాలలో కోచింగ్ డిపో ఏర్పాటుకు లే అవుట్ సిద్ధం చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అంతేకాకుండా సర్వీసింగ్ సెంటర్ కూడ ఏర్పాటుచేస్తారు. ఫ్లాట్ ఫాం అభివృద్ధి చేస్తారు. 8 స్టాబ్లింగ్ లైన్ల షెడ్డు ఏర్పాటుచేస్తారు. వర్క్ షాప్ రిపేరు కూడ ఇక్కడే జరుగుతుంది. అంతేకాకుండా షెడ్లు, బ్యాటరీ రిపేర్లు, కంప్రెషర్, ప్లంబింగ్, ఆర్ఎంపీయూ రిపేర్లు తదితర పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పాకాల రైల్వే స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడంతో పాటు సెక్యూరిటి ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తారు. రైళ్ల వాషింగ్ లైన్ ఏర్పాటుకు 620మీటర్ల పొడవున అప్రాన్ ఏర్పాటుచేస్తారు. సిసి టివిలు మొత్తం ఏర్పాటు చేయాల్సి ఉంది. పరిపాలన పరమైన భవనాన్ని నిర్మిస్తారు. మెకానికల్ స్టోర్స్ విభాగం ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తారు. అందులో ఆక్సీజన్, నైట్రోజన్ సిలిండర్ల నిల్వతో పాటు అందుకు అవసరమైన ఎంఅండ్‌పి సిద్ధం చేయాల్సి ఉంది. అంతేకాకుండా ప్రధానంగా ఆటోమేటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్ ఏర్పాటుచేస్తారు. అంతేకాకుండా వీల్ డయోగ్నోస్టిక్ సిస్టం ఏర్పాటుకు ప్రత్యేకంగా షెడ్‌ను ఏర్పాటుచేయాలని అందులో పేర్కొన్నారు. అంతేకాకుండా నాలుగు లక్షల లీటర్ల నీరు నిల్వకు రెండు కనెక్షన్లు ఏర్పాటుచేయాల్సి ఉంది. అగ్నిమాపక వ్యవస్థను కూడ ఏర్పాటుచేస్తారు. అంతేకాకుండా స్టాప్ క్యాంటీన్, స్క్రాప్ యార్డ్, వెహికల్ గ్యారేజ్, స్టాఫ్ క్వార్టర్స్‌ల నిర్మాణం, అప్రోచ్ రోడ్డు మొత్తం కలిపి 36పనులు చేపట్టేందుకు సిద్ధం చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇకపోతే అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నందలూరు రైల్వే కేంద్రంలో అన్ని వసతులు ఉన్న మొండిచేయి లభించింది. ఎన్డీఏ హయాంలో రెండవ సారి నందలూరుకు తీవ్ర అన్యాయం జరిగింది. గతంలో జగన్ సర్కార్ హయాంలో కేంద్రంలో వైఎస్సార్సీ హవా ఉన్న ఎటువంటి అభివృద్ధికి నోచుకోని నందలూరు తాజాగా మరోసారి అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాకాల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాకాల రైల్వే జంక్షన్‌ను రైల్వే ఉన్నతాధికారుల బృందం పరిశీలించి వెళ్లినట్లు తెలుస్తోంది. మౌళిక సదుపాయాల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే నివేదిక సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 16-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి మ.3.10
ధనిష్ఠ సా.4.32
వర్జ్యం : రా.10.56-12.22
దు.మ.12.35-1.24 (2) మ.3.02-3.51
శుభసమయం : ఉ.9.00-10.40
(2) సా.5.30-6.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**వృషభం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. వస్త్రలాభం.

**మిథునం:** ఊహించని విధంగా ఆహ్వానాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** తండ్రి నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరిమానసిక ప్రశాంతత లభిస్తుంది. సంఘంలో గౌరవంపొందుతారు.

**కన్య :** జీవితభాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

**తుల :** పూర్వపు మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. స్థలాల కొనుగోలు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీలోని ప్రతిభా పాటవాలకు గుర్తింపు లభిస్తుంది.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** రచన, వ్యాసంగాల పట్ల అధిక ఆసక్తి చూపుతారు. పండితులు, ప్రముఖులను కలుస్తారు.

**కుంభం:** గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి-వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది.

**మీనం :** పారిశ్రామిక, రాజకీయ, కళారంగాలలోని వారికి సన్మానాల యోగం ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రైల్వే డిఎస్‌పి బదలీ..

# మరో 46 మందికి బదలీలు.. పోస్టింగ్‌లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లాలో, గుంతకల్లు రైల్వే డిఎస్‌పిగా పని చేస్తున్న షేక్ అబ్దుల్ అజీజ్ బదిలీ అయ్యారు. ఆదివారం జరిగిన పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సమావేశంలో 47 మంది డిఎస్‌పిలలో పలువురికి బదిలీలు చేయడంతోపాటు, పోస్టింగ్‌ల కోసం ఎదురు చూస్తున్న మరికొందరికి పోస్టింగ్‌లు కల్పిస్తు డిజిపిసిహెచ్ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లులో రైల్వే డిఎస్‌పిగా పని చేస్తున్న షేక్ అబ్దుల్ అజీజ్‌ను గుంటూరు ఈస్ట్ డిఎస్‌పిగా నియమించారు.

# పవిత్రోత్సవాల నిర్వహణ పూర్వ జన్మసుకృతం

## ఇఒ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో



పవిత్రోత్సవాలలో పాల్గొన్న ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి

భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్లతోపాటు పరివార దేవతలకు సమర్పించే పవిత్రాలు, పట్టు వస్త్రాలను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తి శ్రద్ధలతో కార్యనిర్వహణాది కారి ఎన్‌వియస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ముక్కంటీశుడు ఇక్కడ పని చేసే అవకాశం కల్పించారన్నారు. తాను పనిచేసిన స్వల్ప కాలంలో పట్టణంలో భక్తులతో సంబంధం ఉన్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, సుబ్రమ ణ్యం స్వామి మహోత్సవాలతో పాటు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు సంస్కరణలు అమలు చేసే అవకాశం లభించిందన్నారు. హుండీ ఆదాయాలు గణనీయంగా పెరిగా యన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే పవిత్రోత్సవాలకు సంబంధించి ఏడాదిలో తెలిసి తెలియక జరిగిన పొరబాట్లకు నివృత్తిగా నిర్వహిస్తారని ఆ అవకాశం ముక్కం టీశుడు తనకు కల్పించారని ఇఒ మూర్తి అభిప్రా యపడ్డారు. ఇక్కడ ప్రతి ఉత్సవంఒ ప్రత్యేకతే అని ఆయన వివరించారు.

**పవిత్రాల ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదురోజుల పాటు నిర్వహిస్తున్న పవిత్రోత్స వాల్లో భాగంగా ఆదివారం మూడో రోజు ఉత్సవాలలో ఆలయ ఇఒ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి హాజరయ్యారు. ఆలయంలోని అలంకార మండపం నుంచి పట్టు వస్త్రాలును పూజలకు తరలించారు. ఆలయంలో వాటిని ఊరేగింపుగా భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ మూర్తి, ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధంగు రుకుల్, కరుణాకర్ గురుకుల్, ఎస్‌ఎంకె పరశురాం గురుకుల్ (అచ్చిత) అలంకార గురుకుల్ సూరిగురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి, తేవారం గురుకుల్ ముత్తుకుమార్ స్వామి, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, లోకేష్‌రెడ్డి, హరియాదవ్, సుదర్శనంలు వెంటరాగా పవిత్రాలను ఊరేగిం చారు. వీటిని యాగశాలకు తరలించారు. అక్కడ డాక్టర్ స్వామినాధన్ పూజలు నిర్వహించారు. హారతులిచ్చారు.

# తిరుమల సమాచారం



## శాస్త్రోక్తంగా ముగిసిన గణపతినవరాత్రులు

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని ధర్మగిరి వేదపాఠశాలలో గణపతి నవరాత్రులు పూజాకైంకర్యాలు ఆదివారం ముగి శాయి. తొమ్మిదిరోజులు ప్రతి రోజూ వినాయ కుడిని వేర్వేరు అలంకారలతో పలు రకాల వాహనాలపై వేంచేపు చేసి పూజించారు. ప్రతి రోజూ వాహనసేవకు ముందు వేదపండితులు, వేద విద్యార్థులు అంకురార్పణం, పుణ్యాహ వచనం, ధ్వజారోహణం, అగ్నిప్రతిష్టాపన, వరసిద్ధివినాయకస్వామిపూజ, సూర్యపూజ, సోమనాధపూజ, ద్వారపూజ, గణపతిహోమం, విష్ణుసహస్రనామ పారాయణం అనేక క్రతువులు నిర్వహించారు. తొలిరోజు వరసిద్ధివినాయక స్వామిగా కొలువుదీర్చి ప్రత్యేక పూజలు, నివేదనలు సమర్పించారు. చివరిరోజు ఆదివారం సిద్ధిబుద్ధిగణపతి మూషికవాహనంపై అనుగ్రహిం చారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్‌ఎస్ అవధాని ఆధ్వర్యంలో వేదవిద్యార్థులు గణేశవిగ్రహాన్ని తయారుచేసి పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం ధ్వజావరోహణం నిర్వ హించారు. నేటి ఉదయం వినాయకుడి విగ్రహం నిమజ్జనం జరుగుతుంది.

## 18న మొగలిచెర్ల దత్తాత్రేయ మందిరంలో లక్ష్మీగణపతిహోమం

**తిరుపతి,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భాద్ర పదమాసం పౌర్ణమి ఘడియల్లో నెల్లూరుజిల్లా మొగలిచెర్లలోని దత్తాత్రేయస్వామి మందిరంలో లక్ష్మీగణపతిహోమం నిర్వహిస్తున్నట్లు వ్యవసా పక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. 18వతేదీ బుధవారం ఉదయం 9గంటలకు మం దిరం ప్రాంగణంలో హోమం ప్రారంభమవు తుంది. ఎంతో విశిష్టత ఉన్న ఈ హోమంలో భక్తులు ప్రత్యక్షంగా, వర్చువల్‌ద్వారాకూడా పాల్గొనవచ్చని తెలిపారు. దత్తాత్రేయమందిరం లో జరిగే ఈ లక్ష్మీగణపతిహోమంలో పాల్గొన దలచిన భక్తులు 9908973699, 9948742865 నంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని నాగేంద్రప్రసాద్ కోరారు. వర్చు



వల్‌గా పాల్గొనే భక్తులు తమ గోత్రనామాలను, వారివారి పేర్లను తెలియజేయాలని చెప్పారు.

# ఖైరతాబాద్ గణేశ దర్శనానికి భక్తుల వరద

చివరి రోజు ఆదివారం రావడంతో

అసంఖ్యాకంగా రాక

రాత్రి పొద్దుపోయేదాకా క్యూలైన్లు

నేడు దర్శనం బంద్

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ మహా గణపతి దర్శనానికి చివరిరోజైన ఆదివారం భక్తులు సునామీలా తరలివచ్చారు, ఖైరతాబాద్, లక్డీకపూల్ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా జన సందోహమే. చిన్నారులు, వృద్ధులు అనే తేడా లేకుండా తండోపతండాలుగా దేవ దేవుడి దర్శనానికి ఉరుకులు, పరుగులతో వచ్చి తమ ఇష్టదైవాన్ని కనులారా వీక్షించి భక్తి పారవశ్యంతో మునిగి పోయారు. ఖైరతాబాద్‌కు నలు వైపుల నుండి లక్షల సంఖ్యలో తరలిరావడంతో నిర్వాహకులు, అధికారులు, పోలీసులు అతికష్టం మీద అందరికీ




దర్శన భాగ్యం కల్పించారు. మరోవైపు ఖైరతాబాద్ గణేష్ సన్నిధిలో శ్రీనివాస కళ్యాణం వైభోపేతంగా జరిగింది. బడా గణేశ్ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్ మెట్రో స్టేషన్‌లు భక్తులతో కిటకిటలాడి పోయాయి. ఖైరతాబాద్ రైల్వే ట్రాక్, ఐమాక్స్, లక్డీకపూల్ మార్గాల్లో గణేషుని దర్శించుకు నేందుకు భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి క్యూలైన్‌లలో 30 నిమిషాల నుంచి సమయం పట్టగా సాయంత్రం గంటకు పైగానే క్యూలైన్‌లలో భక్తులు వేచి ఉండవలసి వచ్చింది. ఒకవైపు తండోపతండాలుగా జనం మరోవైపు వీఐపీల తాకిడితో నిర్వాహకులు, పోలీసులు రాత్రి వరకు విపరీతంగా శ్రమించాల్సి వచ్చింది. లక్షల మంది భక్తులు వచ్చినా ఎలాంటి అవాంతరాలు లేకుండా నగర వాసులకు దర్శన భాగ్యం కల్పించినందుకు సంతోషంగా ఉందని నిర్వాహకులు ప్రకటించారు. ఇదే విధంగా నిమజ్జన కార్యక్రమం కూడా ఒక యజ్ఞంలా భావించి విజయవంతంగా పూర్తి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నేడు దర్శనం లేదని భక్తులు ఎవరూ ఇక్కడకు రావద్దని నిర్వాహకులు కోరారు.

**గణేశ్‌ను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం : మాజీమంత్రి హరీశ్‌రావు**

భిన్నత్వంలో ఏకత్వం మన భారత జాతి సంస్కృతి అని అవసరమైనపుడు అంద రం ఒక్కటవుతామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఖైరతాబాద్ గణేశ్ మహారాజ్‌ను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ట్యాంక్‌బండ్ నుంచే నిమజ్జనాలు!

పట్టుబట్టిన భాగ్యనగర్ ఉత్సవ సమితి నేతలు

దిగివచ్చిన ప్రభుత్వం, వినాయక్‌సాగర్‌లో నిమజ్జనాలకు అనుమతి

12 క్రేన్‌లు, పోలీసు బలగాల బందోబస్తుతో ఏర్పాట్లు పూర్తి

**ముషీరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం లాగానే ఈ యేడాది కూడా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి లేదంటూ ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో వినాయక్‌సాగర్‌లోనే నిమజ్జనాలు జరిపి తీరుతామంటూ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి



నేతలు పట్టుపట్టటంతో చివరకు ప్రభుత్వం దిగివచ్చింది. ఆదివారం ఉదయం ట్యాంక్ బండ్‌పై వినాయక్‌సాగర్‌లోనే నిమజ్జనాలు జరగాలంటూ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నేతలు అక్కడ నిమజ్జ నాలు లేవంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, బారికేడ్లను తొలగించి, గణేశ విగ్రహాల నిమజ్జనం ప్రారంభించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు ప్రజల విశ్వాసాలపై నిషేధం విధించే హక్కు ప్రభుత్వానికి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ట్యాంక్‌బండ్‌పై అనేక సంవత్సరాలుగా వినాయక నిమజ్జనాలు జరుగుతూ ఉంటే తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు కొత్త రూల్స్ తీసుకువచ్చి గణేశ ఉత్సవ సమితి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని ఆరో పించారు. 2022, 23 సంవత్సరాల్లోనూ ఇదేవిధంగా అన్నారు కానీ చివరకు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనాలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ట్యాంక్‌బండ్‌పై గణేశ నిమజ్జన ఏర్పాట్లు మధ్యాహ్నంలోగా చేయాలని, లేనిపక్షం నగరంలో ఉన్న అన్ని వినాయక మండపాల నిర్వాహకులతో కలసి రేపు నగరవ్యాప్తంగా ఆందోళన చేసి, నగరాన్ని స్తంభింపచేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నాయకులు శశిధర్, ఆలె భాస్కర్, ఏ.వినయ్ కుమార్, బుచ్చిరెడ్డి, శక్తిసింగ్, మహేందర్, శ్రీరాంవ్యాస్, తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనాలకు అనుమతి**

ఉత్సవ సమితి నేతల పట్టుబట్టటంతో దిగివచ్చిన ప్రభుత్వం ఎట్టకేలకు ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇచ్చింది. మధ్యాహ్నం నుండి నిమజ్జనాలకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. 12 క్రేన్‌లతో, పోలీస్ బందోబస్తు నడుమ నిమజ్జనాలు భక్తులు గణేశ నిమజ్జనాలు జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# 19న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు

## డిసెంబర్ నెల కోటా ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న డిసెంబర్‌నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 19వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది. భక్తులు "టిటిదేవస్థానమ్స్. ఎపి.జివోవి.ఇన్" వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాలి.

# ఆ లడ్డూ రూ. 29 లక్షలు

మాదాపూర్ గణేశ వేడుకల వేలంలో సరికొత్త రికార్డు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మాదాపూర్ మైహోం భుజా గణనాథుడి లడ్డూ ఈ సంవత్సరం రికార్డు ధర పలికింది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మైహోం భుజాలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను మైహోం భుజాకే చెందిన కొండపల్లి గణేశ్ 29లక్షల రూపాయలకు సొంతం చేసుకున్నారు. మైహోం భుజాలో ప్రతి సంవత్సరం లడ్డూ వేలం పాట రికార్డులు సృష్టిస్తుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరం సైతం మాదాపూర్ మైహోం భుజాలో వినాయక నవ రాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన గణ నాథుడి లడ్డూవేలం పాట పోటాపోటీగా సాగింది.

# నిమజ్జనం వరకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ కొత్వాల్ దిశానిర్దేశం

**హైదరాబాద్ (పంజగుట్ట,) సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** నగరంలలో బందోబస్తు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం, అసాంఘిక శక్తుల కదలికలను కనిపెట్టడం తదితర అనేక సవాళ్ళను ఎదుర్కొని గణేష్ నిమజ్జనం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ వివరించారు. ఆదివారం నగరంలోని అన్ని జోనల్ డీసీపీలు, ఎస్‌హెచ్‌వోలు, పెట్రోలింగ్, బ్లూకోర్ట్స్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేసుకునేటపుడు పాటిం చాల్సిన కాలక అంశాలను నొక్కి చెప్పారు. ఆదివారం రాత్రి నుంచే భద్రతా చర్యలు, నిఘా సేకరణ వంటి విషయంలో మరింత జాగురూకతతో వ్యవహరించాలన్నారు. బ్లూకోర్ట్స్, పెట్రోలింగ్ బృందాలు లేన్‌లు, బైలైన్‌లు, మిక్స్‌డ్ కమ్యూనిటీ ప్రాంతాలలో పెట్రోలింగ్‌ను పెంచాలని ఆదేశించారు. గత సంవత్సరం లోపాలను ప్రస్తావిస్తూ బషీర్‌భాగ్, ఎంజె మార్కెట్ వంటి క్లిష్టమైన జంక్షన్‌లు, క్రాస్ ఓవర్ పాయింట్‌ల వద్ద పటిష్టమైన ట్రాఫిక్ ననిర్వహణ ఆవశ్యకతను ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివిధ జంక్షన్‌ల నుంచి క్రిటికల్ జంక్షన్‌ల వద్దకు వచ్చే వాహనాలను దామాషా ప్రకారం నిర్వహించాలని ఆయన సూచించారు. ఆలస్యం చేయకుండా విగ్రహాలు తరలించేలా నిర్వాహకులను ప్రోత్సహిం చాలని, అవసరమైన అన్ని బందోబస్తులు అందించాలని డీసీపీలను ఆదేశించారు. బలగాల వసతి, బాహ్యశక్తుల బ్రీఫింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలు,




విధ్వంసక నిరోధక తనిఖీలు, సోషల్ మీడియా పర్యవేక్షణ, షీటీమ్స్, కెమరా మౌంటెడ్ వాహనాల విస్తరణ అలాగే అదనపు ప్లాటూన్‌ల వ్యూహాత్మక విస్తరణకు సంబంధించి కీలకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. అదేవిధంగా 19 వ తేదీన జరిగే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ఏర్పాట్లు, ఇతర కార్యాచరణ అంశాలపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్‌మాన్, నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండకు వస్తే..క్యూఆర్‌స్కాన్‌తో

# గమ్యస్థానాల సమాచారం

భక్తుల అరచేతిలోనే తిరుమలకొండ

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే కలియుగవైకుంఠమ్ తిరుమలకు వచ్చిన భక్తులు తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని తిరుమలకొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వస్తే అక్కడ నుంచి ఎటువెళ్ళాలో తెలియని ఆయోమయంలో ఉంటారు. అలాంటి భక్తులకు సులువుగా శ్రీవారి ఆలయం, పద్మావతి విచారణ కార్యాలయం, సిఆర్ఓ, రాంభగీచా అతిదిగృహాలు, వరాహస్వామి విశ్రాంతి భవనాలు, కల్యాణవేదిక తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతుంటారు. ఇప్పుడు అలాంటి అయోమయం, తికమక లేకుండా భక్తులకు సౌలభ్యంగా భక్తుల అరచేతిలో తిరుమల "మార్గదర్శిని"పేరుతో టిటిడి క్యూఆర్ యాప్‌ను అందూబాటులోకి తీసుకువచ్చింది. దేశవిదేశాల నుండి తిరుమలకు చేరుకున్న భక్తులు ఆండ్రాయిడ్ ఫోన్ చేతిలో ఉంటేచాలు....కొండపై ఎవరినీ అడగకుండా ఒక చోటనుంచి మరోచోటుకు సులువుగా చేరుకునేలా సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించింది. తిరుమలలో టిటిడికి సంబం




ధించిన అతిది గృహాలు, వసతిసముదాయాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, లడ్డూకౌంటర్లు, ఆస్పత్రి, పోలీసుస్టేషన్లు, విజిలెన్స్ కార్యాలయాలు ఇలా భక్తులకు అవసరమైన దాదాపు 40 విభాగాల సమాచారాన్ని టిటిడి క్యూఆర్ కోడ్‌లోనిక్షిప్తం చేసింది. భక్తులు బస్టాండ్‌లో దిగి సిఆర్ఓ, అదనపు ఇఒ కార్యాలయం, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ ఇలా ఎక్కడకు అవసరమైతే అక్కడకు చేరుకునేలా టిటిడి వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచిన క్యూఆర్‌కోడ్‌ను తమ మొబైల్‌ఫోన్‌లో స్కాన్‌చేస్తే వారికి విభాగాల వారీగా పేర్లు కనిపిస్తాయి. టిటిడి ఇంజనీరింగ్, ప్రజాసంబంధాల విభాగం తయారుచేసిన ఈ విధానం యాత్రికులకు సులువుగా మారింది.

# ప్రజాపాలన వేడుకల్లో భాగస్వామిని కాలేను

తెలంగాణ విమోచన దినోత్సవంగా గుర్తిస్తారని బలంగా విశ్వసిస్తున్నా

సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబరు 17వ ప్రతిపాదిత ప్రజాపాలన దినోత్సవానికి ఆహ్వానించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దన్యవాదాలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. అయితే వాస్తవ, ఘనమైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో తాను భాగస్వామిని కాలేకపోతున్నాయని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. నిజాం నవాబు, ప్రైవేటు సైన్యమైన రజాకార్ల కిరాతక పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్యం పొందేందుకు ఏళ్ల తరబడి పోరాడిన విధానం, రజాకార్ల హింసకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి ఈ గడ్డపై పుట్టిన బిడ్డగా మీకు తెలుసునన్నారు. వారందరి వీరోచిత పోరాటం, నిస్వార్థ త్యాగం, హృదయ విదారక పరిస్థితులను ఎదుర్కొనడం, బలిదానం కావడం ఇదే మన తెలంగాణ చరిత్ర అన్నారు. అందుకే సెప్టెంబరు 17నాడు ఆ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రస్తుత తరానికి మన పెద్దల ధైర్య సహాసాలను తెలియజేసి జాతీయ భావన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విమోచన చరిత్రను వారికి అందజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇంతటి పవిత్రమైన, స్ఫూర్తిదాయకమైన రోజును, వేలాది మంది త్యాగాల ఫలితమైన విమోచన దినోత్సవానికి పేరు మార్చి చరిత్రలో ఏమీ జరగలేదనట్లుగా, పరిపాలన నియంతరాజు నుంచి ప్రజాస్వామ్యానికి మారడం మాత్రమే జరిగిందన్నట్లుగా చెప్పడం, ప్రజల దృష్టిని మరల్చడమేనని అర్థమవుతుం దన్నారు. దీంతో పాటు తుష్టీకరణ రాజకీయాలను ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. దీనికి భిన్నంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి గత కొన్ని సంవత్సరాలుగా సెప్టెంబరు17న రోజుల తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకునేలా, వారికి ఘనంగా నివాళులు అర్పించేలా, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. అందుకే వాస్తవ, ఘన మైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో తాను భాగస్వామ్యంకావడంలేదని పేర్కొన్నారు. సెప్టెంబరు 17వతేది అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజులగా మీరు గుర్తించి కార్యక్రమాన్ని నిర్వహించాలనుకోవడం సంతోషకరమన్నారు.

## రికార్డు స్థాయిలో అభిషేకాలు:రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవులతో ఆలయానికి రద్దీ పెరిగింది. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. వేసవి వేడి పెరుగుతుంది. ఉత్తరాంధ్రను వరదలు ముంచెత్తుతుంటే దక్షినాంధ్రలో ఎండలు దడపుట్టిస్తున్నాయి.

**రోజుకో విధానం:** ఆలయంలో అధికారులు రోజుకోక విధానం అమలు చేస్తున్నారు. కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది. ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది. ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు. అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. ఆదివారం సాక్షాత్తు ఇఒ ఎన్‌వియస్‌ఎన్ మూర్తియే గుర్తింపు కార్డులేని వ్యక్తులను పట్టుకొని మందలించారంటే ఇక పరిస్థితి అర్థమౌతుంది.

**30వేల మంది దర్శనం**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలను 5వేల మంది పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు.

వార్త

అందరికి ఆశయాలుంటాయి.
కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు.
చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.

-బిషప్ బక్లీ

# కొత్తప్రభుత్వానికి పెనుసవాళ్లు!

బ్రిటన్‌లో సుదీర్ఘ విరామం తర్వాత పాలనా పగ్గాలు చేపట్టిన లేబర్‌పార్టీకి ఇప్పుడు దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేయాల్సి నప్రధాన కర్తవ్యం సవాల్‌గా మారిందనే చెప్పుకోవాలి. ఆర్థికవృద్ధి మళ్లీ స్తంభించిందని, జిడిపి గణాంకాలు నెలనెలాతగ్గుతూ వస్తుండటం లేదా అటు వృద్ధి కనిపించకుండా అదే స్థిరత్వంతో కొనసాగడం కూడా ప్రభుత్వానికి కష్టమేనని లేబర్ పార్టీ భావిస్తోంది. రెండునెలల క్రితం నుంచే ఈ ఆర్థికవృద్ధి మందగిస్తున్నదని బ్రిటిష్ పాలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 14ఏళ్ల కన్సర్వేటివ్‌ల పాలనకు ముగింపు చెపుతూ పాలనాపగ్గాలు చేపట్టిన కీర్‌స్టార్మర్ లేబర్ పార్టీ పాలనలో అడుగడుగునా సవాళ్లే ఎదురవుతున్నాయి. ఆర్థికవ్యవస్థ పునాదులను మరింత పటిష్టం చేసేందుకు కొన్ని దీర్ఘకాలిక ప్రణాళికలు కూడా అవసరమేనని చెప్పకతప్పదు. ఖజానా ఛాన్సలర్ లెక్కలను పరిశీలిస్తే కన్సర్వేటివ్స్ ప్రభుత్వం నుంచి 22 బిలియన్ పౌండ్ల ఆర్థికభారం ఉన్నట్లు గుర్తించారు. ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు అక్టోబరు చివరి రోజుల్లో కొంత పన్నులు పెంచక తప్పదని, అదికూడా సంపన్నులపైన మాత్రమేనన్న సంకేతాలు ఇచ్చారు. లక్షలాదిమంది పెన్షనర్లకు ఇంధన ప్రయోజనాలకు స్వస్తి చెప్పేప్రణాళికను కూడా తెరపైకి తెచ్చింది. ఇప్పుడు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను పటిష్టపరచడంలో బహుళజాతి సంస్థ అమెజాన్ ముందుకు వచ్చింది. యుకెలో డేటా సెంటర్లు నిర్వహించడం, పర్యవేక్షణ, కొనసాగింపు వంటి వాటితో దేశ జిడిపికి 14 బిలియన్ పౌండ్లవాటాను అందించగలమని చెపుతోంది. అంతే కాకుండా బ్రిటన్‌లో నిరుద్యోగ సమస్యను కట్టడి చేసేందుకు ఏటా 14 వేలమందికి ఉపాధికల్పన కూడా జరుగుతుందని భరోసాఇస్తోంది. అయితే రానున్న నెలలోబడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉన్నందున అత్యంత తెలివితేటలు, ఆర్థిక చాణక్యుడైన ప్రముఖులు ఇప్పుడు బ్రిటన్ ప్రభుత్వానికి అవసరం. వాస్తవానికి 2023 మధ్యస్తంలోనే బ్రిటన్ ఆర్థిక మాంద్యంవైపు అడుగులు వేసింది. అయితే తర్వాత క్రమేపీ కోలుకుని ఈ ఏడాది తొలిత్రైమాసికం నాటికి కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ముఖ్యంగా బ్రిటన్‌లో ఉత్పత్తిరంగ వృద్ధి పూర్తి నిరాశాజనకంగా ఉంది. ఆర్థిక వృద్ధికి ఏదేశంలో అయినా ఇదే మూలం అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఐఎంఎఫ్ వంటి సంస్థలే జిడిపి వృద్ధి ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి 0.7శాతం మాత్రమే ఉంటుందని అంచనా వేసాయంటే కొత్త ప్రభుత్వానికి ఆర్థికరంగాన్ని చక్కదిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పకతప్పదు. వాస్తవానికి ఎప్పుడైతే బ్రిటన్ బ్రెగ్జిట్ బాట పట్టిందో అప్పటినుంచే అవస్థలు మొదలయ్యాయి. కరోనా కాలంలో మరికొంత పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక మాంద్యం, సంక్షోభం బ్రిటన్‌ను కూడా తాకాయి. దీనికితోడు వరుసవెంబడి ప్రధానులు మారడం కూడా కొంత రాజకీయ అనిశ్చితికి కూడా దారితీసింది. సుమారు ఐదుగురు ప్రధానమంత్రులు మారిన తర్వాత బ్రిటన్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కీర్ స్టార్మర్ ఆధ్వర్యంలోని లేబర్‌పార్టీ అధికార పగ్గాలు చేపట్టింది. జాతీయ ఆదాయ వృద్ధిపరంగా గత ఏడాది ఎలాంటి వృద్ధినమోదు కాకపోవడంతో మాంద్యం పరిస్థితులనే చవిచూసింది. ప్రస్తుత ఆర్థికవ్యవస్థ మరింత పటిష్టం కావాలంటే ఉత్పత్తి రంగం, నిర్మాణరంగం, హోల్‌సేల్ వాణిజ్యం వంటివి కోలుకోవాల్సి ఉంటుంది. ఇక హోటళ్లు, వాహనరంగంలోను, యంత్రసామగ్రిపరంగా కూడా వృద్ధినమోదుకావాలి. వీటికితోడు బ్రిటన్‌లో అద్దెలుపెరగడం కూడా వృద్ధి తిరోగమనానికి కొంత కారణం అవుతోంది. అలాగే యుకెలో ద్రవ్యోల్బణం కూడా పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది తొలినాళ్లలో నాలుగుశాతంగా నమోదయింది. ఇంగ్లండ్ సెంట్రల్ బ్యాంకు టార్గెట్ రెండుశాతానికి చేరుకోవాలంటే మరింత కసరత్తులు చేయాల్సి ఉంటుంది. ఒకదశలో 11.1 శాతం కూడా చేరిన ద్రవ్యోల్బణం క్రమేపీ తగ్గించగలిగారంటే గత ప్రధాని రిషిసునక్ కార్యాచరణేనని చెప్పాలి. ఆహారద్రవ్యోల్బణం ఈ ఏడాది తొలినాళ్లలో ఉన్న 19.2 శాతం నుంచి క్రమేపీ ఏడుశాతానికి దిగివచ్చింది. ఇప్పుడు అన్నింటికంటే జీతాల సమస్య ఎక్కువగా ఉంది. నిత్యావసరాల ధరలకంటే జీతాలు భారీగా పెరిగాయి. బోనస్‌లు మినహాయించిన వేతానాల వృద్ధి ఆర్థికసంవత్సరం చివరి త్రైమాసికంలో 6.2శాతానికి పెరిగింది. జీతాలు ఇతర చెల్లింపులు వంటివి పక్కనపెడితే ప్రభుత్వ వ్యయం తగ్గించుకోవాల్సిన పరిస్థితులు అలుముకుంటున్నాయి. బ్రెగ్జిట్ అనంతరం ప్రత్యేక ఆర్థిక వ్యవస్థ, ప్రత్యేకవిధివిధానాలు రూపకల్పన చేసుకోవాల్సివస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం రావాలి. ఇప్పుడిప్పుడే పాలనా పరంగా మార్పులు వచ్చాయి. కొత్తప్రభుత్వం తన సుదీర్ఘ లక్ష్యాలను సాధించేందుకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకువస్తే తప్ప బ్రిటన్‌ప్రజలు ఎంతమాత్రం విశ్వసించరని నిస్సందేహంగా చెప్పగలం. జిడిపి వృద్ధివరుసగా రెండు త్రైమాసికాలపాటు క్షీణిస్తూపోతే ఆర్థికమాంద్యంలోకి వెళుతున్నట్లేనని బ్రిటన్ ఆర్థికవేత్తలు పరిగణిస్తారు. ఈప్రభావం వాణిజ్య, పారిశ్రామిక రంగానికి చేటుతెస్తుందనే చెప్పాలి. ఆర్థిక స్తంభనలు పెరుగుతాయి, ఉద్యోగాల్లో కోత కూడా పెరుగుతుందని ఇట్టే ఊహించగలం. కొవిడ్ మహమ్మారితో బ్రిటన్ 300 ఏళ్లనాటి ఆర్థికసంక్షోభ పరిస్థితులను చవిచూసింది. దీనితో కొన్ని వందల బిలియన్ల పౌండ్లను రుణ సమీకరణ చేసుకుని ఆర్థికవ్యవస్థకు కొంత జవసత్వాలు తెచ్చింది. పరిస్థితులు మారాలంటే కొన్ని సరళీకృత ఆర్థికసంస్కరణలు తప్పవని బ్రిటన్ ఆర్థికవేత్తలు చేస్తున్న సూచనలు లేబర్ పాలకులు గుర్తించకపోతే బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ మరింతగా బీటలు వారుతుందనడంలో ఎలాంటి అనుమానంలేదు.

ఉన్న స్థితి నుంచి ఉన్నతస్థితికి ఎదగడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నీ వినియోగించుకోవడమే వివేకం.



మహాత్మాగాంధీ

జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించిన గౌరవించతగినవారు లేరని తెలుసుకో.



టార్కింగ్టన్

# అంతులేని మానవ హననానికి అంతం లేదా?

*యుద్ధాల నుండి ఒరిగేదేమిటి? అనేది ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న. మానవ హననం, ఆర్థిక నష్టం, భవిష్యత్తు పట్ల పెరుగుతున్న భయంతో మిగిలిన ప్రతిఫలం శూన్యమే. యుద్ధం ఎప్పటికీ శాశ్వత పరిష్కారం కాదు. మానవతా విలువలు, శాంతి, సహనం మాత్రమే నిజమైన పరిష్కారం. మహాత్మాగాంధీ ఒక మహత్తరమైన మాట అన్నారు. 'యుద్ధంలో విజయం అన్నది ఒక భ్రమ, మానవ నష్టాలే నిజమైన పరాజయం' ఈ యుద్ధాలు ప్రపంచ శాంతి, సహవాసానికి విఘాతం కలిగిస్తున్నాయి. అది ఎంత త్వరగా అర్థం చేసుకుంటేఅంత మంచిది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నేతృత్వంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నివారణకు జరుగుతున్న భారత ప్రయత్నాలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పట్ల మధ్యవర్తిత్వం కోసం భారత్‌పై అంతర్జాతీయంగా గణనీయమైన ఒత్తిడి ఉందని తెలుస్తోంది.*

డా.చిట్యాల రవీందర్

ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, నాటోతో అనుబంధం కలిగించే ప్రయత్నాలు చేసింది. రష్యా ఈ అనుబంధాన్ని తన భద్రతకు గణనీయమైన ముప్పుగా భావించింది. ముఖ్యంగా నాటో విస్తరణ వల్ల రష్యా దాడి పెరిగింది. 2014లో రష్యా క్రిమియాను ఆక్రమించుకోవడం ఉక్రెయిన్‌తో ఉన్న గట్టి విభేదాలకు దారితీసింది. క్రిమియాపై రష్యా నిరంతరం ఆధిపత్యం చూపిస్తుండడంతో ఉక్రెయిన్‌కు శాంతి లేకుండా ఉంది. రష్యా తన ప్రాదేశిక సమగ్రతకు ముప్పుకంటే, శ్రేణిలో ఉన్న ఇతర స్లావిక్ దేశాలు తమ నియంత్రణలో ఉండాలని భావిస్తోంది. రష్యా ఉక్రెయిన్‌ను ఎప్పటి నుంచో తన ప్రభావంలో ఉండాల్సిన దేశంగా భావిస్తుండగా, ఉక్రెయిన్ స్వతంత్ర, పశ్చిమ దేశాలతో అనుబంధం పెంచుకోవాలని ప్రయత్నిస్తూనే ఉంది. ఇక ఇజ్రాయిల్-గాజా మధ్య యుద్ధపు కారణాలు పరిశీలిస్తే, 1948లో ఇజ్రాయిల్ ఏర్పడినప్పటి నుండి, ఇజ్రాయిల్, పాలస్తీనీ ప్రజలు భౌగోళికంగా వివాదాల్లో ఉన్నారు. ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతాలు, ప్రత్యేకంగా గాజా, పశ్చిమ తీరం, ఇవి విభేదాలకు ప్రధాన కారణం. గాజాలోనిహమాస్ పాలస్తీనా ప్రతినిధిగా ఇజ్రాయిల్‌పై రాకెట్ల దాడులు చేయడం, దీని ప్రతిస్పందనగా ఇజ్రాయిల్ కౌంటర్ చర్యలు తీసుకోవడం యుద్ధానికి కారణమయ్యాయి. ఇజ్రాయిల్ తన భద్రతను పటిష్టం చేసుకోవాలనేది తన ఉద్దేశ్యం. జెరుసలేం నగరంపై ఇజ్రాయిల్, పాలస్తీనా ప్రజలకు ఉన్న హక్కు వివాదం ఈ ఘర్షణకు మరొక ప్రధాన కారణం. పాలస్తీనాకు తాము జెరుసలేం భాగం కావాలని గట్టి నమ్మకం. ఇజ్రాయిల్, పాలస్తీనా ఘర్షణలో మతం ప్రధాన పాత్ర పోషిస్తోంది. పాలస్తీనా ప్రజలు తమ భూమిమీద హక్కుల కోసం పోరాడుతుండగా, ఇజ్రాయిల్ తమ స్వాతంత్ర్య, భద్రతను కాపాడుకోవాలని చూస్తోంది. ఈ రెండు ఘర్షణ భౌగోళిక, రాజకీయ విభేదాలు ప్రధాన కారణాలు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్-గాజా ఘర్షణలు మానవ హననంతోపాటు ప్రపంచానికి తీరని నష్టాలను కలిగిస్తున్నాయి. ఈ యుద్ధాల్లో జాతీయ సమాజం, సంపద, భవిష్యత్తు సమృద్ధి అంతా నాశనమవుతున్నాయి. ముఖ్యం గా మానవ హక్కులు, శాంతి, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలు



కూడా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఇప్పటి వరకు ఉభయ పక్షాల్లో దాదాపు ఆరు లక్షల మందికిపైగా మృతులుగానో, గాయాలపాలో అయ్యారు. 2024లో రోజుకు సగటున ఒక వెయ్యికిపైగా మానవ నష్టాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నష్టాలు కేవలం యుద్ధ వైమానిక చర్యల వల్ల కాకుండా, ఉక్రెయిన్ ప్రాంతంలో జరిగిన విరోధి చర్యల కారణంగా కూడా తీవ్రం అయ్యాయి. ఇజ్రాయిల్-గాజా ఘర్షణలు కూడా పెద్దఎత్తున ప్రాణనష్టాలను కలిగిస్తున్నాయి. ఇరువురి మధ్య ఉన్న వివాదం దశాబ్దాల నుంచి కొనసాగుతోంది. ఈ ఘర్షణలకు ప్రధాన కారణం సామాజిక, భౌగోళిక, రాజకీయ విభేదాలు. ఇజ్రాయిల్ తన భద్రతా ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుండగా, పశ్చిమ ప్రాంతాల్లోని ప్రజల పట్ల వ్యవహరించే విధానం నిరంతరం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధాల నుండి ఒరిగేదేమిటి? అనేది ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న. మానవ హననం, ఆర్థిక నష్టం, భవిష్యత్తు పట్ల పెరుగుతున్న భయంతో మిగిలిన ప్రతిఫలం శూన్యమే. యుద్ధం ఎప్పటికీ శాశ్వత పరిష్కారం కాదు. మానవతా విలువలు, శాంతి, సహనం మాత్రమే నిజమైన పరిష్కారం. మహాత్మాగాంధీ ఒక మహత్తరమైన మాట అన్నారు. 'యుద్ధంలో విజయం అన్నది ఒక భ్రమ, మానవ నష్టాలే నిజమైన పరాజయం' ఈ యుద్ధాలు ప్రపంచ శాంతి, సహవాసానికి విఘాతం కలిగిస్తున్నాయి. అది ఎంత త్వరగా అర్థం చేసుకుంటేఅంత మంచిది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నేతృత్వంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నివారణకు జరుగుతున్న భారత ప్రయత్నాలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పట్ల మధ్యవర్తిత్వం కోసం భారత్‌పై అంతర్జాతీయంగా గణనీయమైన ఒత్తిడి ఉందని తెలుస్తోంది. భారత ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్‌లతో ఇప్పటికే వివిధ స్థాయిల్లో చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ప్రధానమంత్రి శాంతి పరిష్కారంకోసం భారత్ సక్రియ పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా భారత భాగస్వామ్యం ఈ శాంతి ప్రయత్నాల్లో కీలకమని తెలిపారు. అయితే ఈ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో ప్రస్తుతం అనిశ్చితంగా ఉంది. రష్యా ఉక్రెయిన్ దళాలు ఇప్పటికీ ఘర్షణల్లో కొనసాగుతుండటంతో ఈ చర్చలు సానుకూల ఫలితాల దిశగా సాగుతాయా అనేది సమయం తేల్చాలి. దోవల్ రష్యా చైనా ప్రతినిధులతో కూడా చర్చలు జరిపే అవకాశం ఉండటంతో ఈయుద్ధం పరిష్కారానికి భారత్ మరింత ముందుకి రావొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ●

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరేదెప్పుడు?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

రెండువేల పధ్నాలుగులో ప్రధాని కనీస మద్దతు ధర రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోనందున, కనీస మద్దతు ధరలు రైతులకు లభించక ప్రభుత్వాల నిర్లక్ష్యం పరంపరతో రైతులు మార్కెట్ శక్తులకు బలైపోతున్నారు. రైతులు మార్కెట్ శక్తుల కోరల్లో చిక్కుకొని తమ రక్తాన్ని ధారపోస్తూ ఓపికతో ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ధరల యంత్రాంగాన్ని ఎవరు నియంత్రిస్తారు. కార్పొరేట్లు అంటే కార్పొరేట్ల చేతుల్లో రైతులు నలిగిపోతున్నా పాలకులు కార్పొరేట్ జోలికి పోరు. రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో 1990-91లో వ్యవసాయ రంగం వాటా జిడిపిలో 35శాతం కాగా 2022-23లో 15 శాతానికి పడిపోయింది. వ్యవసాయరంగంపై ఆధారపడిన శ్రామిక జనాభా మాత్రం 60శాతానికి తగ్గలేదు. ఆర్థికాభివృద్ధి జరిగేటప్పుడు శ్రామిక జనాభా సాధారణంగా వ్యవసాయరంగం నుంచి ముందుగా పారిశ్రామిక రంగంవైపు, తరువాత సేవల రంగంవైపు బదలీ జరగాలి. అలా జరగడం లేదు. ఇది ఆర్థిక అభివృద్ధి ప్రక్రియకాదు. ప్రధాన మంత్రి అనేక సందర్భాల్లో దేశంలోని రైతులను ప్రశంసించినప్పటికీ తమ పంటలకు హామీ ధరలు ఉండాలని దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రపంచంలో ఎక్కడా మార్కెట్లు రైతులకు అధిక ఆదాయాన్ని అందించడం లేదు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలో సబ్సిడీ ఆదాయ అంతరాన్ని భర్తీ చేస్తుంది. వ్యవసాయ రాయితీలను అందించడంలో చైనా అగ్రస్థానంలో ఉంది. భారతదేశం మాత్రం వ్యవసాయ మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు రైతులను వదిలేసింది. కొన్ని అధ్యాయనాలు చెబుతున్నట్లుగా భారతీయ రైతులు అభివృద్ధినిచ్చెనలో అట్టడుగున ఉండటమే కాకుండా దాదాపు పాతికేళ్లగా యేటా నష్టాలను చవిచూస్తున్నారు. శాశ్వత పేదరికం నుండి రైతులను బయటపడేయడానికి ఏకైక ఆమోదయోగ్యమైనమార్గం వ్యవసాయ ధరలకు హామీ ఇవ్వడం కోసం ఒక చట్టబద్ధత అయిన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం కనీస మద్దతు ధర ఎంఎస్‌పికి హామీ ఇచ్చే చట్టం మార్కెట్లను అస్తవ్యస్తం చేస్తుందని ఎన్డీయే ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం సుప్రీంకోర్టు చేసింది. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టబద్ధత చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేదని తెలుస్తున్నది. 1991లో నూతన ఆర్థిక విధానాన్ని చేపట్టిన తర్వాత వ్యవసాయ రంగం నుండి శ్రామికులు పారిశ్రామిక రంగానికి బదలీ అవుతారని భావించడం జరిగింది. అలాగే గ్లోబలైజేషన్ వలన వ్యవసాయ ఉత్పత్తులు విదేశీ మార్కెట్లోకి వెళ్లడం వలన రైతులు లాభపడతారని భావించడం జరిగింది. 30 సంవత్సరాలు గడిచిపోయాయి. ప్రపంచ



వాణిజ్య సంస్థ ఒప్పందాల ప్రకారం మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుతున్నది. ఎటు చూసినా సరళీకృత ఆర్థిక విధానాల వలన మార్కెట్ శక్తులు మాత్రమే లాభపడుతున్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని చట్టబద్ధత కల్పించాలని రైతులు అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ససేమిరా ఒప్పుకోవడం లేదు. కనీస మద్దతు ధర చట్టబద్ధత కోసం ఎంతోమంది రైతులు ప్రాణ త్యాగం కూడా చేశారు. గత మూడు దశాబ్దాలలో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యచేసుకోవడం ఎవరిపాపం? ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ బయటకు రావాలని పెట్టుబడిదారీ దేశాలతో స్వేచ్ఛ, వాణిజ్య ఒప్పందాలనురద్దు చేయాలని రైతులు ఉద్యమ బాట పట్టినారు. ఎంతసేపు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని మార్కెట్ శక్తుల ఆధీనంలో రైతులను ఉంచేందుకు ప్రయత్నించడం వలన అన్నదాతకు ఆత్మహత్య అనివార్యమైనది. ఇలాగైతే భవిష్యత్తులో ఆహార కొరత తప్పదు. ఐక్యరాజ్యసమితి మొదలుకొని ప్రపంచ వాణిజ్య సంస్థ వరకు అంతర్జాతీయ సంస్థలన్నీ పెట్టుబడిదారీ దేశాల ఆధిపత్యంలో ఉన్నందు వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో అనేక రంగాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయి. జీవనోపాధి కోసం ఏదైనా పనిని ఎంచుకున్నా ఏ రంగం వారైనా పనికి తగ్గ ఫలితం అందాలని కోరుకుంటారు. పరిశ్రమల యజమానులు అన్నీ ఖర్చులను లెక్కించి ఉత్పత్తి చేసిన సరుకులు ధరలు నిర్ణయించి మార్కెట్‌కు సరఫరా చేస్తారు. వ్యాపారులు కూడా తాము పెట్టిన పెట్టుబడిపై లాభం రావాలని కోరుకుంటారు. కానీ రైతులు పండించే పంటలకు ఇతర గ్రామీణ ప్రజలు అందించే కూరగాయలు, పండ్లు, పాలు గుడ్లు, మాంసం చేపలు వంటి ఉత్పత్తులకు ఆదివాసీలు సేకరించి అటవీ ఉత్పత్తులకు మాత్రం లాభం రాకపోగా నష్టపోతున్న స్థితి మనదేశంలో మాత్రమే ఉంది. గ్రామీణ ప్రజల అసంఘటితంగా ఉండడం బేరమాడే శక్తి లేకపోవడం ఇందుకు కొంత కారణమైన, రాజ్యాంగపరంగా బాధ్యత ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న తప్పుడు విధానాలు వ్యవసాయ కుటుంబాల ఈ దుస్థితికి ప్రధాన కారణం. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు వ్యవసాయ కుటుంబాల సంక్షోభాన్ని లోతుగా అధ్యయనం చేసిన ఈ కమిషన్ 2006లో ఇచ్చిన నివేదికలో అనేక అంశాలు ఉన్నాయి. రైతులు పండించే పంటల సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50శాతం లాభం కలిపి కనీస మద్దతుధరలను ప్రకటించాలని సిఫార్సు మాత్రమే రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని 2012లో గుజరాత్‌ముఖ్యమంత్రి మోడీ అప్పటి యూపిఏ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని కూడా 2014ఎన్నికల సందర్భంగా ఆపార్టీ హామీ ఇచ్చింది. కానీ కేంద్రప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల రైతులు లక్షల కోట్లరూపాయలు నష్టపోతూనే ఉన్నారు. ఫలితంగా భారత్ రైతులు కడుపేదరికంలో ఉన్నారు. ●

# నవ్యాంధ్రలో ప్రాభవం కోల్పోతున్న బిసిలు!

కైలసాని శివప్రసాద్

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బిసిల పరిస్థితి నానాటికీ దిగజారిపోతుండడం బాధాకరం. రాజకీయ పార్టీలన్నీ బిసిలను ఓటర్లుగానే చూస్తున్నట్లు ప్రస్తుతం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారి పరిస్థితి చూస్తే సామాన్య మానవునికి సైతం అర్థమవుతుంది. అందులో బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం పార్టీకి మినహాయింపు లేదనేది నిర్వివాదాంశం. తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన నాటి నుంచి నేటివరకు గత నలభై రెండు సంవత్సరాలుగా ఎన్నో వ్యయప్రయాసలకు లోనవుతూ కష్టనష్టాలకు వెరవకుండా బిసిలంతా మూకుమ్మడిగా సైకిల్ తొక్కుతున్న విషయం జగమెరిగిన సత్యం. నాటి నుంచి నేటి వరకు దేశ రాజకీయాలను శాసించే స్థాయికి తెలుగుదేశం పార్టీ చేరుకోవడం వెనుక ఉండే బలీయమైన శక్తి బిసిలే అని కచ్చితంగా చెప్పవచ్చు. అందువలనే తెలుగుదేశం పార్టీని బిసిల పార్టీగా సంబోధిస్తారు. అందుకు తగ్గట్టుగానే నందమూరి తారక రామారావు తన పాలనా సమయంలో బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా బలపడేందుకు అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టడం విశేషం. తెలుగుదేశం పార్టీ పగ్గాలు 1995లో నారా చంద్రబాబు నాయుడు చేపట్టారు. అప్పటి నుంచి కూడా బిసిలు గతంలో వలే తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారు. పర్యవసానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బిసిలు అప్పట్లో ఒక వెలుగు వెలిగారు. ఆ సమయంలో బిసిలు అన్ని విషయాలలో ముందువరుసలో ఉండేవారు. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పొంది సుమారు పది సంవత్సరాల పాటు అధికారానికి దూరంగా ఉండింది. ఆ సమయంలో జరిగిన 2004, 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గౌరవప్రదమైన ఓటింగ్ శాతం, శాసనసభా స్థానాలు సంపాదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలు అత్యధికంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడమే దానికి ప్రధాన కారణం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014లో రెండుగా విడిపోయింది. ఆ సమయంలో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరి గిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించి సంచలనం సృష్టించింది. బిసి డిక్లరేషన్‌తో పాటు చేనేత డిక్లరేషన్ కూడా టిడిపి ప్రకటించడం గొప్ప పరిణామం. రాష్ట్రంలో 52శాతం పైగా ఉన్న బిసిలు అందరూ ఏకతాటికి వచ్చి బిసి డిక్లరేషన్‌కు తద్వారా టిడిపికి తమ సంపూర్ణ మద్దతు తెలపడం గమనార్హం. పది సంవత్సరాల తరువాత గొప్ప మెజారిటీతో ఆ ఎన్నికల్లో విజయం సాధించి టిడిపి, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో బిసి డిక్లరేషన్, చేనేత డిక్లరేషన్ ద్వారాబిసిలకు శాసనసభ ఎన్నికల్లో 100 స్థానాలు కేటాయించడం, మహిళలకు చట్టసభల్లో కేంద్రప్రభుత్వం కల్పించే రిజర్వేషన్లలో 33 శాతం బిసి మహిళలకు కేటాయించేటట్లు కృషి చేయడం, స్థానిక సంస్థలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బిసిలకు 33శాతం కేటాయించడం, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, పాలక మండలిలలో బిసిలకు 33 శాతం కేటాయించడం, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ప్రత్యేక సదుపాయాలు కల్పించడం, బిసి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో పాటు కొత్త రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం, కులవృత్తుల వారిని ప్రోత్సహించి వారికి వృత్తి సముదాయాలు ఏర్పాటు చేయడం, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో బిసిలకు సబ్సిడీలు కల్పించడం, చేనేత బడ్జెట్ సంవత్సరానికి వెయ్యి కోట్ల వంతున అయిదు సంవత్సరాలకు అయిదు వేలకోట్లు కేటాయించి రుణాలు మాఫీ చేయడం, నేత కార్మికులకు ఉచిత బీమా కల్పించడం, వృద్ధ చేనేత కార్మికులకు ధర్మవరం, చీరాలలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయడం వంటి అనేక ప్రధాన హామీలు తెలుగుదేశం పార్టీ ఇచ్చింది. ఈ హామీల లో కేవలం ఒకటి, రెండు మాత్రమే అప్పట్లో తెలు గుదేశం పార్టీప్రభుత్వం అమలుచేసింది. మిగిలిన హామీలన్నీ టిడిపి ప్రభుత్వం అటకెక్కించడం శోచనీయం. కేంద్ర పరిధి లోని బిసిల అంశాలపై అప్పట్లో అనేక హామీలిచ్చిన టిడిపి, ఆ సమయంలో కేంద్రంలో భాగస్వామిగా ఉండికూడా ఆ హామీల అమలు కొరకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన జరగడం శక్తివంతమైన పాతతరం బిసి నాయకులు అనేక కారణాలతో పార్టీకి దూరమవడంతో ఇటువంటి హామీల గురించి, బిసిల సమస్యల గురించి అధిష్టానంపై ఒత్తిడి తెచ్చే వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులే ప్రస్తు తం పార్టీలో కరువయ్యారు. ఒకరిద్దరు పాతతరం నాయకులు పార్టీలోఉన్నా వారు బిసిలసమస్యల పరిష్కా రానికి నామమాత్రంగానైనా కృషి చేయడం లేదు. వారంతా బిసి కార్డుతో పదవులు పొందుతూ వారికి, వారి కుటుంబ సభ్యులకు, వారి బంధువులకు పదవులు పొందేందుకే కృషి చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ పాతతరం నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు మాత్రమే పదవులు, ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తూ కొత్త తరం బిసినాయకులను తయారు చేయడం స్పష్టంగా కనిపిస్తుంది. ఒకరిద్దరు బిసి నాయకులు కొత్తగా పార్టీలో తెరపైకి వచ్చినావారు ఆర్థికంగా బలీయమైన వ్యాపారవేత్తలు కావడంతో వారు కులవృత్తులు చేసుకునే బిసిలకు ఏమాత్రం న్యాయం చేయలేకున్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజ్యసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవులలో బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. అదే సమయంలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు ఇవ్వకుండా మునుపటి బిసికార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి కులవృత్తుల వారిని అనేక ఇబ్బందులకు గురిచేశారనే అపవాదు జగన్ మూటగట్టుకు న్నారు. స్థానిక సంస్థలలో కూడా బిసిల రిజర్వేషన్లకు జగన్ కోత కోసారనే వార్తలుబలంగా వ్యాపించాయి. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపిల కూటమి అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించి రాష్ట్రంలో తిరిగి అధికారం పొందింది. పార్టీ ప్రారంభంనుంచి గత నాలుగు దశాబ్దాలుగా నిరంత రాయంగా పార్టీజెండా మోస్తున్న వెనుకబడిన తరగతుల వారిజీవన ప్రమాణాలు పెంచడంతోపాటు వారిని రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలపడేటట్లు చేయవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ అధినేతపై ఉంది. కనుక నారాచంద్రబాబునాయుడు ఇప్పుడైనా గతంలో తాము ఇచ్చిన హామీల అమలుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర పరిధిలోని బిసిలకు సంబంధించిన అంశాలను నెరవేర్చేందుకు కృషి చేసి వెనుకబడిన కులాల జీవితాలలో వెలుగులు నింపాలి. ●

# ప్రజావాక్కు



## జగన్ వ్యాఖ్యలు సరికాదు!

కడుపు మండిన తన అభిమానులే తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేశారంటూ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్.జగన్‌బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం హింసను సమర్థించడం, ప్రోత్సహించడమే. కొద్దికాలం క్రితం ఎన్నికల రోజుమాచర్లలో తన పార్టీనేత ఈవిఎంలను ధ్వంసం చేయడాన్ని కూడా జగన్ సమర్థించారు. ఇక నేతలే ఇలా హింసను సమర్థిస్తూపోతే చట్టాలను ఎవరు గౌరవిస్తారు? ఈ పోకడలు ప్రజాస్వామ్య వ్యవస్థలపై బాహాట దాడిగా భావించాలి. బెయిల్ మీద ఉన్న వ్యక్తి సమాజంలో ఇలా హింసనుప్రోత్సహించడం మేధావులు ఖండించకపోవడం దురదృష్టకరం. ఈ విషయంలో పాలకులు ఉదాసీనంగా ఉండటం కూడాప్రజాస్వామ్య విలువలను విస్మరించడమే అవుతుంది. ఈ పోకడలపై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే అది పాలకుల అసమర్థతగా భావించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

అనేక గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారి వాహన దారులుప్రమాదాల బారినపడే విధంగా ఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలోప్రయాణించే వారికిప్రమాదాలుజరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామ ప్రజలు నిత్యం అనేకపనుల కోసంరోజూ ఈరోడ్లపై ప్రయాణించాల్సిఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగుచేయాలి లేదా కనీస ప్యాచ్‌వర్క్ చేయాలి.

-టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## ఫీజులపై నియంత్రణ ఏది?

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నాయి. ప్లేక్లాస్‌నుంచి అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నారు. రవాణా, పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టు, టైల పేరిట భారీగా నగదు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశపడుతున్న తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. డిమాండ్‌ను బట్టి యేటా ఇష్టారీతిన 20 శాతం వరకు ఫీజులను పెంచేస్తున్నారు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మనిషి మనసంతా స్వార్థమే!

పుణ్యమంతా నాకే దక్కాలి. పక్కవాడికి దక్కకూడదని భక్తిలో కూడాస్వార్థమే. ఆడంబరమైన అలంకారాలు, ఘనమైన పూజా ద్రవ్యాలు, స్వార్థపూరితమైన కోరికలే నేడు భగవంతుని అర్చనలో ప్రధాన పాత్రపోషిస్తున్నాయి. ఉదయం వికసించి సాయంత్రానికి వాడిపోయే రంగురంగుల పువ్వులను సమర్పిస్తారు. కాని స్వామిపట్ల శ్రద్ధ, ఏకాగ్రత అనేపుష్పాలను సమర్పించలేకపోతున్నారు. చిత్తశుద్ధిలేని పూజలు వ్యర్థమని తెలిసినా పెడచెవిన పెడుతున్నారు. ఒక్క తులసి దళాన్ని భక్తితో సమర్పించి పతిని దక్కించుకొన్న రుక్మిణీదేవి కథను భక్తులు జ్ఞప్తికి తెచ్చుకోవాలి. భక్తితో కూడిన ప్రేమ జీవితానికి నిండుదనాన్ని ఇస్తుంది. దైవానికి నిత్యం హృదయ కుసుమాన్ని సమర్పించాలి. నిస్వార్థ చింతనతో పూజించాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నాణ్యతలేని విద్యాప్రమాణాలు

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి వీసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్‌విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్లలో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో 9210 బోధన సిబ్బందిని ఈ వారంలో నియమించనున్నది. నియామకాలలో వికలాంగులు కోరుకున్న ప్రాంతాలకు ప్రాధాన్యత కల్పించాలి. 2016 వికలాంగుల చట్టం ప్రకారం ప్రాధాన్యత కల్పించాలి. రవాణా సౌకర్యం, వైద్యం, నివాస సౌకర్యం, పిల్లల చదువుల విషయంలో వికలాంగులకు గురుకులాలలో కోరుకున్న ప్రాంతాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి. ఆ తర్వాత మహిళలకు ఇతరులకు అవకాశం కల్పించాలి.

-ఆర్. రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ



**రాంచి, సెప్టెంబరు 15:** వందేభారత్‌రైళ్లనుప్రధాని నరేంద్రమోడీ ఆదివారం వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లు టాటానగర్ పాట్నా, బ్రహ్మాపూర్ టాటానగర్, రూర్కెలా హౌరా, దేవ్‌ఘర్ వారణాసి, భాగల్పూర్ హౌరా, గయా హౌరా వంటి ఆరు కొత్తమార్గాల్లో ప్రయాణీకులకు సేవలు అందిస్తాయి. ఈ వందేభారత్‌రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతోప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వశాఖ తెలిపింది. 24 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ఇవి ప్రయాణీకులకు సేవలందిస్తున్నాయని తెలిపింది. ఈక్రమంలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపనచేసి జాతికి అంకితంచేసారు. జార్ఖండ్‌లోని టాటా నగర్‌లో 20వేల మంది ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ లబ్దిదారులకు 660 కోట్లు మంజూరుచేస్తున్నట్లుప్రకటించారు. కొత్తరైళ్లు అందుబాటులోకి రావడంతోప్రయాణీకులు జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్, బైద్యనాథ్‌ధామ్, యుపిలోని వార ణాసి, కాశీ విశ్వ నాథ్ ఆలయం, కాళీ ఘాట్, బెం గాల్ లోని బేలూర్ మఠం పుణ్యక్షేత్రా లకు సులువుగా ప్రయాణించవచ్చని రైల్వే మంత్రి తెలిపారు. అలాగే ధన్‌బాద్‌లోని బొగ్గు, గనులపరిశ్రమలు, కోల్‌కత్తాలోని జూట్‌పరిశ్రమలు, దుర్గాపూర్‌లో ఇనుము ఉక్కు అనుబంధ రంగాలకు ఇవి ప్రోత్సా హకరంగా ఉంటాయన్నారు. ఈ రైళ్లను ప్రారంభించడానికి మోడీ జార్ఖండ్‌కువెళ్లాల్సి ఉంది. కానీ ప్రతికూల వాతావరణపరిస్థితుల కారణంగా ప్రయాణం రద్దుచేసుకోవడంతో ఈకార్యక్రమం వర్చువల్‌గా ప్రారంభించారు. కొత్తరైళ్లలో తెలుగురాష్ట్రాలకు కూడా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈనెల 16న అహ్మదాబాద్‌నుంచి ప్రధానిమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు. రెండురైళ్లలో ఒకటి తెలంగాణ లోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్, మరోటి ఎపిలోని విశాఖపట్టణం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌మధ్య రాకపోకలు సాగిస్తాయి.



# మహిళా న్యాయమూర్తులు కఠినంగా వ్యవహరించాలి

## రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** మహిళా న్యాయ మూర్తులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణచేసిన జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. మహిళా న్యాయమూర్తులు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడిం చారు. కుటుంబ న్యాయస్థానాలకు, శిశుసం క్షేమం మొదలైన వాటికి మహిళా న్యాయ మూర్తులే ఎందుకు నడపాలని ఆమె ప్రశ్నిం చారు. అన్ని విభాగాల్లో వారు కొనసాటేటట్లు చూసుకోవాలన్నారు. బెంచ్ ఏర్పాటులో లింగ వివక్ష హేయమైనదని అన్నారు. తొలితరం న్యాయమూర్తులకు కార్యాలయాలు, వనరులు మౌలిక వసతులు సైతం లేక ఎన్నో ఇబ్బం దులను ఎదుర్కొన్నారన్నారు. ఒక మహిళ న్యాయవాద వృత్తిని ఎంచుకోవడమే సవాళ్లతో కూడిన పనిగా జస్టిస్ హిమాకోహ్లీ అన్నారు. జ్యుడిషియల్ ఆఫీసర్‌గా బెంచ్‌కు వెళ్లడం సుల భమేనని కానీ బార్‌నుంచి బెంచ్‌కి వెళ్లడం కష్టమ న్నారు. తన న్యాయవాద వృత్తిలో తోటి ఉద్యో గులతో ఎప్పుడూ ఇబ్బంది రాలేదన్నారు. న్యాయమూర్తులు మనస్సాక్షిని మాత్రమే విం టారని ప్రజలు సర్వోన్నత న్యాయస్థానంపై నమ్మకం ఉంచాలని కోరారు. వర్చువల్ హియ రింగ్ ద్వారా కేసులు వినడంతో న్యాయం నేరు గా సామాన్యులకు చేరుతుందని ఈసందర్భంగా ఆమె ప్రశంసించారు. ఇక జస్టిస్ హిమా కోహ్లీ ఢిల్లీ హైకోర్టులో తొలి మహిళా న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. సుప్రీంకోర్టులో తొమ్మి దవ మహిళా న్యాయమూర్తిగా కొనసాగారు. సెప్టెంబరు ఒకటవ తేదీ ఆమె పదవీ విరమణ చేసారు.



# చనిపోయిన అధికారికి ప్రధాని బందోబస్తు డ్యూటీ!

## ఒడిశాలో అధికారుల వింత నిర్వాకం

**భువనేశ్వర్, సెప్టెంబరు 15:** ఒడిశాలో ఒక పోలీస్ ఉన్నతాధికారి తీవ్ర అనారోగ్యంతో గత ఏడాదే కన్నుమూసారు. అయితే తాజాగా ప్రభుత్వం ఆయనకుఒక విధినిర్వ హణను అప్పగించింది. ప్రధాని పర్యటన సందర్భంగా జనాలను నియంత్రించేందుకు ఏర్పాటుచేసినఅ ధికారుల బృందంలో ఆయన పేరును చేర్చింది. ఒడిశా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల కాపీ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై ఒడిశా విపక్ష నేతలు మండిపడుతున్నారు. పాపం చనిపోయిన ఆకూడా సదరు అధికారిని ఈ డబుల్ ఇంజిన్ సర్కారు వదలడంలేదని బిజూ జనతాదళ్ సోషల్‌మీడియా హెడ్‌ప్ర కాశ్ మొహాపాత్ర వ్యంగ్యంగా ట్వీట్‌చేసారు. ఈనెల 17న ప్రధాని నరేంద్రమోడీ ఒడి శాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో క్రౌడ్‌మేనేజింగ్ కోసం ఒడిశా సర్కారు ఉన్న తాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. 50 మంది అధికారులకు ఒడిశా కంప్యూటర్ అప్లికేషన్ సెంటర్ ఒసిఎసిలో డ్యూటీవేసింది. ఇందులో ప్రభోద్ కుమార్ రౌత్ అనే ఓఎఎస్ అధికారిపేరు ఉండటం విమర్శలకు తావిచ్చింది. ఈప్రభోత్‌కుమార్ గత ఏడాది అనారోగ్యంతో చనిపోవడమే దీనికి కారణం. ఓ చనిపోయిన అధికారికి డ్యూటీ వేయడమేంటని ప్రతిపక్ష బిజూ జనతాదళ్‌నేతలు తీవ్రంగా విమర్శించారు. డబుల్ ఇంజిన్ గవర్నమెంట్‌లో అధికారులు చనిపోయినా కూడా డ్యూటీ చేయాల్సిందే అంటూ వ్యంగ్యంగా పోస్టులు పెడుతు న్నారు. ఒడిశా సర్కారు వెంటనే మేలుకుని తప్పు సరిచేసింది. ప్రభోద్‌కుమార్ స్థానం లో సుబ్రత్‌కుమార్ జెనా అనే అధికారి పేరును చేర్చి మరో ఉత్తర్వుల కాపీ విడు దల చేసింది.




# ప్రిన్సిపల్ డైరెక్షన్‌లోనే హత్యాచారం కేసులో పోలీస్ దర్యాప్తు

## కోర్టుకు నివేదించిన సిబిఐ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 15:** కోల్‌కత్తా హత్యాచారం కేసులో ఆర్జీకర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌తోపాటు తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టుచేసి ఆదివారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఘటన వెలుగుచూసిన అనంతరం ఇద్దరూ ఒకరి తో ఒకరు టచ్‌లో ఉన్నారని, ఈకేసులో ఎలా ముందుకెళ్లాలో మండల్‌కు సందీప్ సూచనలు చేసినట్లు కోర్టులో సిబిఐ తెలిపింది. ఆగస్టు 9 ఉదయం పదిగంటలప్రాంతంలో వైద్యురాలి మృతిగురించి పోలీస్ అధికారికి సమాచారం అందింది. అయితే రాత్రి 11 గంటలసమయంలో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ఘోష్ మండల్‌లు కలిసి నేరాన్ని తక్కువచేసి చూపడంతోపాటు దాన్ని కప్పిపుచ్చేందుకు యత్నించారు. హత్యాచారం కేసు కాబట్టి దీన్ని పోలీసులు సుమోటోగా పరిగణించాల్సి ఉందని కోర్టులో సిబిఐ తెలిపింది. ఇద్దరినీ మూడు రోజులు పోలీసు కస్టడీకి కోరతామని అధికారి ఒకరు తెలిపారు. ఆర్థిక అవకతవకలపై ఇప్పటికే సందీప్ ఘోష్‌ను సిబిఐ అరెస్టుచేసింది. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా సాక్ష్యాలను తారుమారు చేసారన్నఅభియోగాలు ఆయనపై నమోద య్యాయి. హత్యాచార ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం విచారణలో సరైన సమాధానాలు చెప్పకపోవడం వంటి కార ణాలతో మండల్‌ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈకేసులో ఇప్పటి వరకూ ప్రధాన నిందితుడు సంజయ్‌తోపాటు ప్రిన్సిపల్, ఎస్‌హెచ్‌ఒలు ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది.

# భార్యకు సిఎం కుర్చీకోసమే కేజ్రీవాల్ డ్రామా..

## బిజెపి నేతలు మంజీందర్‌సింగ్ షిర్సా, ప్రదీప్‌భండారీల ధ్వజం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రెండురోజుల్లో సీఎం పదవికి రాజీనామాచేస్తానని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రకటించడంపై భారతీయ జనతాపార్టీ స్పందించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కారణంగా కేజ్రీవాల్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని, తన భార్య సునీతా కేజ్రీవాల్‌ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టేందుకే కేజ్రీవాల్ ఈ డ్రామాలు ఆడుతున్నారని బిజెపి నాయకుడు మంజీందర్‌సింగ్ షిర్సా అన్నారు. పార్టీనేతలను ఒప్పించేందుకు కేజ్రీవాల్ రెండు రోజులు సమయం అడిగారని మంజీందర్ అన్నారు. ఇవన్నీ కేజ్రీవాల్‌డ్రామాలేనన్నారు. రెండురోజుల తర్వాత రాజీనామాచేసి ప్రజల తీర్పురాగానే మళ్లీ సీఎం అవుతానని అరవింద్ కేజ్రీవాల్ చేసిన ప్రకటన త్యాగం కాదని, సీఎం స్థానంలో ఎటువంటి అధికారికఫైళ్లపై సంతకాలుచేయకూడదని సుప్రీం ఉత్తర్వుల్లో ఉందని అందుకే ఆయన రాజీనామాచేయాల్సి వస్తోందని ఎద్దేవాచేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ జైలు లేదా బెయిలు అని ప్రజల్లోకి వెళ్తే వారు మొత్తం అన్ని లోక్‌సభ స్థానాల్లో ఓడించి జైలుకు పంపించారని గుర్తు చేసారు. ఢిల్లీప్రజలకు తన అవినీతిగురించి తెలిసి పోయిందని గ్రహించిన కేజ్రీవాల్ ఇపుడు రాజీనామా స్టంట్లుచేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ఆయన పీఆర్ స్టంట్ చేస్తున్నారని అన్నారు. ఆప్ అంటేనే అవినీతి పార్టీ అని తేలిపోయిందని ఢిల్లీ ఎన్నికల్లో తనకు ఓట్లువేయరని తెలుసుకుని కేజ్రీవాల్ ఆయనస్థానంలో మరొకరిని కూర్చోబెట్టి తెరవెనుక పాలనకు కసరత్తులుచేస్తున్నారని ప్రదీప్ మండిపడ్డారు. ఆప్‌సీనియర్ నాయకుడు రాఘవ్‌చద్దా స్పందిస్తూ కేజ్రీవాల్ తన నిజాయితీని నిరూపించుకోడానికి అగ్నిపరీక్షను ఎదుర్కొనేందుకు సిద్ధం అయ్యారని అన్నారు. ఢిల్లీప్రజలు ఆప్‌కు ఓటువేసి ఆయనలోని నిజాయితీని రుజువుచేస్తారని ఆయన ఆకాంక్షించారు.

# సెక్యూరిటీని దాటుకుని సిఎం సిద్దరామయ్యను కలిసేందుకు యువకుడి యత్నం

## వెంటనే అప్రమత్తం అయి పోలీసులకు అప్పగించిన భద్రతాధికారులు



**బెంగళూరు, సెప్టెంబరు 15:** అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎంవద్దకు గ్యాలరీలోనుంచి ఒక యువకుడు దూసుకురావడాన్ని గమనించిన సీఎం సెక్యూరిటీ వెంటనే అప్రమత్తం అయి ఆ యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ముఖ్యమంత్రిని కలుస్తాడని భావిస్తున్న తరుణంలోనే హటాత్తుగా పోలీసులు లంఘించి పట్టుకున్నారు. కనక్‌పుర ప్రాంతంలోని తాల్గత్‌పురా ప్రాంతానికి చెందిన మహాదేవగా పోలీసులు గుర్తించారు. సిద్ధరామయ్యకు విపరీతమైన అభిమాని అని, తన అభిమాననాయకుడికి ఒక శాలువాను బహూకరించేందుకు తాను స్వయంగా ఇవ్వాలన్న ఆశతో ఈ దుందుడుకు చర్యకు పాల్పడినట్లు తేలింది. పోలీసులు మహదేవను కస్టడీలోకి తీసుకుని ఆతని వివరాలను ఆరాతీస్తున్నారు. ఇదే వేదికపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని, కానీ నేటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. అందరం సమిష్టిగా కలిసి కర్ణాటక ఒక శాంతియుత రాష్ట్రంగా దేశప్రజలు భావించేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 31 జిల్లాలను కలుపుతూ 2500 కిలోమీటర్ల పొడవైన మానవహారం నిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పొడవైన మానవహారంగా గుర్తింపువచ్చింది. ఈ మానవహారం సమానత్వం, సమైక్యత, సోదరసమానత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి ప్రకటించారు. విధాన సౌధ ఎదుట ముఖ్యమంత్రి సిద్దరామయ్యతోపాటు సీనియర్ మంత్రులు కూడా ఈ మానవహారంలో పాల్గొన్నారు.



# పూంఛ్ జిల్లాలో టాప్ కమాండర్‌ను చుట్టుముట్టిన కమాండోలు

**జమ్ము, సెప్టెంబరు 15:** జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున భద్రతా దళాలు ఒక టెర్రర్‌గ్రూప్ టాప్ కమాండర్‌ను చుట్టుముట్టాయి. ఆతడితోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు తెలుస్తోంది. తొలుత ఉగ్రవాదులు ఇక్కడే నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. మెందహార్‌లోని పథనాతీర్‌వద్దభద్రతా దళాలపై కాల్పులు మొదలుపెట్టారు. ముగ్గురు ఉగ్రవాదులను బారాముల్లాలో మట్టుబెట్టిన మర్నాడే ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ ముందురోజు జమ్ముకాశ్మీర్ పర్యటన క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇద్దరు, శనివారం ముగ్గురు కరుడుగట్టిన ఉగ్రవాదులు హతమయ్యారు. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు కూడా అమరులయ్యారు. కిష్త్‌వాడ్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో ఉగ్రవాద వ్యతిరేకాపరేషన్లను మరింతపెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి.

# అధికారంలోకి వచ్చిన గంటలోపే మద్య నిషేధాన్ని ఎత్తేస్తాం

## జన్‌సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్



**పాట్నా,సెప్టెంబరు 15:** బీహార్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే మద్యనిషేధాన్ని రద్దుచేస్తామని జన్‌సురాజ్ పార్టీ చీఫ్‌ప్రశాంత్‌కిశోర్ హామీ ఇచ్చారు. అక్టోబరు రెండున తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లు వివరిస్తూ ఈ అంశం ప్రకటించారు. జన్‌సురాజ్‌ప్రభుత్వం ఏర్పడితే అధికారంలోకి వచ్చిన గంటలోపే బీహార్‌లో ఉన్న మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామని ఇందుకోసం రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్ రాష్ట్రంలో చేపట్టినయాత్రపై మాట్లాడుతూ కనీసం ఆతడు ఇప్పటికైనా ఇంటినుంచి బయటకు వచ్చిప్రజల మధ్యకు వెళ్లడం మంచి పరిణామమే అని అన్నారు. ఈనేపథ్యంలోఎ న్డీయేలోచేరినందుకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తనకు చేతులు జోడించి క్షమాపణలు చెప్పారని, ఇటీవల తేజస్విచేసిన వ్యాఖ్యలపై స్పందించారు. వారిద్దరివల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ప్రయోజనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. బీహార్‌ప్రజలు 30 ఏళ్లుగా వారిని భరిస్తున్నారని అన్నారు. ఇకనైనా వారు బీహార్‌ను విడిచిపెట్టాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. బీహార్‌లో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉన్నా కూడా అభివృద్ధి సూచీల్లో వెనకబడి ఉందని తేజస్వి చేసిన వ్యాఖ్యలను దుయ్యబట్టారు. ఆయన రాజకీయ నాయకుడు కావడానికి ఏకైక కారణం మాజీ సీఎం లాలూప్రసాద్‌కుమారుడు కావడమేనని అన్నారు. బీహార్‌లో మద్యం వినియోగం విక్రయాలపై 2016 ఏప్రిల్‌లోనే పూర్తిగా నిషేధం విధించారు. అప్పటినుంచి కొన్ని ప్రాంతాల్లో కల్తీమద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లోనే అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. దీనితో మద్యపాన నిషేధం ఎత్తేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

# 17న మోడీ 3.0శతదినోత్సవం

## అదేరోజు ప్రధాని పుట్టిన రోజు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తికావస్తోంది. సెప్టెంబరు 17 నాటికి ప్రధానిగా నరేంద్రమోడీ పాలన పగ్గాలుచేపట్టి వందరోజులవుతుంది. అదేరోజు మోడీ జన్మదినం కూడా కావడం విశేషం. రాజకీయ పరిణామాలు వివిధ పార్టీలు కూటమిలోభాగమైనా అన్ని పార్టీలను సమన్వయం చేసుకుంటూ మోడీ 3.0 ప్రభుత్వం ముందుకుపోతోంది. ఈ నేపథ్యంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీ ప్రభుత్వం కీలకనిర్ణయాలు తీసుకుంది. మూడు లక్షలకోట్ల విలువైనప్రాజెక్టులకు కేంద్రం అనుమతులిచ్చింది. ఉద్యోగ కల్పనకోసం రూ.11.11 లక్షలకోట్లు వ్యయంచేసింది. వ్యవసాయ రంగానికి పెద్దపీటవేస్తూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధికి 17వ విడతగా రూ.20వేల కోట్ల మొత్తాన్ని 9.3కోట్లమంది రైతులకు విడుదల చేసింది. ఇప్పటివరకూ 12.33 కోట్ల మంది రైతులకు మూడు లక్షలకోట్లరూపాయల ఆర్థికసాయం అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ పెట్టుబడులకోసం సుమారు 12కోట్లమంది రైతుల ఖాతాల్లోరూ.2 లక్షలకోట్లు జమచేసింది. ఎపిలోని పోలవరం ప్రాజెక్టుకు రూ.12,100 కోట్లు కేటాయించింది. డిజిటల్ అగ్రికల్చర్‌కి సంబంధించిన ఏడు పథకాలకు రూ.14,200కోట్లు మంజూరు చేసింది.అంతరిక్షరంగంలో స్టార్టప్‌లకోసం రూ.1000 కోట్లతో వెంచర్‌కేపిటల్ ఫండ్ ఏర్పాటు వీటిలోభాగమే. ఇన్నోవేషన్‌రంగంలో స్టార్టప్‌లకు విరివిగా అనుమతులిచ్చింది. వచ్చే ఐదేళ్లలో 41 మిలియన్లమంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనకోసం పిఎం ప్యాకేజికింద రూ.2 లక్షల కోట్లు కేటాయించింది.మహిళా సాధికారతకు మోడీ 3.0 ప్రభుత్వం ప్రాధాన్యతను పెంచింది. మహిళల ఉపాధికోంస కోటిమందికిపైగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఏడాదికి సుమారు లక్షసంపాదిస్తున్నారు. చిన్నతరహా వ్యాపారాల కోసం ఇచ్చే ముద్రలోన్ పరిమితిని రూ.10 లక్షలనుంచి రూ.20 లక్షలకు పెంచింది. గిరిజన గ్రామాల అభివృద్దే ధ్యేయంగా 63 వేల గిరిజన గ్రామాలను అభివృద్ధిచేసేందుకు కేంద్రం నడుం బిగించింది. తద్వారా ఐదుకోట్లమంది ఆదివాసీల ఆర్థికస్థితిని మెరుగుపరిచేందుకు ముందుకు వచ్చింది. 75వేల వైద్యసీట్లు అదనంగా తెచ్చింది. పూర్వోదయ పథకం కింద బీహార్, ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధికి నిర్ణయిం చింది. అర్బన్ ఫ్లడ్‌మేనేజ్‌మెంట్, గేసియల్ లేక్ ఔట్ బంస్ట్‌ఫ్లడ్‌రిస్క్ మిటిగేషన్‌ప్రాజెక్టులకు రూ.63560 కోట్లు కేటాయించింది. లడక్‌లో ఐదు కొత్తజిలాలను ఏర్పాటుచేసింది. లేహ్, కార్గిల్‌తోకలిసి ఇపుడు మొత్తం ఏడు జిల్లాలున్నాయి. 35 ఏళ్ల సంఘర్షణకు తెరదించుతూ ఈనెల 4న త్రిపురలోని ఎన్‌ఎల్‌ఎఫ్‌టి, ఎటిటిఎఫ్‌తో ఒప్పందం చేసుకుంది. దీనితో 328 మంది సాయుధ కార్యకర్తలు హింసను విడిచి జనజీవన స్రవంతిలో కలిసారు.

# హైతీలో పేలిన పెట్రోల్ ట్యాంకర్


## 25 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు

**పోర్ట్ ఒ ప్రిన్స్, సెప్టెంబరు 15:** హైతీలో ఇంధన ట్యాంకర్ పేలడంతో 25 మంది మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. శనివారం ఉదయం ఈ ఘటన జరిగినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. పెట్రోల్ ట్యాంకర్ అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. హైతీ తాత్కాలిక ప్రధాని గ్యారీ కొనిల్ ఘటనాస్థలిని సందర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 'ఇది భయంకరమైన ఘటన. ఘటనలో తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలను రక్షించడానికి అత్యవసర బృందాలు పనిచేస్తున్నాయి' అని పేర్కొన్నారు. హైతీ రాజధాని పోర్ట్ ఒ ప్రిన్స్ ప్రస్తుతం క్రిమినల్ గ్యాంగుల అదుపులో ఉన్న విషయం తెలిసిందే. ముఠాల వ్యాప్తితో దేశంలో స్థానికులు ఇళ్లను వదిలి వెళ్లిపోవడంతోపాటు ఆకలి సంక్షోభం, లైంగిక హింస వంటివి పెరిగిపోయాయి. దేశంలో ప్రస్తుతం అత్యవసర పరిస్థితి అమలులో ఉంది. సాయుధ బలగాల ఒత్తిడితో దేశ ప్రధాని అరియల్ హెన్రీ రాజీనామా చేయడంతో గ్యారీ కొనల్ తాత్కాలిక ప్రధానిగా ఉన్నారు.



# వెనెజులా సర్కారు అస్థిరతకు కుట్ర..

## ఆరుగురు విదేశీయుల అరెస్టు



**కారకస్, సెప్టెంబరు 15:** దక్షిణ అమెరికా దేశం వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను హతమార్చి.. ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కుట్ర పన్నారనే అనుమానంతో ఆరుగురు విదేశీయులను అదుపులోకి తీకున్నట్లు ఆ దేశాధికారులు తెలిపారు. నిందితుల్లో ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు స్పెయిన్ వాసులు, ఒక చెక్ పౌరుడు ఉన్నట్లు వెల్లడించారు. 'దేశంలో హింసాత్మక చర్యలకు కుట్ర జరిగింది. అధ్యక్షుడిని హతమార్చి ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు విపక్షాలు ఆపరేషన్ నిర్వహించాయి. కుట్రకు పాల్పడిన ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు స్పెయిన్ వాసులు, ఒక చెక్ పౌరుడిని అదుపులోకి తీసుకున్నాం. కుట్రలో భాగంగా వారు ఇప్పటికే కిరాయి సైనికులకు సంప్రదించారు. అమెరికాకు చెందిన సిఐఎ, స్పెయిన్‌లోని సిఎన్ఐ కనుసన్నల్లో ఇది జరిగింది. నిందితుల వద్ద నుంచి యుఎస్‌కు చెందిన 400కుపైగా రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నాం' అని వెనెజువెలా అంతర్గత మంత్రి డియోస్డాడో కాబెల్లో పేర్కొన్నారు. నిందితులకు వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోందని ఆరోపించారు.

జూలై 28న జరిగిన వెనెజువెలా అధ్యక్ష ఎన్నికల్లో 51.20 శాతం ఓట్లతో నికోలస్ మదురో విజయం సాధించారు. ఆయన ప్రధాన ప్రత్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌కు 44.02 శాతం లభించాయి. అయితే దేశవ్యాప్తంగా ఉన్న 30 వేల పోలింగ్ కేంద్రాల వారీగా ఫలితాలను అధికారులు నాడు వెంటనే ప్రకటించకపోవడంతో భారీగా అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు ఆరోపించాయి. వీటిని అమెరికా, చిలీ, అర్జెంటీనా సహా పలుదేశాలు సమర్థించగా, రష్యా, చైనాలు తోసిపుచ్చాయి. దీంతో ఫలి తాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. మదురో పదవి నుంచి తప్పుకుని, గొంజాలెజ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఆందోళనలు నిర్వహించారు.


# సంపద సృష్టిపైనే ఎంతో కృషిచేశా: మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్



**వాషింగ్టన్,సెప్టెంబరు 15:** ప్రపంచంలోని అత్యంత సంపన్నుల్లో ఒకరైన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ తన కంపెనీ విజయరహస్యం వెల్లడించారు. ఒక ఆంగ్ల టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన రహస్యాలు వెల్లడించారు. కళాశాల విద్యనుమధ్యలోనే ఆపేసినట్లు బిల్‌గేట్స్ తెలిపారు. ప్రతి ఇంట్లో డెస్క్‌పై పర్సనల్ కంప్యూటర్ ఉండాలన్న ధృక్పథంతోనే మైక్రోసాఫ్ట్‌ను ప్రారంభించి విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. హార్వర్డ్‌యూనివర్సిటీని వీడినపుడు బిలియనీర్ అవుతానని ఊహించలేదన్నారు. ఆయన చెప్పారు. డబ్బు, కీర్తికంటే గొప్ప ఉత్పత్తిని సృష్టించడంపై తనదృష్టి ఉండేదన్నారు. సాఫ్ట్‌వేర్‌పై నిబద్ధత కంప్యూటింగ్‌లు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచన బిల్‌గేట్స్ ఆలోచన ఫలించిందని అన్నారు. కళాశాల విద్యను మధ్యలోనే నిలిపివేసి విజయవంతమైన వ్యాపారవేత్తల్లో బిల్‌గేట్స్ కూడా ఉన్నారు. ఈజాబితాలో గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ అధినేత స్టీవ్‌జాబ్స్, మెటా అధినేత మార్క్ జుకర్‌బెర్గ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌లు కూడా ఉన్నారు. వీరంతా సాఫ్ట్‌వేర్ రంగంలోనిబద్ధతతో పనిచేసారు. కంప్యూటింగ్ అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ దిశగా చాలావరకూ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. బిల్‌గేట్స్ స్నేహితుడు పాల్‌అలెన్‌తోకలిసి 1970లో కంప్యూటర్‌లను యూజర్ ఫ్రెండ్లీగా సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేసారు. గేట్స్, అలెన్ తరచూ దీనిపై అధ్యయనంచేస్తారు.మైక్రోసాఫ్ట్ ప్రస్తుత మార్కెట్ విలువలు సుమారు మూడు లక్షలకోట్ల డాలర్లుగా ఉంది.

# మయన్మార్‌ను ముంచెత్తిన వరదలు..74కు పెరిగిన మృతుల సంఖ్య

**నైపిడావ్, సెప్టెంబరు 15:** మయన్మార్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. టైఫూన్ యాగీ తుపానుతో భారీ వరదలు పోటెత్తాయి. దీంతో మృతుల సంఖ్య 74కు చేరింది. వరదలకు లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. రాజధాని



నేపిడావ్ ప్రాంతం వరదలకు తీవ్రంగా ప్రభావితమైంది.

ఆపదలో ఉన్న తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి.



వరద బాధితుల కోసం రూ.రెండు కోట్లు విరాళం అందిస్తున్న కాంటినెంటల్ కాఫీ ప్రతినిధులు

## వరద బాధితులకుకోసం పలువురు విరాళాలు అందజేత

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాదితుల కోసం పలువురు దాతలు సీఎం వరద సహాయక నిధికి భారీగా విరాళాలు అందించారు. సీఎం చంద్రబాబును హైదరాబాద్ లో ఆదివారం కలిసి సీఎం సహాయ నిదికి చెక్కులు అందించారు. వీరికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపి, అభినందించారు. విరాళాలు అందించిన వారిలో జివేకే ఫౌండేషన్ చైర్మన్ జీవేకే రెడ్డి, జీవీ సంజయ్ రెడ్డి రూ.5 కోట్లు. కాంటినెంటల్ కాఫీ తరపున చల్లా శ్రీశాంత్ రూ.1 కోటి 11 లక్షలు. చల్లా రాజేంద్రప్రసాద్ ఫ్యామిలీ ఫౌండేషన్ తరపున చల్లా అజిత రూ.1 కోటి. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చైర్మన్ అరుణ్ అలగప్ప, ఎండీ శంకర్ సుబ్రహ్మణ్యం రూ.1కోటి 50 లక్షలు. ట్రైజియా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వేములపల్లి అశోక్, రోహిత్ వేములపల్లి రూ.1 కోటి. లారస్ ల్యాబ్స్ ఫౌండర్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా, నాగరాణి చావ రూ.1 కోటి, చలసాని చాముండేశ్వరి శ్రీరామ్ రూ. 25 లక్షలు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ.2 లక్షలు. నరసింహారావు రూ.2 లక్షలు అందించారు.

## డిప్యూటీ సీఎం పవన్ పిలుపుతో వరద బాధితులకు ఉచితంగా మందులు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ముందుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపును ఇచ్చారు. దీంతో వివిధ ప్రజాసంఘాలు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు సానుకూలంగా స్పందిస్తున్నారు. మేము సైతం అంటూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. విజయవాడకు చెందిన డి.డి. రెమిడీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.40 లక్షలు విలువ చేసే అత్యవసర మందుల కిట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చింది. మందులతో కూడిన వాహనాన్ని జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఆపార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. విజయ వాడలోని వైద్యశిబిరాల్లో ఈకిట్లను అందుబాటులో ఉంచనున్నట్లు డి.డి.రెమిడీస్‌సంస్థ ప్రతినిధి తెలిపారు.

## 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హీ సేవా..

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛభారత్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమం నిర్వహిస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు తెలిపారు. విజయవాడలో రాష్ట్రస్థాయి భాగస్వామ్య సంస్థలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ఇతివృత్తంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి పురపాలక పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో 15 రోజులపాటు రోజుకో శుభ్రతా కార్యక్రమం చేపడతాం. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ముగింపు వేడుకలు జరుపుతాం అని తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రత సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## వైఎస్సార్సీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి..

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత తెలుగు బుల్లి తెర యాంకర్ శ్యామలకు వైకాంగ్రెస్ పార్టీలో కీలక పదవి లభించింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రకరించారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజకవర్గాన ఇన్‌ఛార్జిలకూ స్థానచలనం కల్పించారు. తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్‌కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అదికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, మొన్నటి ఎన్నికల్లో



వైసీపీ తరపున శ్యామలప్రచారం చేసిన విషయం తెలిసిందే. పిఠాపురం వేదికగా జనసేనాని పవన్ కల్యాణ్ ను విమర్శించిన శ్యామలపై జనసేన టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు తీవ్ర స్థాయిలో ట్రోల్స్ చేశారు. అప్పటికే ఆమె పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తోన్నప్పటికీ పార్టీపరంగా ఎలాంటి హోదా కూడా ఉండేది కాదు. ఇప్పుడు ఆమెకు పార్టీ అధికార ప్రతినిధిగా హోదా లభించింది. దాంతో యాంకర్ శ్యామల ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాతపద్ధతులు రద్దు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాత పద్దతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది. న్యాయ స్థానాల్లో జడ్జిలు తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చునే విధానానికి స్టాంపులు రిజిస్ట్రేషన్‌ల శాఖ ఇక అనుసరించకూడదని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా ప్రత్యేక అధ్యయనం చేసారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రూపు రేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా మంత్రి అనగని సత్య ప్రసాద్ ప్రతిపాదనలు పంపారు. క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో తాము గమనించిన ఆఫీస్ సెటప్‌లో మార్పులు తీసుకురావాలని నిర్ణయం తీసుకుని అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్ల సీటింగ్ ఆరేంజ్మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ పేర్కొనింది. ఇక, సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన కలిగేలా రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. సబ్ రిజిస్ట్రార్ కు ఉన్న ఎత్తైన పోడియం సీటింగ్ చుట్టూ వున్న రెడ్ క్లాత్ తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. సబ్ రిజిస్ట్రార్ చైర్ కూడా ఫ్లోర్ హైట్‌లో ఉండాలని ఆయన చుట్టూ ఎలాంటి పార్టిషన్ ఉండకూడదని ఆదేశాలు ఇచ్చింది. భూములు రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయ వచ్చేలా చేసే సామాన్య ప్రజలకు ఆఫీస్‌లో అత్యధిక గౌరవం ఉండాలని అని వెల్లడించింది.

రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు వచ్చినవారు నిలబడి వుండే విధానానికి స్వస్తి పలికారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే వారికి టీ, మంచినీరు ఆఫర్ చేసి గౌరవించాలని ఈ మేరకు రెవెన్యూ స్పెషల్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాల్లో ఓట్ ఫర్ ఓపీఎస్

### 26న జిల్లా కేంద్రాల్లో ఎన్‌పీఎస్‌కి వ్యతిరేకంగా ప్రదర్శనలు

### ఎన్‌ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దేశంలో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్ ఫర్ ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఎన్‌ఎంఓపీఎస్) తీర్మానించింది. ఆదివారం న్యూఢిల్లీలోని సుర్జీత్ భవన్‌లో ఎన్‌ఎంఓపీఎస్ నేషనల్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం జరిగింది. సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు వికె బంధు, సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ పాల్గొన్నారు. సమావేశంలో చేసిన తీర్మానాలను ఎన్‌ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ మీడియాకి తెలిపారు. దేశంలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, హర్యానా, జమ్ము కాశ్మీర్, ఝార్ఖండ్, ఢిల్లీలో ఓట్ ఫర్ ఓపీఎస్‌ను కొనసాగించాలని తీర్మానించినట్టుతెలిపారు. సమావేశంలో 22 రాష్ట్రాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారని తెలిపారు. అందరూ కూడా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్టు ఆయన తెలిపారు. యూపీఎస్ విధానం వ్యతిరేకిస్తూ తీర్మానించారని.. దేశ వ్యాప్తంగా ఎన్‌పీఎస్‌ను రద్దు చేసి.. పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. ఈ నెల 26న దేశంలోనిన అన్ని జిల్లా కేంద్రాల్లో యూపీఎస్, ఎన్‌పీఎస్‌కి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఎన్‌ఎంఓపీఎస్ జాతీయ కన్వెన్షన్‌ను డిసెంబర్ 15న నిర్వహిం చాలని నిర్ణయించినట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన పెన్షన్ సంస్క రణలో కూడా 99,77,165 మంది ఉద్యో గుల నుంచి వసూలు చేసిన రూ. 10,53,850 కోట్ల పెన్షన్ నిధులు కూడా కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# విద్యారంగాన్ని తీర్చిదిద్దుతాం

## విద్యాశాఖ మంత్రి లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్నత విద్యారంగాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామని రాష్ట్ర మానవవనరుల శాఖ గత ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యవరకు నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. ఉన్నతవిద్యారంగాన్ని ఒక దారిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి లోకేశ్ తెలిపారు. "ఎక్స్" వేదికగా ఆయన తన ఖాతాల్లో చేసిన పోస్టులోకుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం సిబ్బందికి ఏడాది నుంచి జీతాలు నిలిపివేసి వైకాపా పాలకులు రాక్షసానందం పొందారు. ఈ విషయాన్ని అక్కడి ఉద్యోగులు నా దృష్టికి తెచ్చిన వెంటనే పెండింగ్ జీతాలు రై.2.86 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చాం అని వెల్లడించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసామన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను ఆహ్వానిస్తామన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చరణ్‌నాయక్‌కు మంత్రి నారా లోకేశ్ రూ.3 లక్షల సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని ఫ్రెడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బద్దయ్య చరణ్‌నాయక్‌ల ద్వారా



అందజేసినట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడా రంగంలోను ప్రభుత్వం సహాకారం అందిస్తోందన్నారు. గత ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తామంటూ వందల కోట్లు రూపాయలు అక్రమాలకు పాల్పడిందన్నారు.

## ఇ-క్రాప్ నమోదుకు గడువు పెంపు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఖరీఫ్ పంటలకు ఈ-క్రాప్ నమోదుకు గడువును ప్రభుత్వం పొడిగించింది. తొలుత ఈనెల 15 వరకు గడువు విధించగా తాజాగా ఈనెల 30 వరకు పెంచింది. ఈ క్రాప్ నమోదు చేస్తేనే పంటల బీమా అమలు అవుతుందని ఏవో కాత్యాయని ఆదివాంర ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఆ విషయాన్ని స్పష్టం చేసింది. పిఎంఎఫ్‌బివై వాతావరణ ఆధారిత పంటల బీమాను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఖరీఫ్ కాలానికి ఎంపిక చేసిన పంటలకు ఉచితంగా బీమా కల్పిస్తుండగా, రబీకి రైతులు బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని ఏవో రైతులకు సూచించారు.

# దసరాకు ముస్తాబవుతున్న ఇంద్రకీలాద్రి: 18న గిరిప్రదక్షణ





రంగులతో ఆలయాన్ని ముచ్చటగా సిద్ధంచేస్తున్న దృశ్యం, సిద్ధం చేస్తున్న క్యూలైన్లు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ సిబ్బంది, అధికారులు అంతా ఉత్సవ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. క్యూలైన్ల నిర్మాణం జరుగుతోంది. ఆలయానికి చూడముచ్చటైన రంగులతో హంగులద్దుతున్నారు. ఇఓ కెఎస్ రామారావు దసరా ఉత్సవాల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు.

**ఈనెల 18న గిరిప్రదక్షణ:** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ బుధవారం నిర్వహిస్తామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి ప్రారంభిస్తామన్నారు. విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణను నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులుకావాలన్నారు.

**లోకరక్షణార్థం సూర్యోపాసన సేవ:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు అర్చకస్వాములు లోకసంరక్షణార్థం సూర్యోపాసన సేవను వేదోక్తంగా నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణపారాయణ, సూర్యాష్టకం, సూర్యస్తుతి, తదితర మంత్రపఠనాల నడుమ ద్వాదశాదిత్యులను ఆహ్వానించి చందన, తాంబూలాది సేవలందించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**దుర్గమ్మ ఆలయం రద్దీ:** ఆదివారం సందర్భంగా దుర్గమ్మ దర్శనానికి పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాస్తమాన సేవలైన సుప్రభాతం, లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, చండీహోమం, సంధ్యాహారతుల లో భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మను శనివారం ఏపి ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనానంతరం ఇఓ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఆలయాభివృద్ధికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయాభివృద్ధికి ఆలయ ప్రధానార్చకులు ఎల్‌విఎస్ బద్రీనాథ్‌బాబు కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని శనివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఆకట్టుకున్న హరికథాగానం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం హరికథాభాగవతార్ నెమ్మలూరు చంద్రశేఖర్ ప్రదర్శించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు భక్తితన్మయాలతో హరికథాగానాన్ని ఆద్యంతం వీక్షించి హర్షాతిరేకాలను వెల్లడించారు. ఇటువంటి కళా ప్రదర్శనలను అందించడానికి ఇఓ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఈఓ చంద్రశేఖర్‌ను సన్మానించి దుర్గమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడుతూ కళాకారులను కళలను భక్తులకు చేరువ చేయడానికి శ్రీ అమ్మవారి కళావేదికపై ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హరికథాగానానికి తబలా తో లక్ష్మీనారాయణ , హార్మోనియంతో వై అప్పారావులు సహకరించారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం**

దుర్గమ్మకు ఆదివారం కళావేదికపై కళాకారులు నృత్యనీరాజనాలర్పించారు. భక్తజనం ఈ నాట్యవిన్యాసాలను తిలకించి భక్తిపారవశ్యంతో హర్షామోదాలు తెలిపారు.

## తెలుగురాష్ట్రాల వరద బాధితులకు 'దివీస్' రూ.15 కోట్ల విరాళం

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల తెలుగు రాష్ట్రాలలో సంభవించిన వరదల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రజలను ఆదుకునేందుకు సామాజిక భాధ్యతగా విరాళాలు అందించాలని ఇచ్చిన పిలుపు మేరకు దివీస్ లేబరరేటరీస్ యాజమాన్యం ఉభయ తెలుగు రాష్ట్రాలకు రూ.15 కోట్ల విరాళం అందించినట్లు దివీస్ లేబొరేటరీ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళి తెలిపారు. ఆ మేరకు ఆదివారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. వరద ముంపు వార్త వినగానే రూ.5 కోట్లు వరద భాధితులకు తక్షణ సహాయంగా విజయవాడ నగరం, పరిసర ప్రాంతాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో భాధితులకు ఆహారం అందించేందుకు సైతం 16 లక్షల ఆహార పొట్లాల పంపిణీ నిమిత్తం అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు రూ.5 కోట్ల రూపాయాలను ఫౌండేషన్‌కు ఇవ్వడం జరిగిందని, మరో రూ.5 కోట్ల విరాళం చెక్కునుదివీస్ సంస్థ సిఇఓ డాక్టర్ కిరణ్ ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు హైదరాబాదు లోని స్వగృహంలో అందచేశారు. ఈ సందర్భంగా దివి మురళి మాట్లాడుతూ దివీస్ లేబరోటరీ యాజమాన్యం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తులు సంభవించిన ప్రతి సందర్భ లోను స్వచ్ఛంధంగా విరాళాలు అందచేసిందని గుర్తు చేశారు. అటువంటి ఆందోళనకర విపత్తులు సంభవించిన సందర్భంలో ప్రతి ఒక్కరూ మానవతా ధృక్పథంతో సాయం అందించాలని ఆకాంక్షించారు. వరద భాధితులు వీలైనంత వేగంగా సాధారణ జీవితం గడిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. మరింత మంది మానవతావాదులు కష్టకాలంలో ఉన్న భాధితులను ఆదుకునేందుకు వారి వారి ఆర్థిక సహాయం ప్రభుత్వానికి అందించేందుకు అదే సరైన సమయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సైతం రూ.5 కోట్ల విరాళాన్ని ప్రకటించి సంబంధిత చెక్కును సిఇఓ డాక్టర్ దివి కిరణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించినట్లు తెలిపారు.



# తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన డిజి స్థాయి అధికారుల సస్పెన్షన్

## నిన్న అంజనీకుమార్.. నేడు పిఎస్ఆర్ ఆంజనేయులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా పనిచేసి డిజి హోదాలో వుండి ప్రస్తుతం ఎపి కేడర్‌లో కొనసాగుతున్న పిఎస్ ఆర్ ఆంజనేయులుపై ఎపి సర్కారు సస్పెన్షన్ వేటు వేయడం సంచలనం రేపింది. ఎపిలో డిజి హోదాలో వున్న ఓ సీనియర్ ఐపిఎస్ అధికారిపై వేటు వేయడం ఇదే తొలిసారి కాగా అంతకు ముందు తెలంగాణలో ఎన్నికల ఫలితాల వేళ డిజిపిగా వున్న అంజనీ కుమార్ కాంగ్రెస్ పార్టీ నూతన సర్కారు ఏర్పాటు చేయనుందని తెలిసిన అనంతరం పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పడం తెలిసిందే. ఎన్నికల కోడ్ అమల్లో వున్న సమయంలో డిజిపిగా వున్న అంజనీ కుమార్ ఇలా చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనని భావించిన ఎన్నికల సంఘం ఆయనను వున్న పళంగా సస్పెండ్ చేసి మరో అధికారి రవి గుప్తాను డిజిపిగా నియమి ంచింది. దీని తరువాత వారం రోజుల అనంతరం అంజనీ కుమార్‌పై వున్న సస్పెన్షన్‌ను ఎన్నికల సంఘం తొలగించాక కొత్త సర్కారు ఆయనను రోడ్ సేఫ్టీ డిజిగా ని యమించింది. కాగా తాజా విషయానికి వస్తే ఆదివారం నాడు ఎపి సర్కారు వెయిటింగ్‌లో వున్న ఎపి నిఘా విభాగం మాజీ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులును సస్పెండ్‌చేసింది. ముంబాయికి చెందిన నటి నత్వాని విషయంలో నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా వ్యవహరించినందుకు పిఎస్ఆర్ ఆంజనేయులు సహా నాటి విజయవాడ కమిషనర్ కాంతి రాణా తాతా, డిఐజి విశాల్ గున్నిలపైనా ఎపి సర్కారు వేటు వేసింది. వీరిద్దరిపై వేటు వేయడం ఎలా వున్నా డిజి స్థాయిలోవున్న ఐపిఎస్ అధికారిపై వేటు పడడం ఎపిలో ఇదే తొలిసారి. పిఎస్ఆర్ ఆంజనేయులు 1992బ్యాచ్ కాగా అంజనీ కుమార్ 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపిలో వీరిద్దరు అటు తెలంగాణ, ఇటు ఎపిలో పలుచోట్ల పనిచేశారు.

## సింగరేణి ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్ పాలసీ

### గనుల్లో మహిళల సేవలకు రక్షణ విధానం: సంస్థ సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** సింగరేణి ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఒక ప్రత్యేక ట్రాన్స్ఫర్ పాలసీని త్వరలో రూపొందించనున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం అన్నారు. ఇందుకు గాను ఆన్ లైన్లో ఉద్యోగుల బదిలీలు, విజ్ఞప్తుల స్వీకరణ నిమిత్తం యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో బలరాం మాట్లడుతూ మహిళా ఉద్యోగుల సేవలను గనుల్లో వినియోగించుకునేందుకు వీలుగా రక్షణ విధానాలను (ఎస్వోపీ) రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెండు నెలలో సింగరేణిలో ఈ ఆఫీసుతో పాటు, గనుల డిజిటలీకరణ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సింగరేని పరిధిలోని 39 గనుల్లో కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారుల బదిలీల విషయంలో ఇప్పటికే ప్రత్యేక పాలసీ ఉందని, అయితే సంస్థలో పనిచేస్తున్న 40 వేల మంది కార్మికుల కోసం ఇప్పటి వరకూ ఎటువంటి బదిలీ విధానం లేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉం చుకుని ఉద్యోగుల బదిలీ పాలసీని పారదర్శకంగా, పకడ్బందీగా ఉండేలా రూపొందించాలన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు సమస్యలు ఏర్పడకుండా ఏడాదిలో నిర్ణీత నెలల్లోనే ఈ బదిలీల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మరోపక్క సంస్థలో బదిలీల ప్రక్రియ సజావుగా, పారదర్శ కంగా ఉండేందుకు ఆన్ లైన్‌లో ఉద్యోగులు విజ్ఞప్తులు, ఇతర వినతులను స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక అప్లికేషన్‌ను ప్రిపేర్ చేయాలని ఐటీ విభాగం అధికారులను ఆదేశించారు. కాగా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన బదిలీ వర్కర్లు విధులకు ఎక్కువగా గైర్హాజరవుతున్నారని, దీనిపై దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశంలో డైరక్టర్లు సత్యనారాయణరావు, వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలు ఎస్‌డిఎం సుభానీ, రవి ప్రసాద్, శామ్యూల్ సుధాకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో అనుమానాస్పద బ్యాగ్ కలకలం

### అప్రమత్తమైన చీఫ్ సెక్యూరిటీ వింగ్ అధికారులు

### భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశం

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలో ఓ అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగ్‌ను వదిలివెళ్లడం కలకలం రేపింది. సీఎం ఇంటి సమీపంలో ఆదివారం ఉదయం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగ్‌ను వదిలి వెళ్లడాన్ని పోలీసులు కనుగొన్నారు. వెంటనే విషయాన్ని సీఎం సెక్యూరిటీ వింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఇంటివద్ద మరింత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అనుమానాస్పద బ్యాగ్ విషయాన్ని స్థానిక పోలీసులు పరిశీలిస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ఉత్సవాలు నిర్వహించడం రాజ్యాంగబద్ధమైంది కాదు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అని ఉత్సవాలను నిర్వహించడం రాజ్యాంగబద్ధమైందని కాదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని బిజెపి అనేక పోరాటాలు చేసిందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహించాలని కోరిందన్నారు. అయితే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు సార్లు జాతీయ సమైక్యగ దినంగా నిర్వహించారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిందని, అయితే ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహించడం రాజ్యాంగబద్ధమైన కాదని అన్నారు. ఎంఐఎంఉకు భయపడి బిఆర్ఎసన, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ విమోచనంలో జరిగిన పోరాటాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాన్నారు. రజాకార్లు అందరూ ముస్లింలే అని కానీ ముస్లింలందరూ రాజకార్లు కాదని గుర్తుంచుకోవాల న్నారు. సెప్టెంబరు 17 ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమే అన్నారు. కానీ ప్రజాపాలన పేరుతో ప్రజలను మాయచేయవద్దన్నారు. రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్.ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం ఒక వర్గం ఓట్ల కోసం అధికార యావత్ కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా విమోచన దినోత్సవంపై వక్రభాష్యం చెప్తున్నారన్నారు. సెప్టెంబరు 17న చరిత్రను పుణ్యదినంగా భావితరాలకు చాటి చెప్పేలా, ఆ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకునేలా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదానానికి పలువురు విరాళం



**అన్నవరం /శంఖవరం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి ఇరువురు భక్తులు భారీ విరాళాన్ని అందజేశారు . కాకినాడ జిల్లా జగ్గంపేట కు చెందిన బోండా సుబ్బారావు లక్ష రూపాయలు విరాళాన్ని ఏఈఓ దామోదర్ కృష్ణారావుకు అందజేశారు ప్రతినెల ఆగస్టు 23న బోండా సుబ్బారావు సరస్వతి దంపతుల పేర్న అన్నదానం నిర్వహించాలని కోరారు , కందుకూరికి గ్రామానికి చెందిన ఎం శ్రీకాంత్ 1,00,000 రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఆలయ ఆవరణలో గల పిఆర్వో కార్యాలయంలో కంచు మూర్తి కి అందజేశారు .దీనిపై వచ్చి వడ్డీతో భక్తులుగా అన్నదానం నిర్వహించాలని వారు కోరారు. అన్నదానానికి విరాళం ఇచ్చిన ఇరువురి కుటుంబాలను ఆలయ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఓ గణపతి తదితరులున్నారు

# వినాయకుని నిమజ్జనంలో అపశృతి వ్యక్తి మృతి



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**
కిర్లంపూడి మండలం పాలెం గ్రామంలో వినాయకుడి నిమజ్జనంలో అపశృతి జరిగింది.వినాయకుడిని నిమజ్జనం చేసే సమయంలో ఏలేరు కాలువలో పడి వీరవరం గ్రామానికి చెందిన సందిపతి లక్ష్మణరావు (33) మృతి చెందాడు.సంఘటనా స్థలానికి జగ్గంపేట సిఐ లక్ష్మణరావు,కిర్లంపూడి ఎస్సై సతీష్ హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీయించారు.ఏలేరు కాలువ నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటం వల్లనే అపశృతి చోటుచేసుకుందని వినాయ నిమజ్జనం జరిగే ప్రదేశంలో కనీస ఏర్పాట్లు చేయలేదని అధికారులు,పంచాయతీ సిబ్బందిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్న
# నవీన్, ఎమ్మెల్యే సత్యప్రభ



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):** తుని రూరల్ మండలం లోవ కొత్తూరు లో గల తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం అధికారులు వారిని వేద పండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడి ఎస్ బియ్యం తో వాహనం సీజ్ -కేసులు నమోదు



**గండేపల్లి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
పి.డి.ఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించిన విశ్వసనీయ ఈఈ సమాచారం మేరకు గండేపల్లి మండలంలోని జెడ్ రాగంపేట హైవేపై అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంను విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వాహనం నందు గల 93 బస్తాలలో సుమారు 3,884 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించినట్లు రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి తెలిపారు.పి.డి.ఎస్ బియ్యం కిర్లంపూడి మండలానికి చెందిన నల్లంశెట్టి లక్ష్మీనారాయణకు చెందగా పి.డి.ఎస్ బియ్యంను వాహన డ్రైవరు అరట గంగాధర్ దివాన్ చెరువు ప్రాంతంలోని పౌల్ట్రీ ఫారాలకు రవాణా చేస్తున్నట్లు పేర్కొన్నాడని తెలిపారు.పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 11,28,714/- లు విలువ గల 3,884 కేజీల పి.డి.ఎస్(రేషన్ బియ్యం)ను వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు, సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సదరు పి.డి.ఎస్(రేషన్ బియ్యం) అక్రమ రవాణా చేయుచున్న సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు నాగ వెంకట రాజు, వీరబాబు, లోవరాజు సి.ఎస్.డి.టి కృష్ణ పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థుల సాధికారసాధనా సేవలో శ్రీ విధ సేవా సంస్థ

**అమలాపురం రూరల్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**
పాఠశాల విద్యార్థినులకు విద్యాభ్యాసంతో బాటు, పెరిగే ప్రాయంతో ఉత్పన్నమయ్యే అనేక ఆరోగ్య సమస్యల నివృత్తికి, సమాజంలో వారికి ఎదురయ్యే అనేక సవాళ్ళను ధీటుగా ఎదుర్కొనే మానసికస్థైర్యాన్ని పెంపొందించే దిశగా చేపట్టే మోటివేషన్ కార్యక్రమాల్లో భాగంగా, ఇందుపల్లి ఉన్నత పాఠశాలలో చేపట్టిన కార్యక్రమానికి, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆరోగ్యంతోబాటు, అందమంటే రూపమొకటే కాదు, ఉన్నత చదువుల వల్ల పొందే గౌరవంలోనే నిజమైన అందం, గౌరవం దాగి ఉందని వారు తన ప్రసంగంలో బాలికలకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా తన నియోజక వర్గంలో ఉన్న పాఠశాలల్లో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని సంస్థను కోరుచూ, దానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెబుతూ విద్యార్థుల ఉత్తమ భవిత పట్ల తన మక్కువను చాటుకున్నారు. వర్షాలకు ముంపుకు గురయ్యే ఇందుపల్లి ఉన్నత పాఠశాల క్రీడాస్థలం మెరక చేయడానికి నేరుగా నిధుల మంజూరుకు నిబంధనలు అడ్డువల్ల , పంచాయితీ ఆపనిచేస్తే, పంచాయితీ రోడ్ల అభివృద్ధికి రు.5 లక్షల గ్రాంటును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తాను పూర్తిగా సహకరిస్తానని, దానికి తోడు, ముఖ్యంగా పాఠశాల ఆటస్థలం విషయంలో గ్రామపెద్దలు తమవంతు సహకారంతో ముందుకురావాలని పిలుపునిచ్చారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోబాటు, వ్యాయామము, క్రీడలు వంటి ఆరోగ్యం పెంపొందించుకొనే భౌతిక కార్యకలాపాల సాధన దిశగా విద్య సాగాలనే సత్సంకల్పంతో "శ్రీవిధ" సేవా సంస్థ యొక్క ఒక విభాగపు కృషికి సహృదయంతో సహకరిస్తున్న రాజకీయ నాయకులు, అధికారులు ముఖ్యంగా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీల అంకిత భావాన్ని కొనియాడుతూ, సదరు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, సంస్థ చైర్మన్ పోలమూరి ప్రసాదరావు తమ సంకల్పాన్ని వివరించారు. విద్యార్థినులు అన్నిరంగాలలో రాణించాలని, ముఖ్యంగా చదువుకొనే బాలికల్లో పెరిగే ప్రాయంలో ఉత్పన్నమయ్యే అనేక మానసిక, ఆరోగ్య సమస్యలు, ఏవిధంగా కృంగదీస్తాయో, విద్యాభ్యాసానికి ఎలా ఆటంక పరుస్తాయో విద్యార్థినులకు వివరిస్తూ వాటిని అధిగమించే అనేక మార్గాలను సూచిస్తూ, చైతన్యపరచడంలో భాగంగా, సంస్థ ఉపాధ్యక్షురాలు, ప్రముఖ సైకాలజిస్టు పోలమూరి శ్రీ మౌన సోదాహరణంగా వివరిస్తూ, దశలవారీ చేపట్టే కార్యక్రమాలను వివరించారు. శ్రీమౌన గారి సదరు కృషికి మెచ్చి శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావుగారు, శ్రీమౌన ని దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం సంస్థ తరపున బాలికలకొరకు ఏర్పాటు చేసిన కామిసోల్ గార్మెంట్సు శాసన సభ్యులు ఆనందరావు చేతులమీదుగా అందరూ బాలికలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొల్లంగి శివాలినీ అప్పాజీ పాఠశాల మరియు గ్రామాభివృద్ధికి శాసనసభ్యుల సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పోలయ్య, గ్రామ జనసేన అధ్యక్షులు నాగిరెడ్డి తాతారావు, మాజీ ఎంపిటిసి మోటూరు బాలాజి, పాఠశాకమిటీ అధ్యక్షురాలు పిల్లా మంగతాయారు, బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత, నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, సంస్థ కార్యదర్శి, సభ్యులు పోలమూరి ధరణి, రమేష్ బాబు, శ్రీ కళ్యాణ్, వికాస్ జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్, పాఠశాల విద్యార్థినులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు,పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ.



**మామిడికుదురు.సెప్టెంబర్15 ప్రభాతవార్త.**
హుస్సేనీ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు,ముస్లిం పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు,ప్యాడ్ లు అందించడం ప్రశంసనీయమని స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ పేర్కొన్నారు.విశ్రాంత డి.ఇ.ఓ.స్వర్గీయ సర్కిల్ గులాం మహెది 1972లో అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రతిభావంతులైన విద్యార్థులకు,పేద విద్యార్థులకు అండగా నిలిచారన్నారు.ఈ సందర్భంగా 20 మందికి నగదు ప్రోత్సాహకాలతో పాటు మెమొంటోలు,70 మందికి నోటు పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆగా హుస్సేన్, సజ్జాద్ హుస్సేన్,ఆబేద్ అలీ,కల్బె ఆబేద్ మాజిద్రాని, ఎం.డి. ఇస్మాయిల్,నన్నేషా హుస్సేన్, సర్కిల్ బాషి,కిశ్వర్ అబ్బాస్ కాజరాని తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం భరోసా
## -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
ఏలేరు వరద తో చిన్నా భిన్నంగా మారిన ప్రతీ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.ఆదివారం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో వరద బాధితులకు 25 కేజీల బియ్యం, పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పంచదార తదితర నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాఠంశెట్టి మురళీకృష్ణ, కంచుమర్తి రాఘవ, సర్పంచ్ జ్యోతుల సీతామహాలక్ష్మి, గంగిరెడ్ల దొరబాబు, సూతి శ్రీను,మంచి కంటి శ్రీను,కరణం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో నిత్యావసర సరుకులు పంపిణీ
**-తుమ్మలపల్లి రమేష్ సర్పంచ్ సాయి గుణశేఖర్**



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
ఏలేరు వరద కారణంగా ముంపుకు గురైన కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామ వరద బాధితులకు 25 కేజీల బియ్యం, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, పామాయిల్, పంచదార ప్యాకెట్లు నిత్యావసర సరుకుల కిట్ ను జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,, సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ లు పంపిణీ చేశారు.రమేష్ మాట్లాడుతూ ఏలేరు వరదల కారణంగా నష్టపోయిన కిర్లంపూడి మండలంలో అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం వరద బాధితులను అన్ని విధాలుగా అండగా ఉంటుందని వరదల కారణంగా ఇల్లు నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం చేస్తుందన్నారు. తామరాడ, రామచంద్రపురం గ్రామ రైతులకు అండగా ఉంటానని తెలిపారు.??

# పేకాటలో పట్టుబడ్డ అన్నవరం దేవస్థానం ఉద్యోగులు..?

- సత్యదేవా..తగిన శాస్తి జరగాలి..
- 9 మంది పై కేసు నమోదు
- సుమారు 84 వేలు నగదు స్వాధీనం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
తుని రూరల్ పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని రాజుల సంస్థానం కు చెందిన ఓ తోటలో రహస్యంగా గల గృహంలో సుమారు 9 మంది పేకాట ఆడుతుండగా తుని రూరల్ పోలీసులు ఆకస్మిక దాడిచేసి పెద్ద మొత్తంలో నగదు,ఓ క్యాష్ బ్యాగ్, సెల్ ఫోన్ లతో సహా పట్టుకున్నట్లు సమాచారం.రాష్ట్రంలో హిందూ భక్తులలో పేరెన్నిక గన్న అన్నవరం శ్రీ రమా వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పనిచేసే కీలకమైన ఉద్యోగులు తో సహా సుమారు 9 మంది రసవత్తరంగా ఆదివారం పేకాట ఆడుతుండగా పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.కేసులో తమపేర్లు రాకుండా చెయ్యాలని అవసరమైతే తమకు తెలుసున్న పోలీసు బాస్ లతో చెప్పిస్తామని,లేని పక్షంలో స్థానికంగా ముడుపులు ఇచ్చుకుంటామని రూరల్ పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు సమాచారం.దేశంలోనే పేరు



ప్రఖ్యాతలు గల ఆలయం లో పనిచేస్తూ ఆలయానికి అప్రదిష్ట తీసుకు వచ్చే విధంగా చేసిన వీరందరికి సత్యదేవా..తగిన శాస్తి జరగాలని పలువురు కోరుతున్నారు.ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత, ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని భక్తులు కోరుతున్నారు.ఇప్పటికైనా అన్నవరం దేవస్థానంలో పూర్తి ప్రక్షాళన తీసుకు వచ్చి మరింత అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.. తుని రూరల్ మండలం తేటగుంట గ్రామ శివారు లో పేకాట శిబిరాం పై తుని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిబ్బందితో దాడి జరిపి 9 మంది వ్యక్తులను 83,910 రూపాయల నగదు ఫర్నిచర్ ను స్వాధీన పరుచుకున్నట్లు తుని రూరల్ బి. కృష్ణమాచారి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఎస్.బి.మారుతి షోరూమ్ లో
# ప్రథమ చికిత్సా దినోత్సవం
## సిపిఆర్ టెక్నిక్ పై శిక్షణ -జిఎం శ్రీ రామ గుప్తా




**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):** రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ప్రపంచ ప్రథమ చికిత్సా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఎస్.బి మోటార్స్ ( మారుతీ కార్ల షోరూం) నందు నిర్వహించారు.ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు ఎస్.బి మోటార్స్ జి.ఎం లయన్ మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్తా అధ్యక్షతన ముఖ్యఅతిథిగా లయన్స్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ ముదునూరి వాణిశ్రీ పాల్గొన్నారు.అభయ ఎమర్జెన్సీ అధినేత డాక్టర్ రెడ్డి ప్రసాద్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ మహేష్ కుమార్ లు మన దగ్గరలో ఎవరైనా కార్డియాక్ అరెస్ట్ వంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పుడుమన రెండు చేతులతో ,హాస్పిటల్ కి తీసుకు వెళ్లే లోపు చేసే సిపిఆర్ టెక్నిక్స్ ని ధృశ్య శ్రవణ రూపం లో వివరించారు.ఒక్క డాక్టర్ గా ఎంత డబ్బు సంపాదించిన రాని తృప్తి, ఒక్క ప్రాణం కాపాడినప్పుడు వస్తుందని అదర్శ హాస్పిటల్ డాక్టర్ పద్మజ చెబుతూ మీలో ఏ ఒక్కరు ఈ విధం గా ప్రాణం కాపాడినా ఈ ట్రైనింగ్ విజయవంతమే అని కార్యక్రమం ప్రాధాన్యత వివరించారు. ఈ ట్రైనింగ్ ఇచ్చిన డాక్టర్ల ను ఘనంగా సత్కరించారు. క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి, క్లబ్ అడ్మిన్ లయన్ గ్రంధి వసంత కుమారి, ట్రెజరర్ లయన్ ఉలగంటి రాఘవరావు ,లయన్ కక్కిరాల బుచ్చిరాజు,లయన్ రవి కుమార్, లయన్ సురేష్,లయన్ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల మహోత్సవానికి శ్రీకారం..



**అంబాజీపేట,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త..**
దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. అంబాజీపేట పశువుల సంత ఆవరణలో కొలువైయున్న శ్రీ విజయ కనకదుర్గ, భక్తాంజనేయ స్వామి వారి ఆలయాల వద్ద విజయదశమి వేడుకులను పురస్కరించుకుని ఆదివారం పందిరి రాట ముహర్తం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చంద్రమౌళి కామేష్ శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే నెల 3 నుంచి అమ్మవారి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మండలంలో కె. పెదపూడి, మాచవరం, పుల్లేటికుర్రు, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం,మొసలపల్లి, ఇరుసుమండ,ముక్కామల, పసుపల్లి, వక్కలంక, కముజువారిలంక, నందంపూడి,తొండవరం, వాకలగరువు,ఇసుకపూపడి, చిరతపూడి గ్రామాల్లో దసరా ఉత్సవాల పందిర్లకు ముహర్తపు రాటను ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పూజలు చేసి ప్రారంభించారు.

## తాతారావుకు అంబేద్కర్ జాతీయ అవార్డు.




**సీతానగరం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త.**
కానవరం గ్రామానికి చెందిన కోడి తాతారావు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో అంబెడ్కర్ భవన సముదాయంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నారు. సామలరాజు ఫౌండేషన్ 12వ లో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ జాతీయ కార్యదర్శి కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శి పేరం శివ నాగేశ్వర్ రావు గౌడ్, కర్ణాటక హైకోర్టు పిపి రామకృష్ణ ల నుంచీ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి పలువురికి అవార్డు అందజేశారు. అవార్డు అందుకోవడంతో నియోజక వర్గంలో పలువురు తాతారావు కు అభినందనలు తెలిపారు.

## జీతాలు చెల్లించకపోతే ధర్నా

**సీతానగరం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త.**
తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకపోతే మంగళవారం నుంచీ సీఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని సత్యసాయి త్రాగునీటి సిబ్బంది తెలిపారు. మండలంలో పురుషోత్తపట్టణం త్రాగునీటి సరఫరా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్టమూరి వీరబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమకు గత పదిహేను నెలలుగా జీతాలు లేక పస్తులుంటూన్న పట్టించుకునే వారు లేరని అన్నారు. జీతాలు ఇప్పించాలని కాంట్రాక్టర్లను అడిగితే ప్రభుత్వం డబ్బులు ఇస్తే తాము చెల్లిస్తామని అంటున్నారు. అర్డబ్ల్యుఎస్ అధికారులను అడిగితే కాంట్రాక్టర్ ను అడగమని చెబుతున్నారని అన్నారు. ఎన్నో సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ఫలితం లేకపోయిందని అన్నారు. జీతాలు లేక పస్తులుంటూన్న తమను అడుకొకపోటే తమ కుటుంబాలు రోడ్డు న పడతాయని కావున తమ న్యాయమైన డిమాండ్ తక్షణమే నెరవేర్చాలని మంగళవారం ధర్నా చేపడతామని అన్నారు. అప్పటికే స్పందించకపోతే నిరవదిక సమ్మె చేస్తామని వీరబాబు తెలిపారు.

## బొజ్జ గణపయ్యా.. చల్లంగ చూడయ్యా..

### చిన్నారులచే ఏకదంతుడికి ప్రత్యేక పూజలు..



**అంబాజీపేట,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త..**
వరాల కురిపించే వరసిద్ధి వినాయకుడు, విద్యను అందించే విద్యాధికుడు,గౌరీ పుత్రుడు గణేష్ కు చిన్నారు లు, విద్యార్థులు విద్య ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పుల్లేటికుర్రు మార్కెట్ పాలెంలో వేంచేసి యున్న గణపతి ఆలయంలో గణేష్ నవరాత్రుల పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. పూజలో పాల్గొన్న విద్యార్థులు, చిన్నారులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెన్నులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలందుకున్న గణనాధుని విగ్రహాలను ఒక్కటొక్కటిగా నిమజ్జనానికి గంగమ్మ ఒడికి తరలిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్టించిన గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవాలు,స్వామి వారి లడ్డూవేలం పాటలు,భారీ అన్నసమారాధనలు ఆదివారం ఘనంగా సాగాయి. అంబాజీపేట వెంకటేశ్వర స్ట్రీట్, గంగలకుర్రు అగ్రహారం మట్టపర్తివారిపాలెం, కె. పెదపూడిలో కుడుపూడి వారిపాలెం,మాచవరం మెట్లకాలనీలో, క్రాపవారిపేటలో, చిరతపూడి, ఇసుకపూడి, నందంపూడి, వాకలగరువు, తొండవరం, గంగలకుర్రు, పుల్లేటికుర్రు, ముక్కాలమ తదితర గ్రామాల్లో చవితి పందిర్లి వద్ద గణపతికి గరిక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల ప్రాంగణం వద్ద భారీ అన్నసమారాధన చేపట్టారు. కోలాహలంగా వినాయకుడి విగ్రహాన్ని డప్పు వాయిద్యాలు, కోయ డ్యాన్సతో ఊరేగించారు. అలాగే గంగలకుర్రు చెన్నమల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయ గణపతికి చెన్న మల్లేశ్వర యూత్ ఆధ్వర్యంలో గోవింద వఝుల ప్రసాద్ పర్యవేక్షణలో ఏకాదశ రుద్రాభిషేకం,గరిక పూజ, లక్ష్మీ గణపతి హెూమం, లక్ష్మీ హెూమం, రుద్ర, నవగ్రహ, న్యాసూక్త హెూమంలు నిర్వహించారు.



# పంట బోదెలో పడి వ్యక్తి మృతి..

**అంబాజీపేట,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త..**
టి.వి.ఎస్ ఎక్సఎల్ మోపెడ్ పై వస్తున్న వ్యక్తికి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో పక్కనే ఉన్న పంట బోదెలో పడి మృతి చెందినట్లు ఎస్.ఐ. కె.చిరంజీవి తెలిపారు.ఆయన కథనం ప్రకారం మండలంలోని పసుపల్లికి చెందిన బొక్కా వెంకటేశ్వరావు(48) తన మోపెడ్ పై పసుపల్లి నుండి ముక్కామల వస్తున్నాడన్నారు. దారి మధ్యలో వెంకటేశ్వరరావుకు ఫిట్స్ రావడంతో మోటార్ సైకిల్ తో పాటు పంట బోదెలో పడిపోయాడని తెలిపారు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారని తెలిపారు. కుటుంబ సభ్యులు వెంకటే శ్వరావును గుర్తించారని,మృతిని సోదరుడు సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి చెప్పారు.

# ఘనంగా సత్యదేవుని రధ సేవ



**అన్నవరం /శంకవరం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో స్వామివారి రథ సేవ ఘనంగా నిర్వహించారు తెల్లవారుజామున శ్రీ స్వామి అమ్మవార్లను మేల్కొల్పి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం 10 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను రథంపై ఆసీనులు గావించి వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల నామస్మరణ మధ్య, వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య , మంగళ వాయిద్యాలు నడుమ, ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. 2500 రూపాయల టికెట్ తో రథ సేవలో పాల్గొన్న భక్తులు కుటుంబం రథాన్ని స్వయంగా లాగవచ్చని అనంతరం అంతరాలయ దర్శనం వేద ఆశీర్వాదం స్వామివారి వస్త్రం ప్రసాదం అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ రథ సేవ కార్యక్రమంలో పి ఆర్ ఓ కృష్ణారావు, ఏపీఆర్ఓ గణపతి సూపర్డెంట్ కంచు మూర్తి సూపర్డెంట్ ఐ వి రామారావు, సత్తిబాబు వేద పండితులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుడికి 200 రకాల ప్రసాదాలతో నైవేద్యం



**మామిడికుదురు.సెప్టెంబర్15 ప్రభాతవార్త.**
మామిడికుదురు మండలం ఆదుర్రు గ్రామంలోని మోరిపొలంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఎనిమిదవ రోజైన శనివారం రాత్రి వినాయకుడికి భక్తులు 200 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అఖండ జ్యోతిర్లింగార్చన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.పలువురు భక్త దంపతులు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆదివారం ఉదయం మల్లాడి దుర్గారావు,రాజ్యలక్ష్మి దంపతులచే సహస్రనామ పెన్నుల పూజ జరిగింది.ఆదుర్రు, లూటుకుర్రు,ఈదరాడ ఉన్నత పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతుల విద్యార్థులకు క్విజ్, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# 18 వేలు ధర పలికిన 5 కేజీల లడ్డు



**మామిడికుదురు.సెప్టెంబర్15 ప్రభాతవార్త.**
మండలం లోని పెదపట్నంలంక%ఎ% ధనమ్మపేటలో అగ్నికుల క్షత్రియ సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయకుని చేతిలో లడ్డూను ఆదివారం వేలం వేయగా మల్లాడి లక్ష్మీనారాయణ అనే భక్తుడు అయిదు కిలోల లడ్డూను రూ.18 వేలకు కైవసం చేసుకున్నాడు. గణపతి నవరాత్రుల్లో భాగంగా వినాయకుని నిమజ్జనం ఘనంగా జరిగింది.మండల పరిధిలోని పలు గణపతి మండపాల వద్ద భారీ ఎత్తున అన్నసమారాధనలు జరిగాయి.వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# బాల గణపతి మందిరంలో వేద ప్రవచనం..



**అంబాజీపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త..**
అంబాజీపేట పశువుల ఆసుపత్రి సమీపంలోని సత్యసాయి నగర్ శ్రీ బాలగణపతి మందిరం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా తిరుమల-తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆలయ ప్రాంగణంలో ఆదివారం వేద ప్రవచణ కావించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. సత్యసాయి నగర్ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద పండితులు వడ్లమాని సుబ్రమణ్య ఘనాపాఠీ, కాశీపతి ఘనాపాఠీ, ఫణి ఘనాపాఠీ, రవితేజ ఘనాపాఠీ, లక్ష్మణ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఆలయంలో అన్నదానం



**శంఖవరం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**
మండలంలోని కత్తిపూడిలో వేంచేసియున్న సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల వరసిద్ధి వినాయక ఆలయంలో భారీ అన్నదానం నిర్వహించారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం ఆలయ ఆవరణలో శ్రీ బాల షణ్ముఖ యువ సైన్యం సహకారంతో, సుబ్రమణ్యేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మట్టి వినాయకుడిని నెలకొల్పి నవరాత్రులపాటు విశేష పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ పేర్కొన్నారు. నేటి మధ్యాహ్నం మూడు గంటలకు స్వామివారి నిమర్జనం సాంప్రదాయ బద్ధంగా రెండు కోలాట సమాజాల నృత్యాలు సుబ్రహ్మణ్యేశ్వర భజన సమాజం భజన నిర్వహిస్తూ, స్వామివారి ఊరేగింపు నిమర్జనం చేపడతామని, గ్రామస్తులంతా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు .అన్నదానం సందర్భంగా స్వామివారిని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ, గ్రామ సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ, లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతు అర్జి బాబు, వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు, మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ లు స్వామివారి దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బాల షణ్ముఖ యువ సైన్యం గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయంలో పురోహితులు త్రినాధ శర్మ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పూసపాటి శివ చంటిబాబు దంపతులచే వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.

# వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**
ఏలేశ్వరం మండలం కొత్త యర్రవరం గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి గౌతమి నేత్రాలయం వారి శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,జిల్లా జనసేన కార్యదర్శి పెంటకోట మోహన్,స్థానిక కూటమి నాయకులు బస్సా మహాలక్ష్మి ప్రసాద్,గంగిరెడ్ల మణికంఠ,వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావులతో కలిసి డాక్టర్ భాగ్యలక్ష్మి ఈ శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.ఈ సందర్భంగా పెంటకోట మోహన్ మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మండలంలో ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.మైరాల నాగేశ్వరరావు,ఏనుగుపల్లి కుమారి మాట్లాడుతూ బ్లడ్ ఎవరికి ఏ సమయంలో అవసరం వచ్చినా ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉంటామని అన్నారు.తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి వివేకానంద సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి కార్యదర్శి కడలి సత్యనారాయణ,సభ్యులు సారా శ్రీను,వైద్యులు జయరావు,ఉమ,మణికుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు




**గండేపల్లి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):**
ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ దేశ నిర్మాణంలో దిగ్గజ వ్యక్తి, ప్రముఖ ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా కళాశాలలో ఇంజనీర్స్ డే ని ఘనంగా నిర్వహించారు . భారతదేశాభివృద్ధికి విశిష్టకృషి చేసిన ఇంజనీర్లలో ఒకరైన సర్ ఎం.విశ్వేశ్వరయ్య సేవలను గుర్తుచేసుకుంటూ కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, సిబ్బంది విద్యార్థులు ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలోని నీటిపారుదల వరదల నియంత్రణా వ్యవస్థలకు సర్ విశ్వేశ్వరయ్య చేసిన విశేష కృషి అంకితభావం దార్శనికత దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీర్లకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయనీ,మన దేశ ప్రగతికి ఇంజనీర్లు వెన్నెముక అని, మౌలిక సదుపాయాల కల్పన నుంచి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించడం వరకు ఇంజనీర్ల కృషి మన జీవితంలోని ప్రతి అంశాన్నీ ప్రభావితం చేస్తుందన్నారు.ఈ సందర్భంగా కళాశాల అన్ని విభాగాల విద్యార్థులకు పలు సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం వి హరనాథ బాబు (డైరెక్టర్),ఎం సతీష్ (వైస్ ప్రెసిడెంట్), డాక్టర్ కె సత్యనారాయణ, (డైరెక్టర్ -అకడమిక్స్), డాక్టర్ జి నరేశ్రకాల (ప్రిన్సిపాల్), సి.ఎ.సి సభ్యులు, వివిధ విభాగాధిపతులు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

తెర

# 'ఫియర్' ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాతరెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. 'ఫియర్' సినిమా విడుదలకు ముందే అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 60కి పైగా అవార్డులను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.



ఈ రోజు 'పియర్' సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను స్టార్ డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉందన్న ఆయన చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ అందజేశారు. ఒక చీకటి గదిలో హీరోయిన్ భయ పడుతూ చూస్తున్న స్టిల్‌తో డిజైన్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో రూపొందిన 'ఫియర్' సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# 'మహీష' సినిమా టీజర్ లాంచ్

ప్రవీణ్ కె.వి. యుషిక, పృథ్వీ రాజ్, వైష్ణవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'మహిష'. ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్‌పై దర్శకుడు ప్రవీణ్ కెవి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న మహిష సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకుడు కొండా విజయ్‌కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ, మహీష సినిమా టీజర్ బాగుంది. సాంగ్స్‌లోని సంగీతం, సాహిత్య విలువలు ఆకట్టుకున్నాయి. మహిళల మీద దాడులు ఎలా ఆపగలం అనే కాన్సెప్ట్‌తో చేసిన చిత్రమిది. ఈ రోజుల్లో సినిమా తీయడం ఒక ఎత్తు అయితే ఆ చిత్రాన్ని రిలీజ్ చేయడం మరో ఎత్తు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, సినిమా హీరో కమ్ డైరెక్టర్ ప్రవీణ్, ఇతరటీమ్ అందరికీ గుర్తింపు తీసుకునిరావాలని



కోరుకుంటున్నానని అన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి రామకృష్ణ మాట్లాడుతూ, చిన్న చిత్రాలు ఈ మధ్యకాలంలో ఘన విజయాలు సాధిస్తున్నాయి. ఎలాంటి హడావుడి లేకుండా రిలీజైన చిన్న సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. మహీష సినిమా కంటెంట్ చాలా బాగుంది. టీజర్, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. సినిమా కూడా పెద్ద సక్సెస్ కావాలని ఆశిస్తున్నానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ, మాట్లాడుతూ మహీష కథ విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. చాలా కొత్త తరహాలో స్క్రిప్ట్ ఇది. ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేయగలిగాను అంటే దర్శకుడు ప్రవీణ్ ఇచ్చిన ఇన్‌పుట్స్ వల్లే. ఆయన క్లారిటీ సాంగ్స్ చేయించుకున్నారు. పాటల్లాగే సినిమా కూడా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ, మహీష సినిమా టీజర్ లాంచ్‌కు అతిథిగా వచ్చిన మా ఫేవరేట్ డైరెక్టర్ కొండా విజయ్‌కుమార్‌కి థాంక్స్. ఆయన గుండెజారి గల్లంతయ్యిందే సినిమా అందరినీ ఇప్పటికీ అలరిస్తుంటుంది. మహీష సినిమా ఈ రోజు మహిళల మీద జరుగుతున్న దాడుల నేపథ్యంతో రూపొందించాము. ధర్మాన్ని ఎలా కాపాడాలనేది ఈ సినిమాలో చూపిస్తున్నాం. మా మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవెంకట్ ఎంతో శ్రద్ధతో మ్యూజిక్ చేశారు. సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డు యు/ ఎ సర్టిఫికేషన్ ఇచ్చారు. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నాం. ఈ సినిమాకు సీక్వెల్‌గా యధాయధాహి ధర్మస్య అనే సినిమా చేయబోతున్నామని అన్నారు.

# 'సైమా'లో సత్తాచాటిన 'బేబి'



ఆనంద్ దేవరకొండ, విరాజ్‌అశ్విన్, వైష్ణవిచైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కే ఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయిరాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ 'బేబి' టీమ్ మరో ఘనతను సొంతం చేసుకుంది. తాజాగా దుబాయ్‌లో జరిగిన సైమా 2024 అవార్డ్స్‌లో బేబీ సినిమా టీమ్ 4 అవార్డ్స్ అందుకున్నారు. బేబీ సినిమాలో ది బెస్ట్ ఫర్ ఫార్మెన్స్ ఇచ్చిన హీరో ఆనంద్ దేవరకొండ బెస్ట్ యాక్టర్ క్రిటిక్‌గా, వైష్ణవి చైతన్య బెస్ట్ యాక్ట్రెస్‌గా, బెస్ట్ డైరెక్టర్ క్రిటిక్‌గా సాయిరాజేష్, బెస్ట్ లిరిక్స్ విభాగంలో ఆనంత్ అవార్డ్స్ అందుకున్నారు. క్లాస్ ఇమేజ్‌తో పాటు కమర్షియాల్ సక్సెస్ సాధించి 100 కోట్ల గ్రాసర్‌గా నిలిచింది బేబి. గొప్ప సినిమాకు ప్రేక్షకుల రివార్డ్స్‌తో పాటు అవార్డ్స్ కూడా దక్కుతాయని అనేందుకు బేబి సినిమా మంచి ఉదాహరణగా నిలుస్తోంది. ఈ సినిమాకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పేరున్న పలు ప్రతిష్టాత్మక అవార్డ్స్ దక్కాయి. ఇప్పుడు సైమా వంటి ప్రెస్టీజియస్ అవార్డ్స్‌లోనూ సత్తా చాటింది బేబి.

# భారీగా ఎన్‌కెఆర్ 21 యాక్షన్ ఎపిసోడ్ షూట్

నందమూరి కళ్యాణ్‌రామ్ యాక్షన్ ప్యాక్ట్ ఎంటర్‌టైనర్ ఎన్‌కెఆర్ 21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో, ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో, అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రస్తుతం టీమ్ హ్యూజ్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తోంది, ఇది 15 రోజుల పాటు కొనసాగుతుంది.

150మంది ఫైటర్లు, 300 మంది జూనియర్ ఆర్టిస్టులు షూట్‌లో పాల్గొంటున్న ఈ యాక్షన్ బ్లాక్‌ను ఇండియన్ టాప్ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ మాస్టర్ పర్యవేక్షిస్తున్నారు. ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాకు మేజర్ హైలైట్‌గా నిలుస్తుంది. ఈ చిత్రంలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా, సోహైల్‌ఖాన్, సాయిమంజ్రేకర్, శ్రీకాంత్ కీలకపాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నిషయన్స్ ఈ సినిమాకి పనిచేస్తున్నారు. నటీనటులు : నందమూరి కళ్యాణ్‌రామ్, విజయశాంతి, సోహెల్ ఖాన్, సాయి ముంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు.



సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు : అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్‌బలుసు, సంగీతం : అజనీష్‌లోక్‌నాథ్, డీవోపీ : రామ్‌ప్రసాద్, బ్యానర్స్ : అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్ : తమ్మిరాజు, సమర్పణ : ముప్పా వెంకయ్యచౌదరి, స్క్రీన్‌ప్లే : శ్రీకాంత్‌విస్సా, ఆర్ట్ డైరెక్టర్ : బ్రహ్మకడలి, యాక్షన్ : రామకృష్ణ, పీఆర్వో : వంశీ - శేఖర్, వంశీకాకా, మార్కెటింగ్ : ఫస్ట్ షో.




# క్రాంతి మాధవ్ న్యూ మూవీ 'డిజిఎల్'

సెన్సిబుల్ డైరెక్టర్ కె క్రాంతి మాధవ్ యూనిక్ అండ్ వైడ్ రేజర్ ఎమోషన్స్ వున్న మూవీస్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆర్తీ క్రియేటివ్ టీమ్ బ్యానర్‌పై గంటా కార్తీక్ రెడ్డి నిర్మించనున్న తన న్యూ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు అనౌన్స్ చేశారు. క్రాంతి మాధవ్ తన లేటెస్ట్ మూవీ కోసం ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్‌ని సిద్ధం చేశారు, ఇది వాస్తవ సంఘటనల స్ఫూర్తి పొందిన కథ, ఈ చిత్రానికి డిజిఎల్ అనే ఆసిక్తకరమైన టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్‌లో హీరో తన టీ-షర్ట్ వెనుకనుంచి లిఫ్ట్ చేసి డిఫరెంట్ ఫోజ్‌లో కనిపించారు. కాజీ పేట జంక్షన్‌లోని రైల్వేట్రాక్‌పై నిలబడి ఉండగా, అతని చుట్టూ వివిధ ట్రాక్‌లపై రైళ్లు వెడు తున్నాయి. పోస్టర్‌లో జర్నీ బిగిన్స్ అని రాసుంది. టీమ్ విడుదల చేసిన మరోపోస్టర్‌లోస్నేహితుల గ్యాంగ్ రైల్వే బ్రిడ్జి పైన ఎంజాయ్ చేస్తున్నట్లు ప్రజెంట్ చేస్తోంది. రెండు పోస్టర్‌లు క్యూరియాసిటీని పెంచాయి. డిజిఎల్ సినిమా షూటింగ్ నవంబర్ 2024 లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు.



# రాఘవ లారెన్స్ 25వ సినిమా ప్రారంభం

ఉత్తమ విలువలు కలిగిన నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్. యూనివర్శిటీ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ గురించి టాలీవుడ్‌లో తెలియనివారే ఉండరు. రాక్షసుడు. ఖిలాడీ లాంటి బ్లాక్‌బస్టర్ సినిమాల నిర్మాతగా ఆయన అందరికీ సుపరిచితులు. ఎ స్టూడియోస్ ఎల్‌ఎల్ పీ పతాకంపై పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు కోనేరు సత్యనారాయణ. నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ కలిసి లేటెస్ట్ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. కోనేరు సత్యనారాయణ తమ సంస్థలో ఇంతకు ముందు రాక్షసుడు, ఖిలాడీ సినిమాలను తెరకెక్కించిన రమేష్‌వర్మతో మరోసారి ప్రాజెక్ట్ చేయనున్నారు. కోనేరు సత్యనారాయణ ఈసారి బిగ్‌యాక్షన్ అడ్వెంచరస్‌కి శ్రీకారం చుట్టనున్నారు. రమేష్‌వర్మతో కోనేరు సత్యనారాయణకు ఇది హ్యాట్రిక్ కొలాబరేషన్.



ఇటీవల వరుస సక్సెస్‌ల మీదున్న రాఘవలారెన్స్ ఈ తాజా సినిమాలో హీరోగా నటించనున్నారు. అత్యంత భారీ వ్యయంతో ప్రాజెక్టును తెరకెక్కించనున్నారు మేకర్స్. కొరియోగ్రాఫర్‌గా అత్యున్నత ప్రతిభ కనబరిచి హీరోగా మెప్పిస్తున్న రాఘవలారెన్స్ కెరీర్‌లో ఇది 25వ సినిమా కావడం గమనార్హం. నవంబర్‌లో షూటింగ్ ప్రారంభించి 2025 సమ్మర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కనుంది ఈ ప్రాజెక్ట్. అనౌన్స్‌మెంట్ పోస్టర్ మీద షాడో అవతార్‌లో రాఘవ లారెన్స్ ఇమేజ్ ఆసక్తి రేకెత్తిస్తోంది.. ఎగ్జయిట్‌మెంట్ వర్డ్స్ ప్రాజెక్టుకు ఇన్‌స్టంట్‌గా హైప్ పెంచుతున్నాయి. టాక్‌ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారిన ఈక్రేజీ ప్రాజెక్టు గురించి మరిన్ని విషయాలు త్వరలోనే ప్రకటిస్తామంటున్నారు మేకర్స్.

# 'హరుడు'తో కమ్ బ్యాక్ ఇస్తున్న హీరో వెంకట్

శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి, అన్నయ్య ప్రేమ కోసం, శివరామరాజు లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ సినిమాల్లోకి కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. మైత్రీ ఆర్ట్స్ అండ్‌మైత్రి బాక్స్‌ఆఫీస్ బ్యానర్‌లో వెంకట్ హీరో రూపొందుతున్న మాస్ కమర్షిల్ ఎంటర్‌టైనర్ 'హరుడు'. శ్రీహరి ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా. ప్రవీణ్ రెడ్డి, డా. దిక్కల లక్ష్మణరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నవంబర్‌లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇది అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కథ వెంకట్‌గారి ఇది మంచి కం బ్యాక్ మూవీ అవుతుంది' అన్నారు. ఈ చిత్రంలో హెబ్బాపటేల్, సలోని, నాటషా, అలీ, సుమన్, రవివర్మ, సుభాశ్రీ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంట్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. మని జీన్న సంగీతం అందిస్తుండగా సన్నీడి, ఆనంద్ డీవోపీగా పనిచేస్తున్నారు. ఉప్పు మారుతీ ఎడిటర్.



# 'మత్తువదలరా2' ఆడియన్స్‌కి బిగ్ రిలీఫ్

## సక్సెస్ మీట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని

బ్లాక్‌బస్టర్ మత్తువదలారాకు సీక్వెల్ 'మత్తు వదలరా2' హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియస్ థ్రిల్లర్ 'మత్తువదలరా2'. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ప్రతిష్టాతక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రానికి నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదల ఈ సినిమా అన్నివర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్ బస్టర్‌ని అందుకుని సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని, శివ నిర్వాణ, వివేక్ ఆత్రేయ, అనుదీప్, మహేష్‌బాబు హాజరైన ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. సక్సెస్‌మీట్‌లో హీరో శ్రీ సింహ మాట్లాడుతూ, ప్రేక్షకులు సినిమా చూసి హార్ట్‌ఫుల్‌గా నవ్వుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మత్తువదలరా వరల్డ్‌లో నాకు బాబులాంటి మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ రితేష్‌కి థాంక్‌యూ. ఇంత అద్భుతమైన టీంలోని నన్ను ఇంక్లూడ్ చేసిన నిర్మాతలు నవీన్, రవి, చెర్రీలకు థాంక్‌యూ. సత్యతో వర్క్ చేయడం వెరీవెరీ హ్యాపీ. 'మత్తువదలరా2' ని ఇంత పెద్దహిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్‌యూ అన్నారు.

డైరెక్టర్ రితేష్ రానా మాట్లాడుతూ, మా నిర్మాత చెర్రి హ్యాపీగా వున్నారు. నా డైరెక్షన్ టీకి థాంక్‌యూ. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరు పేరున థాంక్‌యూ. ఈ సినిమా చేసిన సింహకి థాంక్‌యూ. అందరూ మూవీ చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

యాక్టర్ సత్య మాట్లాడుతూ, సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ముందుగా ఆడియన్స్‌కి థాంక్స్. ఈ సినిమాకి చెర్రీగారు అడిగిన దాని కంటే ఎక్కువే ఇచ్చారు. వెన్నెల కిషోర్ అన్న, అజయ్ అన్న అందరూ చాలా సపోర్ట్ చేశారు. ఆడియన్స్ అందరూ చాలా బాగా చేశానని అభినందిస్తున్నారు. అందరికీ థాంక్స్ అని అన్నారు. నిర్మాత చెర్రీ మాట్లాడుతూ, ఈ సినిమాని ఇంత సక్సెస్ చేసిన ఆడియన్స్ అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాగుందని మెసేజ్ పెట్టడంతో పాటు టికెట్లు దొరకట్లేదని మెసేజ్‌లు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, జాతి రత్నాల తర్వాత అంతమంచి ఎంటర్టైన్మెంట్ ఉన్న సినిమా ఇదే అనుకుంటున్నాను. ఆడి యన్స్ హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమా అవకాశం ఇచ్చిన నవీన్‌కి, రవికి ధన్యవాదాలు. ఈ సినిమా వెరీవెరీ బ్లాక్‌బస్టర్. సత్య అద్భుతమైన కెమిస్ట్రీతో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని పెద్ద సక్సెస్ చేసిన తెలుగు ఆడియన్స్‌కి ధన్యవాదాలు అన్నారు.



డైరెక్టర్ గోపీ మలినేని మాట్లాడుతూ. టీమ్ అందరికీ కంగ్రాట్యులేషన్ అండ్ బింగ్ థాంక్స్. గత10 రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో వరదలతో కూడిన డిప్రెషన్‌లో ఉన్నాం. ఆ డిప్రెషన్ నుంచి బయటకు తీసుకొచ్చే ఫిలిం ఇది. 100% మంచి రిలీఫ్. సత్య శ్రీ సింహకి థాంక్యూ వెరీమచ్ అన్నారు.

డైరెక్టర్ శివనిర్వాణ మాట్లాడుతూ, సినిమా చాలా గ్రిప్పింగ్‌గా వుంది. చాలా ఎంటర్టైనింగ్‌గాఫీల్ అయ్యాను సినిమాలో కామెడీతో పాటు, బ్యూటీఫుల్ విజువల్ కొరియోగ్రఫీ ఉంది. మంచి మ్యూజిక్ ఉంది. కాలభైరవని మూడో హీరో అనిచెప్తాను అద్భుతంగా చేశారు అన్నారు.

డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, రితేష్ వర్క్‌కి నేను పెద్ద ఫ్యాన్‌ని. విజువల్‌గ్రామర్ విజువల్ కామెడీ ఉన్న డైరెక్టర్ తను. సినిమాని బ్యూటీఫుల్‌గా తీశారు. సత్యలాంటి యాక్టర్‌తో పని చేయడం బ్లెసింగ్స్. బ్లాక్ బస్టర్ అందుకున్న టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్ అని అన్నారు.

డైరెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, నేను ఆ సినిమా చూశాను. సూపర్‌గా వుంది. అంతమంచి సక్సెస్ అందుకున్న నిర్మాతకు, టీం అందరికి కంగ్రాట్స్. సత్యస్టార్ కమెడియన్ అయిపోయారు. ఇలానే అందరినీ నవ్వించాలి. అందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ, సినిమా సూపర్‌ఉంది. రితీష్ రైటింగ్ బ్రిలియెంట్‌గా వుంది. సత్యపెర్ఫామెన్స్‌చేసిన తర్వాత సీన్ రాయాలంటే భయమేస్తుంది. సింహ అద్భుతంగా చేశారు. సినిమాని చాలా ఎంజాయ్ చేశాను. మూడో పార్ట్‌కోసం ఈగర్‌గా వెయిట్‌చేస్తున్నామని అన్నారు.


కృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## దేవరకద్ర ఎమ్మెల్యేకు సిఎం పరామర్శ

### చిత్రపటానికి నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ద్వాదశదినకరమ్మకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం సీసీకుంట మండలం దమగ్నాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దంటూ కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపారు. మధ్యాహ్నం హెలీక్యాప్టర్ ద్వారా దమగ్నాపూర్ చేరుకున్న సీఎంకు మంత్రి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు స్వాగతం పలికారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్‌లో దమగ్నాపూర్ చేరుకున్న సీఎం కార్యక్రమం అనంతరం తిరిగి హెలీక్యాప్టర్‌లోనే బేగంపేటకు చేరుకున్నారు. సీఎం రాక నేపథ్యంలో ఎస్పీ జానకీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎంతోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి, కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, కశిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, చిట్టెం పర్ణికారెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్,వనపర్తి కలెక్టర్లు విజయేంద్ర బోయి, ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎస్ మోహనారావు, ఎస్పీ జానకీ, తదితరులు ఉన్నారు.



## సిఎం సహాయ నిధికి సువెన్ లైఫ్ సైన్సెస్ రూ.2 కోట్లు విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** తెలంగాణ సిఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధికి సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ రూ.2 కోట్లు విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఈ కంపెనీ సీఈవోఅండ్ చైర్మన్ వెంకట్ జాస్తి కలిసి చెక్‌ను అందజేశారు.

## నిబంధనల మేరకే డ్రగ్స్ నియంత్రణ దాడులు

### అరికో కేఫ్ ఆరోపణలు అవాస్తవం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని డ్రగ్ ఫ్రీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అరికో కేఫ్‌పై నిబంధనల మేరకే దాడులు నిర్వహించి ఐస్‌క్రీమ్ తయారీలో 100 పైపర్స్ విస్కీని వినియోగిస్తున్న విషయం గమనించి కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అరికో కేఫ్‌లో ఐస్‌క్రీమ్‌ని విస్కీతో తయారు చేసి కస్టమర్లకు అమ్ముతున్నారని ముఖ్యంగా మైనర్లకు కూడా అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం వచ్చిందన్నారు. దీంతో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖకు చెందిన స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం అరికో కేఫ్‌పై రెక్కీ నిర్వహించి మద్యం ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని నిర్ధారించుకున్న తరువాత డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఐస్‌క్రీమ్ తయారీలో 100 పైపర్స్ విస్కీ వినియోగించడం గమనించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటన జరిగిన వారం రోజుల తరువాత అరికో కేఫ్ యాజమాన్యం సంఘటనపై ఎక్సైజ్ అధికారులపై రూ.25 వేలు అడిగారని అవాస్తవ పత్రికా ప్రకటన విడుదల చేశారని పేర్కొన్నారు. అడిగిన డబ్బులు ఇవ్వనందునే దాడి చేసి కేసులు నమోదు చేశారని చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. మద్యం దుర్వినియోగం చేయడం ఎక్సైజ్ శాఖ పరిధిలోకి వస్తుందనీ, అందువల్లనే అరికో కేఫ్‌పై దాడులు నిర్వహించి కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మహ్మద్ ప్రవక్త బోధనలు యావత్ ప్రపంచానికి దిక్సూచి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** మిలాద్-ఉన్-నబీ పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజని అన్నారు. శాంతి, సోదరభావం,కరుణ,ధర్మబద్ధ జీవనాన్ని చాటి చెప్పే మహ్మద్ ప్రవక్త బోధనలు యావత్ ప్రపంచానికి దిక్సూచి లాంటివని ముఖ్యమంత్రి అన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ప్రజా పాలనలో సముచిత ప్రాధాన్యం ఉంటుందని, ముస్లింల సామాజిక ఆర్థిక అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సిఎం భరోసా ఇచ్చారు.

**మహ్మద్ ప్రవక్త సూక్తులు మానవాళికి అనుసరణీయం : మంత్రి కొండా సురేఖ**

మహ్మద్ ప్రవక్త ప్రవచించిన శాంతి, సౌభ్రాతృత్వం కరుణ, ధార్మిక చింతన సకల మానవాళికి అనుసరణీయమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త ప్రవచనాలు మనిషిని ఉత్తమ మార్గంలో పయనించేలా దారి చూపుతాయని పేర్కొన్నారు. గంగా జమున సంస్కృతికి నిదర్శనంగా నిలిచే తెలంగాణ రాష్ట్రంలో లౌకిక స్ఫూర్తి పరిఢవిల్లేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తన కృషికి సదా కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అల్లా దయంతో తెలంగాణ రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు.. మహేష్ నిదర్శనం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ సెప్టెంబరు 15, పభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు హైకమాండ్ నుంచి మంచి గుర్తింపు వుంటుంని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ ఒక తాజా ఉదాహరణ అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరాభవన్ ముందు జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ను అభినందించారు. పిసిసి బిసి వ్యక్తికి ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. గత పదిసంవత్సరాలు బిఆర్‌ఎస్ పాలనలో అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని, అక్రమ కేసులు ఎదుర్కొంటున్నారని అయినా వారు కాంగ్రెస్ గెలుపుకోసం కష్టపడి నిలబడి పనిచేశారని ఆయన గుర్తుచేసుకున్నారు. అనేక పోరాటలతో తెచ్చుకున్న తెలంగాణను అప్పులపాలు చేసి ఒకటోతారీఖు జీతాలు ఇవ్వని దుస్థితికి నెట్టారని ఆవేదన చెందారు. ఎన్నికల్లో బిఆర్‌ఎస్ బిజెపి పార్టీలను ప్రజలు బొందపెట్టారని ఆయన తెలిపారు

**బిజెపి కుట్రలను కార్యకర్తలు తిప్పికొట్టాలి : మంత్రి ఉత్తమ్**

బిజెపి కుట్రలను ప్రతి కార్యకర్తలు తిప్పికొట్టాలని నూతన టిపిసిసి అధ్య క్షుడి నేతృ త్వంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసేం దుకు సంస్థా గతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేసేం దుకు పనిచేయాలని అన్నారు. ఓబిసి నాయకుడు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతి కార్యకర్తను వచ్చే ఎన్నికలనాటికి ఒక మిలిటెంట్‌గా తయారించాలని ఆయన సూచించారు.మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో 17కు 17పార్లమెంటన సీట్లు గెలిచి రాహుల్ ప్రధానికావడానికి బాటలు వేస్తామని ఆయన అన్నారు.



**నేను స్ట్రిక్ట్‌గా ఉంటాను అందుకే రేవంత్ ప్రిన్సిపాల్ అంటారు.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ**

నేను స్ట్రిక్ట్‌గా ఉంటాను అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నన్ను కాలేజి ప్రిన్సిపాల్ అంటూ సంబోధిస్తారని తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ స్వోత్కర్షలు చెప్పుకున్నారు. నేను ఎంత స్ట్రిక్టో అంతాగా ప్రేమిస్తానని ఆమె తెలిపారు. మహేష్‌కుమార్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించడం ఒక మంచి నిర్ణయం అని ఆమె అన్నారు.

**రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టండి : సీనియర్ నేత విహెచ్**

రేవంత్‌రెడ్డి.. నీకు దండం పెడుతున్నా బిసి కులగణన చేపట్టండి అని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంత రావు అన్నారు. బిసిలు బిసిలు కొట్టుకొంటే పిసిసి వేరేవాళ్లకు పోతుందని అందుకే నేను మహేష్‌కుమార్‌కు సపోర్టుచేస్తున్నా అని హనుమంతరావు తెలిపారు.30 ఏళ్ళ నుంచి కాంగ్రెస్‌లో ఉన్న కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు.కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం సాధించే గురుతర బాధ్యత

## అట్టహాసంగా గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ పట్టాభిషేకం

**హైదరాబాద్ సెప్టెంబరు 15, పభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడి పట్టాభిషేకం అట్టహాసంగా ఆదివారం జరిగింది. మహేశ్‌కుమార్ నివాసం నార్సింగ్ నుంచి గాంధీభవన్ వరకు కాంగ్రెస్ తివర్ణపతాకాలతో వీధులు అలంకరించారు. మహేష్‌కుమార్ అభిమానులు దారిపొడుగనా ప్లెక్సీలు హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ఆనందంను వ్యక్తపరిచారు. భారీ ప్రదర్శనతో వేలాదిగా అభిమానులు,కార్యకర్తలు తరలివచ్చారు. నార్సింగిలోని తన నివాసం నుంచి గన్‌పార్కు మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గుర్రాలు, ఒంటెలు, బతుకమ్మలు, ఆదివాసి నృత్యాలతో ర్యాలీ ఉత్సాహబరితంగా సాగింది. ఉదయం నార్సింగ్‌లోని ఆయన నివాసంలో టిటిడి నుంచి వచ్చిన వేదపండితలు ఆశిర్వచనం ఇచ్చారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో ప్రత్యేక పూజలు చేశారు.ఉదయం నుంచే మహేష్‌కుమార్ గౌడ్ నివాసానికి వందలాది మంది కార్యకర్తలు నేతలు చేరుకున్నారు. వందలాది కార్లత ర్యాలీ ఉదయం 11:30కి బయలు దేరింది. మధ్యాహ్నం ఒంటిగంట నలుబైకి గన్‌పార్క్‌కు చేరుకొంది మహేష్‌కుమార్ గౌడ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పించారు. ఆయనతో ఇంచార్జీ దీపాదాస్‌మున్షి, మంత్రిపొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఉన్నారు.గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాలి ఇచ్చి 1:50కి మహార్యాలీగా గాంధీభవన్‌కు బయలుదేరారు. దాదాపు గంటపాటు ర్యాలీ సాగింది. 2:45కు మధ్యాహ్నం గాంధీభవన్ చేరుకోగా అక్కడ బాణసంచాను కాల్చుతూ ఆహ్వానం పలికారు. అప్పటికే గాంధీభవన్‌కు సింఎం రేవంత్‌రెడ్డి ఏఐసిసి నాయకులు ఎంపిలు మంత్రులు,ఎమ్మెల్యలు ఎమ్మెల్సీలు ఇతర నేతలు కార్యకర్తలు చేరుకున్నారు. అనంతరం పిసిసి అధ్యక్ష భవనంలో3:45వరకు పూజలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆయనకు పదవి బాధ్యతలు అప్పగించారు. నూతన అధ్యక్షుడికి అభినంధనలు తెలిపారు. అనంతరం ఇందిరాభవన్ ముందు కార్యకర్తలు అభిమానులు సమావేశంలో పాల్గొన్నారు.

## రాహుల్ ప్రధాని అయితే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్

### సభ్యత్వ నమోదుకు ఆన్‌లైన్ సదుపాయం ప్రారంభం

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** చట్టసభల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలంటే దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. ఆదివారం మహిళా కాంగ్రెస్ 40వ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్నికూడా ఆమె ప్రారంభించారు. ఏఐసిసి మహిళ కాంగ్రెస్ ఆదేశాల మేరకు దేశ తొలి మహిళా ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ మహిళాకాంగ్రెస్‌ను 40ఏళ్ళ క్రితం ప్రారంభించారని గుర్తుచేశారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ పనిచేస్తుందని ఆమె అన్నారు. ఆర్థిక ప్రోత్సాహకాలు మహిళలకు అందజేసి ఆర్థికస్వావలంభనతో సామాజిక రాజకీయ చైతన్యం పెపొందించేందుకు కాంగ్రెస్ తన విధానాలను రూపొందించుకొందని అందుకే మహిళా కాంగ్రెస్‌ను ఏర్పాటు చేసుకొందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయాలలో ఉన్నత పదవులు కల్పించడానికి తొలి మహిళా ముఖ్యమంత్రిని,తొలిగవర్నర్‌లను ఐదు దశాబ్దాల క్రితం చేశారని సునీతారావు అన్నారు. మహిళలు దేశరాజ్యాధికారంలో సగభాగం పొందితేనే ఇందిరగాంధీకి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమవు తామని ఆమె అన్నారు. రాజకీయాల్లో మహిళలు రాణించాలని అందుకే మహిళా కాంగ్రెస్‌లో 100రూపాయల రుసుముతో సభ్యత్వం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు.

## అసాధారణంగా అఖిల భారత సంగీత, నృత్య పోటీ ప్రదర్శనలు

### ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** భారతీయ సాంస్కృతిక, సాహిత్య, కళారంగాల్లో వేమరాజు నరసింహారావు స్థాపించిన నవ్యనాటక


జాతీయస్థాయి ఆల్‌ఇండియా సంగీత నృత్య పోటీప్రదర్శనల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్, వసుంధర, సుధామాల తదితరులు

సమితి 66 యేళ్లుగా విశేషసేవలందిస్తూ ఇప్పటివరకు 48 యేళ్లుగా జాతీయస్థాయిలో అఖిల భారత సంగీత నృత్య పోటీ ప్రదర్శనలు నిర్విరా మంగా నిర్వహిస్తూ చేస్తున్న సేవ, ప్రోత్సాహం అనితరసాధ్యం, అపూర్వమని ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి. రమణాచారి అన్నారు. 49వ అఖిల భారత సంగీత నృత్యపోటీలు ఈ నెల 19నుండి 26వరకు నిర్వహించ తలపెట్టిన పోస్టర్‌ను రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమణాచారి సంస్థ అధ్యక్షుడు వి.విజయ కుమార్, ఛైర్మన్ ఎన్.సుధామాల, కోఛైర్మన్ ఆకుల రజత్, జి.వసుంధర, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.సుధారాణి తదితర కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవి ష్కరించారు. ఈ పోటీలకు 384 ఎంట్రీలు వచ్చాయన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎక్కువగా మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్, తెలంగాణ రాష్ట్రాల నుండి ఆయా కళాకారులు పోటీపడుతున్నారని తెలిపారు. నృత్యపోటీలు 19 నుండి 26వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో, సంగీత పోటీలు కోఠిలోని శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషానిలయంలో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కళాకారులకు ఉచితంగా తుల్జాభవన్‌లో వసతి, నృత్యకళాకారులకు తెలుగు విశ్వవిద్యా లయం, సంగీత కళాకారులకు తెలుగుభాషానిలయంలో భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు రమణాచారి చెప్పారు. 19న పోటీల ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.లక్ష్మీనారాయణ పాల్గొం టారని, 26న సాయంత్రం పోటీల ముగింపు సభ, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

## సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపండి

### ఒవైసిలకు భయపడే విమోచన దినోత్సవం నిర్వహించడం లేదు

### సిఎం రేవంత్‌రెడ్డికి బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఓవైసీలకు భయపడే రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించడం లేదని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సెప్టెంబరు 17వ తేదీ విషయంలో గతంలో బిఆర్‌ఎస్ కూడా ఓవైసీలకు భయపడే విమోచన దినోత్సవం నిర్వహించలేదన్నారు. బిఆర్‌ఎస్ సర్కార్‌లో ఉన్నప్పుడు సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన దినోత్సవం అంటుందన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కోక్కరు ఒక్కోక్క పేరుతో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను విస్మరిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్వహించడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఈ సారి కూడా రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎంకు భయపడి సెప్టెంబరు 17ను విమోచన దినోత్సవంగా జరపడం లేదన్నారు.

బిఆర్‌ఎస్ ప్రభుత్వ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా సెప్టెంబరు 17ను విమోచన దినంగా కాకుండా ప్రజాపాలన దినంగా జరుపుతామని ప్రకటించడం తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న మజ్లిస్ పార్టీకి భయపడో, ముస్లింల ఓట్ల కోసమే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించకుండా ప్రజాపాలన దినంగా జరపాలని నిర్ణయించడం ముమ్మాటికి ప్రజాద్రోహమే అన్నారు. 17ను ప్రజాపాలన దినంగా జరపాలన్న తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలనేది ఒక్క బిజెపి డిమాండ్ కాదు, యావత్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలూ సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డి, కెసిఆర్ ఎంఐఎం తొత్తులే!

### బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ ఎంఐఎం పార్టీ తొత్తులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య ఆరోపించారు. షాద్‌నగర్ పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, వెంకటేష్ గుప్త, శేరి విష్ణువర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, మల్చలం మురళీ, చెట్ల వెంకటేష్, శ్రీనివాస చారి, శ్యామ్ సుందర్, రంగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన దినోత్సవం అని ప్రకటించడం కేవలం ఎంఐఎం పార్టీని సంతృప్తి పరచడం కోసమే అని, తెలంగాణ విమోచనం కోసం ఎంతోమంది అమరులయ్యారని, వారి త్యాగాలను గుర్తించ డానికి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సమాజం భావిస్తుందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా విమోచన దినోత్సవాన్ని జరపలేదని, సెప్టెంబరు 17 చరిత్రను మాట్లాడినా విమోచన దినోత్సవాన్ని జరపకుండా కేసీఆర్ ప్రభుత్వం ఎంఐఎంను సంతృప్తి పరిచారన్నారు. తెలంగాణ విమోచనంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభ బాయి పటేల్ విగ్రహాన్ని గుజరాత్ తరహాలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కూడా ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికిందరాబాద్ పరేడ్ గ్రౌం డ్స్‌లో జరగబోయే ఉత్సవాల్లో తెలంగాణ వాదులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శిఖావత్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె. నర్సింహ, గట్టోజి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య


బోరబండ నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారత్ ట్రస్ట్, ఎఐజి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు తదితరులు

## ఆరోగ్య రక్షణకు పౌష్టికాహార పద్ధతులు పాటించడం అవసరం

### మెగా ఉచిత వైద్యశిబిరంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన సమయం కేటాయించి జాగ్రత్తలు పాటించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్. వెంకయ్యనాయుడు అన్నా రు. ఆదివారం బోరబండ నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణభారత్ ట్రస్ట్ వెంకటాచలం హైదరాబాద్ చాప్టర్, ఎఐజి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్.కె.లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె, నరాలు, ఊపిరితిత్తులు, జీర్ణకోశం, స్త్రీ సంబంధిత, సాధారణ వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు పాతకాల పద్ధతులను, ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలన్నారు. ప్రస్తుతం మనం తీసుకునే ఆహారంతో పాటు పీల్చు కునే గాలితో సహా కాలుష్యమయంగా మారిందని ప్రకృతి సిద్ధంగా సహాయ సిద్ధంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను సైతం గుర్తుచేశారు. ప్రసుత్తం తాను ఇంత ఆరోగ్యంగా ఉండటానికి తన అమ్మమ్మ చేసిన వంటకాలను గురించి గుర్తు చేశారు. అదేవిధంగా సెల్‌ఫోన్లను వాడటం తగ్గించాలని నిత్యం వ్యాయామం, యోగా వంటి మంచి అలవాట్లు అలవరుచుకోవాలన్నారు. పిల్లలకు ఆహారపు అలవాట్లలో బర్గర్లు, ఫీజ్జాలు వంటివి అస్సలు ధరిచేరనివ్వద్దన్నారు.

రాగి సంగటి వంటి పౌష్టిక ఆహా రాలను తీసుకోవడం ఎలాంటి అనారోగ్యాల పాలు కాకుండా ధృడంగా బలంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్, ఏఐజి ఆసుపత్రి ఇలాంటి సేవా కార్యక్రమాలను బస్తీలలో నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు, అట్లూరి రామకృష్ణ, జూబ్లిహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెడ్ బీజేపి ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి, ఎర్రగడ్డ బీజేపి సీనియర్ నాయకులు గూడురి శ్రీధర్‌రెడ్డి, బోరబండ బీజేపి అధ్యక్షులు కొత్త వెంకటేష్, బంగారు ప్రశాంత్, కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఇపి, సిపిఎస్‌లను కేంద్రం రద్దు చేయాలి

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఆ ఎన్ఈపీ, సీపీఎస్‌లపై కేంద్ర ప్రభుత్వం గారడీ మాటలను మానుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. పీఎఫ్ఆర్‌డీఏను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసింది. ఆదివారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహించినట్టు రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డితోపాటు జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో చేసిన పలు నిర్ణయాలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మీడియాకు తెలిపారు. పీఆర్‌సీ నివేదికను త్వరగా తెప్పించుకుని సంఘాలతో చర్చించి వెంటనే అమలు చేయాలి. పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాని.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తీర్మానం చేశారు. గురుకుల పాఠశాలల సమయాపాలనను పునః సమీక్షించి.. శాస్త్రీయంగా రూపొందించాలి. మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి టీచర్ల వేతనాలను 010 హెడ్ కింద చెల్లించాలి. కేజీబీవీ, యూఆర్ఎస్ టీచర్లకి మరియు సమగ్రశిక్ష ఉద్యోగులకి మినిమం టైమ్ ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలని తీర్మానం చేసినట్టు వారు తెలిపారు.

# ముంబయిలో ఏకైక మహిళా శిల్పి..



నాన్న అందమైన విగ్రహాలను తీర్చిదిద్దుతారు. ఆమెకేమో వాటిపై ఆసక్తే లేదు. అలాంటి రేష్మాకాతు ఆయనకు వారసురాలిగా.. ముంబయిలో గణపతి విగ్రహాలను తయారుచేసే ఏకైక మహిళగా ఎలా మారారంటే..

ఎందుకు నాన్నా.. నా సన్మాన కార్యక్రమాలకు ఎప్పుడూ రావు అని రేష్మని అడిగేవారట తండ్రి విజయ్‌ఖాతు. దానికామె నాకు సినిమాలంటే ఆసక్తి. ఈ విగ్రహాల తయారీ నావల్ల కాదు అనేదట. ఆయనా నవ్వి ఊరుకునేవారు. వీళ్లది ముంబయి. అది 2017 వినాయక చవితికి సరిగ్గా నెలరోజుల సమయమే ఉంది. అకస్మాత్తుగా విజయ్ చనిపోయారు. ఇంకా విగ్రహాలను తీర్చిదిద్దాలి. ఆ పనంతా ఆయనే స్వయంగా చూసుకునే వారు. ఆర్డర్లు ఇచ్చినవారంతా గొడవ చేస్తారుని అనుకుందట రేష్మ. కానీ వచ్చినవారిలో విగ్రహాలు సకాలంలో అందవేమోనన్న కంగారు ఉన్నప్పటికీ.. ఆయన చనిపోవడమే పెద్ద లోటుగా భావించడం రేష్మను కదిలించింది. అందుకే మూడోరోజునే తండ్రి వర్క్‌షాప్ బాధ్యతలు తీసుకుంది. రేయింబవళ్లు దగ్గరుండి చకాచకా ఆర్డర్లు పూర్తిచేయించి, అందించింది. మా తాత తరంలో 1947లో వర్క్‌షాప్ ప్రారంభమైంది. చవితి సమయంలోనే వినాయక విగ్రహాలకు డిమాండ్ అనుకుంటారు.కానీ మా ఇంట్లో ఏడాది పొడవునా ఆ సందడి ఉంటుంది. కాబట్టి నాకూ ఆ కళ అబ్బింది. కాకపోతే దానిలోకి వెళ్లడానికే సంకోచించా. కొంతమంది కొన్నేళ్లుగా మా వద్దే విగ్రహాలు తీసుకుంటున్నామని చెప్పినప్పుడు నాన్నకున్న గౌరవ మర్యాదలు అర్థమయ్యాయి. అతి పెద్ద విగ్రహాలు చేయడంలో ఆయనకి మంచి పేరుంది. అందుకే నాన్న వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకున్నా. నాన్న చనిపోయినా మా వర్క్‌షాప్‌లో పనిచేసే కళాకారులు ఆయన మీద గౌరవంతో కొనసాగుతున్నారు. వాళ్లని నేను నడిపిస్తున్నా. ఇది చాలా పెద్ద బాధ్యత. నాన్న నేర్పిన పాఠాలే ముందుకు నడుపుతున్నాయి. అంటోంది 39 ఏళ్ల రేష్మ. తండ్రి చనిపోయినా సకాలంలో ఆర్డర్లు పూర్తిచేయడంతో పాతవాళ్లు కొనసాగడమే కాదు కొత్తవాళ్లూ అవకాశమిచ్చారు. తగ్గట్టే ఈమె తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ముంబయి వ్యాప్తంగా విగ్రహాలను తయారుచేసే ఏకైక మహిళా శిల్పిగా నిలవడమే కాదు.. మంచి పేరు సంపాదించుకుంది రేష్మ.

# మానవత్వం చూపిన మహిళా అంబులెన్స్ డ్రైవర్



**వయనాడ్‌లో భారీ వర్షం. ప్రకృతి విలయతాండవం చేసింది. కొండచరియలు విరిగిపడ్డాయి. వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. మరెందరో కొన ఊపిరితో శిథిలాల కింద చిక్కుకున్నారు. సైన్యం మోహరించి వారిని రక్షించడానికి అహోరాత్రులు శ్రమపడింది.**

గాయపడినవారిని క్షణాల్లో ఆసుపత్రికి తరలిస్తేనే ప్రాణాలు నిలుస్తాయి. అటువంటి విపత్కర పరిస్థితుల్లో మానవత్వాన్ని ప్రదర్శించిన మహిళా అంబులెన్స్ డ్రైవర్ దీపా జోసెఫ్ మనోగతమిది.

బాల్యం నుంచి వాహనాలను నడపడమంటే ఇష్టం. మాది కేరళలోని కోజికోడ్. సరదాగా ప్రారంభించిన డ్రైవింగ్, ఆ తర్వాత కుటుంబ ఆర్థికపరిస్థితులు బాగోక 2016లో హెవీ వెహికల్ లైసెన్స్ కూడా తీసుకోవాల్సి వచ్చేలా చేసింది. ఆ తర్వాత విమెన్స్ కాలేజీ బస్సు డ్రైవర్‌గా చేరా. లాక్‌డౌన్‌తో ఉద్యోగం పోయింది. అదే సమయంలో కొవిడ్ బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ డ్రైవర్ల కొరత ఉన్నట్లు తెలిసింది. అప్పటివరకు కేరళలో అంబులెన్స్ వాహనానికి మహిళా డ్రైవర్లు లేరు. ప్రయత్నిస్తే 108 వాహన డ్రైవరుగా అవకాశం వచ్చింది. డ్రైవింగ్ సీటులో నన్ను చూసి చాలామంది ఎక్కడానికి సంశయించేవారు. ఓసారి కొవిడ్ బాధితుడి నా వాహనంలో ఆసుపత్రికి తరలించడానికి అతని బంధువులు సంశయించారు. అంతలో అక్కడున్న వాచ్‌మెన్ ఒకతను వాళ్లతో మహిళలకు మించి బాధ్యతను తీసుకోవడంలో మరెవరూ ఉండరన్నాడు. అప్పుడు కానీ వారికి నాపై భరోసా ఏర్పడలేదు.

**చీకట్లు ముసురుకున్నాయి...** నాకు పెళ్లైంది. ఓ పాప, బాబు, ఓవైపు డ్రైవర్‌గా, మరోవైపు కుటుంబంతో సంతోషంగా గడిచేది. ఆకస్మాత్తుగా పాప బ్లడ్ క్యాన్సర్‌కు గురైంది. ఉద్యోగం మానేసి పాప దగ్గరే రాత్రింబవళ్లు ఉన్నాను. తనను బతికించుకోవడానికి చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. తను మాకు శాశ్వతంగా దూరమైంది. తీవ్ర డిప్రెషన్‌కు గురై ఇంట్లోనే ఉండిపోయా.

**మరవలేను......** వయనాడ్‌లో కొండచరియలు కూలిన విపత్తులో బాధితులకు సమయానికి అంబులెన్స్ సౌకర్యం అందడం లేదని వార్తల ద్వారా తెలిసింది. శిథిలాల్లో చిక్కుకున్నవారిని వెంటనే ఆసుపత్రికి చేర్చడానికి వాహనాలెక్కువ లేవని, మృతదేహాలను తరలించడానికి ఫ్రీజర్ బాక్స్‌లతో ఉన్న అంబులెన్స్‌ల డిమాండ్ ఉందని తెలిసింది. వారికి సాయపడాలని వయనాడ్ వెళ్లా. మెప్పాడి, ముందక్కాయ్ వద్ద గతంలో కొండచరియలు విరిగిపడినప్పుడు పాడైన శవాలెన్నో తరలించా. అయితే దానికిమించి వయనాడ్‌లో దుర్భరమైన పరిస్థితులను చూశా. ఆ హృదయవిదారకమైన దృశ్యాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. సహాయకార్యక్రమాల్లో శిథిలాల కింద నుంచి గాయపడినవారిని, మృత దేహాలను వెలికి తీసేవారు. అలా బయటపడిన వారిలో తమవాళ్లు ఉండకూడదని చాలామంది ప్రార్థించడం చూశా. పసిపిల్లల తల్లిదండ్రుల కోసం, ఒంటరి మహిళలు కుటుంబీకుల కోసం ఏడ్చేవారు. విడివిడి అవయవాలు, గుర్తుపట్టలేనంతగా తెగిపోయిన శరీరభాగాలతో. రోదనలతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. మార్చురీ కుళ్లిన దేహాల దుర్వాసన వచ్చేది. ఆ తర్వాత మరిన్ని అంబులెన్స్‌లు రావడంతో కొంత డిమాండ్ తగ్గిందంటున్న దీప కేరళలో తొలి మహిళా అంబులెన్స్ డ్రైవర్ కొవిడ్‌లో ఈమె అందించిన సేవలకుగానూ పద్మినీ వార్కే అవార్డు కూడా అందుకుంది.



# బ్లాక్ ఫుడ్స్‌లో పోషకాలు





**నలుపు, నీలం.. మొదలైన రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్‌గా చెప్పుకోవడం తెలిసిందే..** ఆంథోసయనిన్స్ అనే పిగ్మెంట్లు వీటిలో అధికంగా ఉంటాయట. వీటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయి. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు కూడా ఇదే కోవకు చెందు తాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గుర్తించి తెలుసుకుందాం..

**నల్ల దాక్ష...** పుల్లగా తియ్యతియ్యగా ఎంతో రుచిగా ఉండే నల్ల ద్రాక్ష పండ్లలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొవ్వులు చాలా తక్కువగా ఉండం వల్ల బరువు తగ్గాలకునే వారు, గుండె జబ్బులున్న వారు వీటిని తీసుకోవచ్చు. వీటిని నేరుగానైనా తినచ్చు. సలాడ్స్, స్మూతీస్, జామ్స్.. రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చు.

**నల్ల నువ్వులు ...** నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసుకోవడం, వీటిని సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం బ్రెడ్ స్మూతీస్- సూప్స్ తయారీలో భాగం చేయడం.. ఇలా నల్ల నువ్వులను ఎన్నో రకాలుగా వాడచ్చు. రోజూ 2.5 గ్రాముల చొప్పున వీటిని తీసుకోవడంవల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యనాల్లో వెల్లడైంది. ఇక ఇందులో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు. వంటి సమస్యలు దరిచేరకుండా కాపాడతాయి.. నల్ల నువ్వుల్లో విటమిన్ 'బి', జింక్, మెగ్నీషియం, కాపర్, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతాయి. ఎండ వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతో పాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు.

# పిల్లలతో స్నేహం ..



**కొంత మంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా** ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి.

తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది.

క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవు తుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయతిననంచమని చెప్పాలి. . చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది.



# దోమల్ని స్టైల్‌గా తరిమికొడదామా?



ఎవరిని పలకరించండి.. డెంగ్యూ, మలేరియా జ్వరాలంటూ చెపేవారే! అవును మరి..కాస్త చినుకులు పడ్డాయో లేదో దోమలు చుట్టుముట్టేశాయి. ఇంట్లో ఉంటే మస్కిటో రెపల్లెంట్‌లు పెట్టో, దోమ తెరల మాటున దాక్కునో తప్పించుకోవచ్చు. మరి బయటకి వెళితే! ఇక పిల్లలతో వచ్చే తిప్పలు సరేసరి. దోమలున్నాయన్నా మాట వినరు. అందుకే వీటిని తెచ్చుకుంటేసరి. ఇవన్నీ దోమలను మన దగ్గరకు రానివ్వని 'యాంటీ మస్కిటో బ్రేస్‌లెట్లు. వీటిని చర్మానికీ ఆరోగ్యానికి హాని కలిగించని ఎసెన్షియల్ ఆయిల్‌తో నింపేస్తారు. కొన్నింటికి కొన్ని రోజులకోసారి లోపలి ఎసెన్షియల్ ఆయిల్‌ని రిప్లేస్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇదంతా శ్రమ అనుకుంటే అల్ట్రాసోనిక్ రకాలను ఎంచుకోవచ్చు వీటిని నుంచి వచ్చే శబ్దంతో దోమలు పరారవుతాయి. వాచ్‌కీ యాక్సెసరీలకి అడ్డు అనిపిస్తే బటన్ రూపంలో ఉన్నవాటిని తెచ్చుకోండి. ఏదైనా సరే.. స్టైలిష్ లుక్ ఇవ్వడం ఖాయం. పిల్లలకైతే కార్టూన్ క్యారెక్టర్లతో వచ్చేస్తున్నవి తెగ నచ్చేస్తాయి. ఇంకెందుకు ఆలస్యం.. ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. కొత్త లుక్‌తోపాటు భద్రత కూడా భలే కాంబినేషన్ కదూ!













# బఫే ల్యాడర్



కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు..కూర, చారు, పచ్చడి, రసం..ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు..అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయను కోండి.. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందిందే 'బ ఫే ల్యాడర్' ఇందులో అన్న, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్. ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

# పంచమవేదం



పైకి అన్నదమ్ముల కథగానే కనిపించినా..మన అభ్యుదయానికి అవసరమైన సర్వధర్మాలకూ ఆధారం మహాభారతం. అందుకే భారతంలో లేనిది లోకంలో ఉండదని, లోకంలో ఉన్నదంతా ఆ ఇతిహాసంలో ఉందని పండితులు తేల్చి చెప్పారు. సుమారు 300 పాత్రలతో ఉత్కంఠభరితంగా సాగిన భారతానినన మించిన కథ ప్రపంచంలోనే లేదు. సకల ధర్మాలకూ ఆధారం వేదం. ఇందులో కర్మకాండ, ఉపాసనాకాండ, జ్ఞానకాండ భాగాలున్నాయి. వేదాలు ప్రబోధించిన అంశాలన్నీ భారతంలో కనిపిస్తాయి. కౌరవ, పాండవ గాథను ఆధారంగా చేసుకొని వేద ధర్మాన్ని, వేదాంత విజ్ఞానాన్ని అందించాడు వ్యాసమహర్షి. కొన్ని ప్రత్యక్షంగా, మరికొన్ని పరోక్షంగా ఉండటం ఇందులోని విశిష్టత. ఇలా ...ాల్లోని ధర్మసారాన్ని సామాన్యులకు అందించటం వల్ల మహాభారతం పంచమవేదంగా ప్రసిద్ధమైంది. వైదికయజ్ఞ విశేషాలు, భగవద్గీత, విదురనీతి, యక్షప్రశ్నలు.. ఇలా అనేక విశేషాలనుగుదిగుచ్చిన గజమాల ఆ గ్రంథం. మహాభారతానినన అర్థం చేసుకోలేనివారు వేదాలను గ్రహించలేరని ఆదిపర్వంలో స్పష్టం చేశారు. ధర్మార్థకామమోక్షాలనే నాలుగు పురుషార్థాల్లోని అంశాలన్నీ అందులోనే ఉన్నాయి అన్నాడు వ్యాసుడు. ఇక ఆదికవి నన్నయ్య వేదవ్యాసుడి మహాభారతం ధర్మతత్త్వజ్ఞులకు ధర్మశాస్త్రం, ఆధ్యాత్మవేత్తలకు వేదాంతం, న్యాయ కోవిదులకు నీతిశాస్త్రం, కవులకు మహాకావనయం అని పిండితులంతా వేనోళ్ల మెచ్చుకుంటున్నారు అంటూ మహాభారతం గొప్పతనాన్ని ప్రశంసించాడు.

ఆధ్యాత్మికం

# ఇడ్లీ దోశ.. ఎంతో మేలు!



అమ్మో! బరువు పెరుగుతాం. ఆ ఇడ్లీ, దోశలు మేం తినం బాబోయ్..అనేఅమ్మాయిల సంఖ్యా ఇప్పుడు పెరిగింది. దాంతో రకరకరాల పాశ్చాత్య అల్పాహారాలకే వారు ఓటేస్తున్నారు. మీరూ అంతేనా? అయితే, ఆ అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన సమయం వచ్చింది. ఎందుకంటే, రుచిలో రాజీ పడకుండా, బరువు పెరగకుండా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారాలు మన దక్షిణాదికే సొంతమని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. అదెలా అంటే..

◆. దక్షిణాది రుచుల్లో ఇడ్లీ, దోశ, ఉప్మా, పొంగల్, బిసిబెళె బాత్, ఊతప్పం, అప్పం.. వంటివి కొన్ని ఇక వాటికి సాంబార్, చట్నీ కలిస్తే రుచి అమోఘం. సాధారణంగా మన టిఫిన్లలో పులియబెట్టే ప్రక్రియ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు ఎంతోన మేలు. వీటిల్లో ప్రధానంగా వాడే బియ్యం, పప్పుల్లో శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లూ, ప్రొటీన్లూ పుష్కలంగా ఉంటాయి. కండరాల మరమ్మతు, పెరుగుదలలో వీటి పాత్ర కీలకం.

◆ ఇక, దాదాపు మన వంటలనింట్లోనూ పసుపు, జీలకర్ర, ఆవాల్లాంటివి ఉండాల్సిందే. పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణదాలు..రుతుక్రమ సమస్యలను రానీయవు. జీలకర్ర, ఆవాలు జీర్ణ ప్రక్రియను సులభ తరం చేస్తాయి.

◆ కిచిడీ, బిసిబెలె బాత్ లాంటి అల్పాహారాల్లో చిక్కుళ్ల సహా పలు కూర గాయలు వాడటంవల్ల పీచు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి బరువు పెరగకుండా చూస్తాయి.

◆. ఇడ్లీ, ఉప్మా.. ఆవిరి పట్టడం, ఉడకబెట్టడం వంటి పద్ధతుల్లో తయారుచేయడం వల్ల ఆ పదార్థాలు పోషక సమగ్రతను కలిగి ఉంటాయి. దాంతో కొవ్వులు, కెలోరీలు తక్కువ పాళ్లలో ఉంటాయి. ◆.సాంబారు, చట్నీల్లో వాడే చింతపండు, కరివేపాకు, కొబ్బరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లను అందించి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ◆. రాగి దోశ లాంటి తక్కువ గ్లైసమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుంది. ఆకలినీ నియంత్రిస్తుంది. కాబట్టి, మన అల్పాహారాలు రుచికి రుచీ, ఆరోగ్యానికి ఆరోగ్యాన్నీ ఇస్తాయన్నమాట.

# మటర్ బర్ఫీ




**కావలసినవి:** పచ్చి బఠాణీలు-పావుకిలో, పాలపొడి, జీడిపప్పు పొడి, ఎండుకొబ్బరి పొఇ-కప్పు చొప్పున, పంచదార-2 కప్పులు, నెయ్యి-అరకప్పు, బాదడం పలుకులు-చెంచా

**తయరీ:** పచ్చి బఠాణీలను ఉడికించి..చల్లారాక నీళ్ల తీసేసి గ్రైండ్ చేయాలి.ఒక పాత్రలో నెయ్యి వేసి బఠాణీ గుజ్జును వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో పంచదార తీగ పాకం తయారుచేసి.. అందులో వేయించిన బఠాణీ పేస్టు వేసి, సన్న సెగ మీద ఉడికిస్తూ తర్వాత పాలపొడి వేయాలి. ఉండకట్టకుండా కలియ తిప్పుతుండాలి. దగ్గరపడిన తర్వాత ఎండుకొబ్బరి పొడి,జీడిపప్పు పొడి వేయాలి. పాత్రకు అంటుకోకుండా ఉన్నప్పుడు దించేయాలి. పళ్లెంలో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, పైన బాదం పలుకులు వేయాలి. చల్లారాక ముక్కలుగా చేసుకోవడమే.



# చెస్ ఒలింపియాడ్‌లో హారిక టీమ్ గెలుపు

**ఢిల్లీ:** చెస్ ఒలింపియాడ్‌లో భారత్ జోరుతో దూసుకుపోతోంది. ఈ చెస్ మ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు వరుసగా నాలుగో విజయం సాధించింది. బుడాపెస్ట్‌లో జరిగిన నాలుగో రౌండ్‌లో ద్రోణవల్లి హారిక నేతృత్వంలోని చెస్ జట్టు 3.5–0.5తో ఫ్రాన్స్‌ను ఓడించింది. టాప్ బోర్డులో ఆడిన హారిక 52 ఎత్తుల్లో కార్నెట్‌పై గెలిచింది. తానియా సచ్‌దేవ్ 50 ఎత్తులోలన బెన్మెస్బాను ఓడించగా, మిలియెట్ సోఫీతో గేమ్‌ను భారత్ చెస్ క్రీడాకారిణి వైశాలి డ్రా చేసుకోవడంతో ఇండియా విజయం ఖరారైంది. అలాగే మరో క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ 56 ఎత్తుల్లో మెజాజిపోర్‌ను ఓడించి జట్టుకు ఘన విజయం అందించింది. కాగా ఓపెన్ సెక్షన్‌లో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ నాలుగో విక్టరీ ఖాతాలో వేసుకున్నాడు. సెర్బియాతో పోరులో నల్లపావులతో ఆడిన అర్జున్ 4 ఎత్తుల్లోనే అలెగ్జాండర్ ఇండ్జిక్‌ను ఓడించాడు. సరనా అలెక్సీ తో గేమ్‌ను ప్రజ్ఞానంద డ్రా చేసుకున్నాడు.




# డైమండ్ లీగ్‌లో నీరజ్‌కు గోల్డ్ మిస్

**ఢిల్లీ:** డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో భారత్ స్టార్ జూవెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు తృటిలో గోల్డ్ మెడల్ మిస్ అయింది. దీంతో ఈ లీగ్‌లో రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ప్రతిష్టాత్మక లీగ్ పోటీల్లో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్, కేవలం ఒక్క సెంటీ మీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. దీంతో గ్రెనడాకు చెందిన పీటర్స్ అండర్సన్ 87.87 మీటర్లతో తొలి స్తానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ గేమ్‌లో తన మూడో ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన నీరజ్ తన ఆఖరి ప్రయత్నంలో మరింత తగ్గి 86.46 మీటర్లు దూరం జావెలిన్‌ను విసిరి రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 85.97 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. కాగా గత ఏడాది జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్‌లోనూ నీరజ్‌కు రెండో స్థానమే దక్కింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనూ అతనికి రెండో స్థానమే దక్కి రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. అయితే జురిచ్ డైమండ్ లీగ్‌లో నీరజ్ పాల్గొన లేదు. అయినప్పటికీ అతడు 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఈ జాబితాలో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లు, జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెటర్ 21 పాయింట్లు, చెక్ రిపబ్లిక్ జావెలిన్ త్రో స్టార్ జాకుబ్ 16 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

# కరేబియన్ లీగ్‌లో బార్బడోస్ అద్భుత విజయం

## అమెజాన్‌పై 32 పరుగుల తేడాతో విక్టరీ

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్–2024లో బార్బడోస్ రాయల్స్ మరో అద్భుత విజయం సాధించింది. కెన్సింగ్టన్ ఓవరాల్ వేదికగా గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగులు తేడాతో బార్బడోస్ రాయల్స్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో 206 పరుగుల భారీ లక్ష్యంతోనబరిలోకి దిగిన గయానా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 173 పరుగలకే పరిమితమైంది. గయానా బ్యాటర్లలో షాయ్ హోప్ 40 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో పాటు, మొయిన్ అలీ 33 పరుగులు, కీమో పాల్ 30 పరుగులతో తమ వంతు ప్రయత్నం చేసినప్పటికీ జట్టును మాత్రం గెలిపించలేకపోయారు. బార్బడోస్ బౌలర్లలో కేశవ్ మహ ఖరాజ్ 3 వికెట్లు పడగొట్టగా, హోల్డర్ 2 వికెట్లు



సాధించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బార్బడోస్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బార్బడోస్ ఓపెనర్ క్వింటన్ డికాక్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌లో 68 బంతులు ఎదుర్కొన్న డికాక్ 8 ఫోర్లు, 9 సిక్సలతో 115 పరుగులు చేశాడు. డికాక్‌కు ఇదే తొలి సీపీఎల్ సెంచరీ కావడం గమనార్హం. అతడితో పాటు, హోల్డర్ 10 బంతుల్లోన 28 పరుగులు, 3 సిక్స్‌లు, ఒక ఫోర్‌తో మెరుపులు మెరిపించాడు. ఇక ఈ విజయంతో బార్బడోస్ రాయల్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ 5 మ్యాచ్‌లు ఆడిన బార్డడోస్ 4 విజయాలు సాధించి టాప్‌లో కొనసాగుతోంది. బార్బడోస్ తర్వాత గయానా, ట్రినాబాగో నైట్ రైడర్స్, సెయింట్ లూసియా వరుసగా ఉన్నాయి.

# టెస్ట్ మ్యాచ్‌ల్లో.. అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా

## టీమిండియా ఓటమి, గెలుపు సమం

## బంగ్లా టెస్టులో గెలిస్తే 92 యేళ్ల రికార్డ్ నమోదు



**ఢిల్లీ:** టెస్ట్ క్రికెట్ చరిత్రలో ప్రస్తుతం నాలుగు జట్లు మాత్రమే ఓటముల కన్నా ఎక్కువ విజయాను అందుకున్నాయి. ఈ టెస్టు మ్యాచ్‌లో అత్యధిక విజయాలను అందుకుని రికార్డు సాధించిన జట్లలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వరుస స్థానాల్లో ఉన్నాయి. అయితే టీమిండియా మాత్రం తాను ఆడిన టెస్ట్ మ్యాచ్‌ల్లో ఓటములు, గెలుపులు సమానంగా ఉన్నాయి.

టెస్టు మ్యాచ్‌ల హిస్టరీలోనే అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా ఇప్పటి వరకూ 866 టెస్టులు ఆడగా, 414 విజయాలతో ఫస్ట్ ప్లేస్‌లో ఉంది. ఓటమి చెందిన మ్యాచ్‌ల సంఖ్యను చూస్తే 232 గా ఉంది. అలాగే ఇంగ్లండ్ జట్టు ఇంత వరకూ 1,077 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 397 విజయాలు, 325 ఓటములను తన ఖాతాలో వేసుకుని రెండో స్థానంలో కొనసాగుతోంది. దక్షణాఫ్రికా 466 టెస్టులు ఆడగా, అందులో 179 విజయాలు, 161 ఓటములతో మూడో స్థానంలోను, పాకిస్థాన్ మొత్తం 458 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, వాటిల్లో 148 విజయాలు, 144 పరాజయాలతో నాలుగో స్థానంలో నిలిచింది. టీమిండియాకు సంబంధించి ఇప్పటి వరకూ మొత్తం 579 టెస్టు క్రికెట్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 178 మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ జట్టు, సరిగ్గా 178 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇంకా మిగిలిన 223 మ్యాచ్‌ల్లో 222 మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఇలా టెస్టు మ్యాచ్‌లో ఎన్నో దశాబ్దాలుగా టీమిండియాకు అత్యధిక విజయాల రికార్డు అందని ద్రాక్షగానే ఉండిపోయింది. అయితే ఇప్పుడు భారత్ మరో టెస్టు సమరానికి సిద్ధమవుతోంది. చివరిగా ఈ ఏడాది మార్చిలో టెస్టు మ్యాచ ఆడింది. మళ్లీ ఆ తర్వాత ప్లేయర్స రెండు నెలల పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో బిజీ అయిపోయారు. అనంతరం టీ20 వరల్డ్ కప్ ఆడారు. ఆపై శ్రీలంకలో టీ20, వన్డే సిరీస్‌ల్లో ఆడారు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు ఆరు నెలల తర్వాత మళ్లీ ఎర్ర బంతితో టెస్టు మ్యాచ్ ఆడేందుకు సన్నద్దమవుతున్నారు. ఇందులో బాగంగా ఈ నెల 19వ తేదీ నుండి బాంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడనున్నారు. ఆ తర్వాత కూడా స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడతారు. ఈ నేపథ్యంలో చెన్నై వేదికగా ఈ నెల 19 నుండి బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టులో గెలిస్తే టెస్టు క్రికెట్‌లో ఓటములు కన్నా విజయాలను ఎక్కువగా అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సాధిస్తుంది. ఇప్పటి వరకూ ఈ రికార్డును భారత్ టచ్ చేయ లేదు. ఒక వేళ ఈ రికార్డును టచ్ చేస్తే 1932 తర్వాత ఇదే తొలిసారి అవుతుంది. అంటే 92 ఏళ్లలో ఇది ఓటమి కంటే అత్యంత ఎక్కువ విజయాలు సాధించిన టీమిండియా రికార్డు కెక్కుతుంది.



# టెన్నిస్ టైటిల్ సాధించిన సాయికార్తీక్

**ఢిల్లీ:** ఏకంగా ఐదు టోర్నమెంట్‌లలో ఫైనల్ చేరి రన్నరప్ ట్రోఫీలతోనే సరిపెట్టుకున్న తెలంగాణ యువ టెన్నిస్ ప్లేయర్ గంటా సాయికార్తీక్‌రెడ్డి ఎట్టకేలకే ఆరో ప్రయత్నంలో విజయవంతమయ్యాడు. ఈ ఏడాది తన ఖాతాలో తొలి అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబుల్స్ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఇండోనేషియా ఆధీనంలోని బాలి ద్వీపంలో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య–ఎం25 టోర్నీలో భారత్‌కు చెందిన సాయి కార్తిక్‌రెడ్డి–రష్యాకు చెందిన బోగ్డాన్ బొబ్రోవ్ జోడీ డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచింది. ఫైనల్లో కార్తీక్–బొగ్డాన్ ద్వయం 6–2, 6–4 తో ఫ్రాన్స్‌కు చెందిన మాత్యూ స్కాగ్లియా –అమెరికాకు చెందని జాకుబ్ వోచిక్ జంటపై గెలిచింది. దీంతో కార్తీక్–బొగ్డాన్ జోడీకి 1,550 డాలర్లు ( 1.30 లక్ష రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది. ఓవరాల్‌గా సాయి కార్తీక్ కెరీర్‌లో ఇది ఈ ఏడో డబుల్స్ టైటిల్ కాగా, ఈ ఏడాది తొలి డబుల్స్ టైటిల్ కావడం విశేషం. 24 ఏళ్ల కార్తీక్ 2023లో నాలుగు డబుల్స్ టైటిల్స్‌ను, 2022 లో రెండు డబుల్స్ టైటిల్స్‌ను సాధించాడు. ఈ ఏడాది కార్తీక్ మొత్తం 22 అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య టోర్నీల్లో పాల్గొన్నాడు. ఐదు టోర్నీల్లో డబుల్స్ విభాగంలో రన్నరప్‌గా నిలిచి, ఒక టోర్నమెంట్‌లో టైటిల్‌ను గెలిచాడు.

# వాణిజ్యం

# కో–లొకేషన్ కేసులో సెబి నుంచి ఎన్ఎస్ఇకి ఊరట

**ముంబై, సెప్టెంబరు 15:** చాలా కాలం తర్వాత దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీ ఎన్ఎస్ఇకి మంచి రోజులు తిరిగి వచ్చాయని చెప్పుకోవచ్చు. ఇప్పటికే కోలొకేషన్ స్కామ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న విషయం విదితమే. వివరాల్లోకి వెళితే స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి పెద్ద ఉపశమనం అందించింది. చాలా కాలంగా దర్యాప్తులో ఉన్న కో–లొకేషన్ ఫెసిలిటీ కేసులో ఎన్ఎస్ఇతో పాటు దాని మాజీ ఉద్యోగుల్లో ఏడుగురిపై రెగ్యులేటరీ ఉల్లంఘనల ఆరోపణలను తగిన నిరూపించబడలేదని పేర్కొంది. 2021–2015 మధ్యకాలంలో ఎన్ఎస్ఇ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ లో ప్రిఫరెన్షియల్ యాక్సెస్ నుంచి కొంతమంది బ్రోకర్లు ప్రయోజనం పొందారనే విషయం వెలుగులోకి రావడంతో సెబి దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ వివాదం ప్రయోజనం పొందారనే విషయం వెలుగులోకి రావడంతో సెబిదర్యాప్తు వెలుగులోకి వచ్చింది. ట్రేడింగ్ సిస్టమ్‌లోని లొసుగులను గుర్తించడం ద్వారా ఈ వ్యక్తులు కొనుగోలు లేదా అమ్మకం ఆర్డర్‌లు మిగిలిన మార్కెట్‌కంటే ముందుగానే గ్రహించేవారు.



సాక్ష్యాధారాలు లేనందున సెబి తాజాగా కొట్టివేసింది. రెగ్యులేటరీ తీసుకున్న తాచా చర్యలతో మాజీ ఎన్ఎస్ఇ ఎండిలు చిత్రా రామకృష్ణ, రవి నారాయణ్ ఉపశమనం పొందినవారిలో ఉన్నారు. దీంతో పాటు ఆనంద్ సుబ్రమణియన్, రవీంద్ర ఆప్టే, ఉమేష్ జైన్, మహేశ్ సోపార్కర్, దేవిప్రసాద్ సింగ్‌పై ఉన్న అభియోగాలు నిరూపితం కాకపోవడం వల్ల సెబి వారిని నిర్ధోషులుగా తేల్చింది. సెబి తాజాగా తన 83 పేజీల ఆర్డర్‌లో కేసులో తగినంత మెటీరియల్, సాక్ష్యాలు లేకపోవడం వల్ల కుట్ర లేదా సెక్సస్ 2009 ఆగస్టులో స్టాక్‌బ్రోకర్లు కొంత రుసుము చెల్లించడం ద్వారా నేరుగా ఎన్ఎస్ఇ సర్వర్ పక్కనే తమ సర్వర్లను ఏర్పాటు చేసుకునేందుకు కోలొకేషన్ వెసులుబాటును తీసుకొచ్చిన తర్వాత ఇది జరిగింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ తన ఐపిఓను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తున్న వేళ తాజాఉపశమనం లభించిందని తెలుస్తోంది. సమాచారం ప్రకారం గత నెల ఎన్ఎస్ఇ తన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐపిఒ ప్రక్రియను పునః ప్రారంభించింది. దీని కోసం భారత మార్కెట్ రెగ్యులేటర్ అంటే సెబీకి నో అబ్జెక్షన్ కోసం ఎక్ఛేంజ్ మళ్లీ దరఖాస్తు చేసింది. భారతదేశపు అతిపెద్ద స్టాక్ ఎక్ఛేంజ్ ఎన్ఎస్ఇ జూన్‌త్రైమాసికంలో లాభం 39శాతం పెరిగింది.

# యేడాదిలో సుజ్లాన్ షేరు ర్యాలీ..

**ముంబై, సెప్టెంబర్ 15:** ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీకి డిమాండ్ భారీగా పెరుగుతున్న వేళ ఆ రంగంలోని కంపెనీల షేర్లకు మహర్దశ పట్టిందని చెప్పుకోవచ్చు. ఒకప్పుడు వీటిని పట్టించుకోని ఇన్వెస్టర్లు ప్రస్తుతం వాటిపై భారీగా బెట్టింగ్ వేస్తున్నారు. చాలా మంది తమ పోర్ట్‌ఫోలియోలో వ్యూహాత్మకంగా ఈ రంగం షేర్లకు స్థానం కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే భారతదేశానికి చెందిని విండ్ టర్బైన్ మేకింగ్ కంపెనీ సుజ్లాన్ ఎనర్జీ షేర్లు గడచిన యేడాది కాలంగా తన సత్తా చాటుతున్నాయి. వరుసగా కంపెనీ భారీ ఆర్డర్ల పైప్ లైన్ సాధించడంతో మార్కెట్లో కంపెనీ షేర్లను అన్ని వర్గాల పెట్టుబడిదారుల నుంచి ఆసక్తి పెరుగుతోంది. ప్రధాన బ్రోకరేజ్ కంపెనీలు సైతం కంపెనీల షేర్లను తమ రాడార్లలో ఉంచుతూ ఎప్పటికప్పుడు టార్గెట్ ధరలను రివ్యూ చేస్తున్నాయి. ప్రస్తుత ర్యాలీని గమనిస్తుంటే సుజ్లాన్ షేర్లలో ఇప్పటికీ పెరుగుదలకు తగినంత అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది. దీర్ఘ కాలం నుంచి స్వల్ప కాలానికి కంపెనీ షేర్లను నమ్మి డబ్బు పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఆ ఫలాలను అందుకుంటున్నారు. గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీదే భవిష్యత్తు అని ముందుగానే పసి కట్టిన ఇన్వెస్టర్లకు సుజ్లాన్ స్టాక్ ఒక సంవత్సరంలో 256 శాతానికిపైగా రాబడిని అందించింది. అలాగే గత 5 యేళ్ల కాలంలో ఏకంగా 2800 శాతానికిపైగా మల్టీ బ్యాగర్ గెయిన్స్ అందించింది. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ నిపుణులు ఇప్పటికీ కంపెనీషేర్లపై తమ బుల్లిష్ వ్యూ కొనసాగిస్తున్నారు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లకు ఇష్టమైన ఉన్న సుజ్లాన్




స్టాక్ ఒక్కోటి దీర్ఘకాలంలో రూ.140 స్థాయికి చేరుకోవచ్చని వారు భావిస్తున్నారు. ఎనర్జీ కంపెనీ షేర్లపై రెలిగేర్ బ్రోకింగ్‌కు చెందిన నిపుణులు రవి సింగ్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇదికాకుండా కంపెనీ తన రుణాన్ని తగ్గించుకుంది. ఈ ప్రయత్నం మెరుగైన ఆర్థిక ఆరోగ్యానికి దారితీయడంతో పాటు స్టాక్ ఆల్–టైమ్ గరిష్టాలకు చేరుకుందని అన్నారు. అలాగే ఇటీవల సుజ్లాన్ రాబడి, లాభం రెండింటిలోనూ అద్భుతమైన వృద్ధితో పాటు దాని అత్యధిక త్రైమాసిక ఎబిటాకి దారితీసిందని తెలిపారు.

# ఆకాశానికి చేరనున్న వెండి ధర..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** ప్రపంచవ్యాప్తంగా గోల్డ్, సిల్వర్ విలువైన లోహాలుగా పరిగణిస్తారు. పైగా ద్రవ్యోల్బణం వంటి పరిస్థితుల్లో సంపద విలువను కాపాడుకునేందుకు లేదా హెడ్జ్ చేసేందుకు బంగారాన్ని దశాబ్దాలుగా ప్రపంచం వినియోగిస్తోంది. రానున్న కాలంలో గోల్డ్ ధరల కంటే వెండి మరింత దూకుడును ప్రదర్శించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం గ్రాముకు వెండి ధర దాదాపు రూ.95 వద్ద కొనసాగుతోంది. అతి త్వరలోనే వెండి ధర కేజీకి రూ.లక్ష మార్కును చేరుకునేందుకు దూకుడుగా కొనసాగుతోంది. గడచిన నెల కిందట వెండి అమాంతం భారతదేశంలో లక్షమార్కును దాటి కొనుగోలుదారుల ఆశలపై నీళ్లు జల్లిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న గోల్డ్, వెండి ర్యాలీ మళ్లీ అలాంటి పరిస్థితులను తిరిగి తీసుకురానుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.6865గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ గ్రాము ధర రూ.7489గా కొనసాగుతున్నాయి. వాస్తవానికి అనూహ్యంగా వెండి ధరలు గడచిన కొన్ని నెలలుగా భారీగా పెరుగుతున్నాయి. దీనికి దారితీస్తున్న కారణాలు గమనిస్తే, ఆధునిక ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్ తయారీ, నీటి శుద్ధి వ్యవస్థలలో వెండి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు అంతర్జాతీయంగానూ వెండికి డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. వెండికి ప్రపంచ పారిశ్రామిక డిమాండ్ 2033 నాటికి 46శాతం పెరుగుతుందని సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ పేర్కొంది. అలాగే స్టాక్‌లో ఉన్న వెండి మొత్తం తక్కువగా ఉందని చెప్పారు. భూమిపై బంగారం కంటే వెండి నిక్షేపాలు అధికంగా ఉన్నందున పారిశ్రామిక డిమాండ్ పెరుగుతోంది. వెండికి డిమాండ్ పెరగడం, తవ్విన వెండి పరిమిత పరిమాణం రెండింటినీ పోల్చి చూస్తే రాబోయే సంవత్సరాల్లో



వెండి ధర గణనీయంగా పెరుగుతుందని అంటున్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ, ఉపగ్రహాలు, రాకెట్లతో సహా ఏరోస్పేస్ పరిశ్రమలలో వెండి విస్తృతంగా ఉపయోగించబడుతుంది. మొత్తం వెండి ఉత్పత్తిలో 20శాతం ఆభరణాలు, పాత్రలకు ఉపయోగించబడుతుంది. మిగిలిన 80శాతం పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించబడుతుంది. ఎలక్ట్రానిక్ పరికరాలలో రాగి కంటే వెండిని పూతకు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది.

# దేశంలో పెరిగిన బొగ్గు ఉత్పత్తి:

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశంలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరిగినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. గణాంకాల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 12, 2024 నాటికి దేశం మొత్తం బొగ్గు ఉత్పత్తి తాత్కాలికంగా 411.62 మిలియన్ టన్నులకు చేరుకుంది. అంతకుముందు సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి 388.86 మిలిటన్ టన్నులు కాగా ఇప్పుడు 5.85 శాతం వృద్ధిని సాధించడం విశేషం. ప్రతికూలవాతావరణ పరిస్థితుల వల్ల మైనింగ్ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులు వచ్చినప్పటికీ, వాటన్నింటిని అధిగమించి ఉత్పత్తి పెరిగిందని సంబంధిత వర్గాల అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఈ రంగంలో కోల్ ఇండియా లిమిటెడ్ ఈ వృద్ధికి కీలకంగాఉంది. దీనిఉత్పత్తి గతసంవత్సరం 302.53 మిలియన్ టన్నుల నుంచి 2.80 శాతం పెరిగి ప్రస్తుతం 311 మిలియన్ టన్నులకు చేరుకుంది. మొత్తంగా బొగ్గు ఉత్పత్తి పెరగడంతోపాటు, దానిపంపిణీ కూడా మెరుగ్గా ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. బొగ్గు నిల్వలు కూడా గణనీయంగాపెరిగాయి. సెప్టెంబర్ 12 నాటికి బొగ్గు కంపెనీలు నిల్వచేసిన బొగ్గు 76.49 మిలియన్ టన్నులకు పెరిగింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 49.07శాతం వృద్ధిని సూచిస్తుంది. అదేవిధంగా దేశీయ బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్లు 36.58 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను నివేదించాయి.



# గోధుమ ధరల పెరుగుదలకు చెక్!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** గోధుమల ధరల పెరుగుదలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. ట్రేడర్లు, హోల్ సేల్ వర్తకులు, బకా రిటైల్ మాల్స్ నిర్వాహకులకు గోధులనిల్వలపై పరిమితులను కఠినతరం చేసింది. జూన్ 24న విధించిన నిల్వ పరిమితులను సవరించింది. ట్రేడర్లు, టోకు వర్తకులు 2వేల టన్నుల వరకే నిల్వ చేసుకోగలరు. ఇప్పటి వరకు ఇది 3వేల టన్నులుగా ఉంది. 3 బడా రిటైల్ చైన్‌లు ప్రతి ఔట్‌లెట్‌లో 10మెట్రిక్ టన్నుల వరకే గోధుమల నిల్వలకు పరిమితం కావాల్సి ఉంటుంది. డిపోలో స్టోర్ సంఖ్యకు 10రెట్లకు మించి ఉండరాదు. గతంలో స్టోర్ వారీ పరిమితుల్లేవు. అదే గోధుమ ప్రాసెసర్లు అయితే నెలవారీ స్థాపిత సామర్థ్యంలో ఇప్పటి వరకు 70 శాతం వరకు నిల్వలు కలిగి ఉండేందుకు అవకాశం ఉంటే, దీనిని 60శాతానికి తగ్గించింది. విడిగా రిటైల్ సోర్టు అయితే 10 టన్నుల గోధుమలు నిల్వ చేసుకోవచ్చు. 2025 మార్చి 31 వరకు ఈ నిబంధనలు అమల్లో



ఉంటాయని కేంద్రం ప్రకటించింది. ఉల్లిగడ్డలు, బాస్మతీ బియ్యం ఎగుమతులకు సంబంధించి కనీస ఎగుమతి ధరలను కేంద్ర ప్రభుత్వం తొలగించింది. కీలకమైన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ముందు ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. మహారాష్ట్ర రైతులు ఎక్కువగా ఉల్లిని ఎగుమతి చేస్తుంటారు. హర్యానా పంజాబ్‌లో బాస్మతీ సాగు ఎక్కువగా జరుగుతుంటుంది. బాస్మతీ బియ్యం ఎగుమతిని టన్నుకు కనీసం 950 డాలర్ల ధర పరిమితిని తొలగించింది. అలాగే టన్ను ఉల్లిగడ్డలపై 550డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను కూడా తొలగించినట్లు డైరెక్టరేట్ నరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ప్రకటించింది. ఈ నిర్ణయం ఎగుమతుల వృద్ధికి, రైతుల ఆదాయం మెరుగుపడేందుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.